| 10 | 39/A | రైతు పుంజ | 5.30 | 2.83 | కుంజం శిరమయ్య<br>కుంజం పండుదొర<br>నూని సోమయ్య (తండ్రి)ఎర్రయ్య | కుంజం శిరమయ్య (తండ్రి) బుల్లి దొర | | కొండ | 40 | 42 ,43 | 38, 37 | తాడి-146 |
| 11 | 40/3A | రైతు సంజ | 2.00 | 1.51 | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి) బులిరెడ్డి | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి) బులిరెడ్డి | | 39 | 30 | 42 | 40/1 | తాడి-2 |
| 12 | 40/3B | | | 0.49 | | నడిపూడి పెద్ద అబ్బాయిరెడ్డి (తండ్రి)పాపారావు | పూనెం విజయ రామలక్ష్మి (భర్త) వెంకట పాపారావు | 39 | 30 | 42 | 40/1 | -- |
| 13 | 40/4 | రైతు సంజ | 0.63 | 0.63 | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి) బులిరెడ్డి | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి) బులిరెడ్డి | | 40/5 | 29 | 40/5 | 40/3 | తాడి-20 |
| 14 | 40/5A | రైతు సంజ | 1.43 | 0.715 | నడిపూడి పాపారావు (తండ్రి) పెద గంగిరెడ్డి<br>నడిపూడి వీరమ్మ (భర్త)చిన్నారెడ్డి | నడిపూడి పెద్ద అబ్బాయిరెడ్డి (తండ్రి)పాపారావు | | 42 | 29 | 41 | 40/4 | తాడి-20 |
| 15 | 40/5B | | | 0.715 | | కెచ్చెల వెంకాయ్యమ్మ (భర్త ) రామిరెడ్డి | | 42 | 29 | 41 | 40/4 | తాడి-23 |
| 16 | 41/1 | రైతు సంజ | 3.46 | 3.46 | పూనెం బుచ్చన్న దొర (తండ్రి) రామ స్వామి | పూనెం రవిచంద్ర ప్రసాద్ దొర (తండ్రి) బుచ్చన్న దొర | సోయం పోశమ్మ<br>సోయం నాగమణి<br>కొవ్వాసి చిట్టిబ్బాయి | 40 | 47 | 42 | 29 | |
| 17 | 42/1 | రైతు సంజ | 0.84 | 0.84 | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి)బులిరెడ్డి | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి)బులిరెడ్డి | | 43 | 42/2 | 42/2 | 39 | |
| 18 | 42/2A | రైతు సంజ | 2.11 | 1.12 | నడిపూడి పాపారావు (తండ్రి) పెద గంగిరెడ్డి<br>నడిపూడి వీరమ్మ (భర్త)చిన్నారెడ్డి | నడిపూడి పెద్ద అబ్బాయిరెడ్డి (తండ్రి)పాపారావు | | 43 | 40 | 42/4, 42/3 | 42/1 | తాడి-39 |
| 19 | 42/2B | | | 0.99 | | కెచ్చెల వెంకాయ్యమ్మ (భర్త ) రామిరెడ్డి | | 43 | 40 | 42/4, 42/3 | 42/1 | తాడి-25 |
| 20 | 43/4A | AWD | 1.31 | 0.44 | గయ్యాళు | మడి చిన పండయ్య (తండ్రి) చిన్నయ్య | | 44 | 42 | 44 | 43/3 | |
| 21 | 43/4B | | | 0.44 | | మడెం సింగయ్య (తండ్రి) చిన్నయ్య | | 44 | 42 | 44 | 43/3 | |
| 22 | 45/2 | AWD | 0.74 | 0.74 | -- | చిలకం బుల్లమ్మ (భర్త) చెల్లయ్య | చిలకం బుచ్చి రాజు | కొండ | 45/3 | 45/4 | 45/1 | కుంకుడు -3<br>చింత-3<br>పనస-3<br>జీడిమామిడి-4<br>మామిడి-3<br>తాడి-362 (చిన్నవి |
| 23 | 45/4A | AWD | 1.68 | 0.57 | గయ్యాళు | మడెం చిన పండయ్య (తండ్రి) చిన్నయ్య | | కొండ | 45/5 | కొండ | 45/2 | |
| 24 | 45/4B | | | 0.57 | | మడెం సింగయ్య (తండ్రి) చిన్నయ్య | | కొండ | 45/5 | కొండ | 45/2 | |
| 25 | 45/6A | AWD | 4.41 | 0.98 | గయ్యాళు | చిలకం చిన్న గంగరాజు (తండ్రి) బుచ్చయ్య | చిలకం బాపిరాజు | 45/5 | 46 | కొండ | 44 | |
| 26 | 45/6B | | | 0.96 | | చిలకం లక్మయ్య (తండ్రి) బుచ్చయ్య | | 45/5 | 46 | కొండ | 44 | |
| 27 | 46/3 | AWD | 3.11 | 3.11 | గయ్యాళు | మడియం గంగాదేవి (భర్త) బుచ్చిరాజు | | 45 | 46/5 | 46/4 | 44 | తాడి-193 |
| 28 | 47/5 | AWW | 0.20 | 0.20 | -- | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | | 47/4 | 56 | 53 | 47/3 | |
| 29 | 49/2 | AWD | 4.51 | 4.51 | -- | పూనెం ఇందు ప్రియ (భర్త) వెంకట పాపారావు | మడి లక్మయ్య (తండ్రి) ముత్తయ్య<br>మడి వెంకటేశ్వర్లు (తండ్రి) లక్మయ్య<br>రాతి బుల్లబ్బాయి (తండ్రి) చిన్నయ్య<br>రాతి బుచ్చిరాజు (తండ్రి)చిన్నయ్య<br>వనజం లక్మయ్య (తండ్రి)ముత్తయ్య<br>సున్నం లక్మయ్య (తండ్రి) సూరయ్య<br>మడకం సింగరాజు (తండ్రి) చినయ్య<br>చిలకం బాపిరాజు (తండ్రి)చిన గంగరాజు<br>కొవ్వాసి చిట్టి బాబు (తండ్రి) పెంటయ్య | కొండ | కొండ | 50 | కొండ | తాడి-296<br>మామిడి-2<br>చింత -4<br>కుంకుడు-2 |
| 30 | 49/3A | AWD | 8.92 | 2.97 | -- | పూనెం రవి చంద్ర ప్రసాద్ దొర (తండ్రి) బుచ్చన్న దొర | మడి లక్మయ్య (తండ్రి) ముత్తయ్య<br>మడి వెంకటేశ్వర్లు (తండ్రి) లక్మయ్య<br>రాతి బుల్లబ్బాయి (తండ్రి) చిన్నయ్య<br>రాతి బుచ్చిరాజు (తండ్రి)చిన్నయ్య<br>వనజం లక్మయ్య (తండ్రి)ముత్తయ్య<br>సున్నం లక్మయ్య (తండ్రి) సూరయ్య<br>మడకం సింగరాజు (తండ్రి) చినయ్య<br>చిలకం బాపిరాజు (తండ్రి)చిన గంగరాజు<br>కొవ్వాసి చిట్టి బాబు (తండ్రి) పెంటయ్య | కొండ | కొండ | 50 | కొండ | |
| 31 | 49/3B | | | 5.95 | | పూనెం వెంకట పాపారావు (తండ్రి) బుచ్చన్న దొర<br>పూనెం ఇందుప్రియ | | కొండ | కొండ | 50 | కొండ | |
| 32 | 50/1B | AWW | 2.39 | 1.19 | -- | కారం సింగరమ్మ (భర్త) రామన్న దొర | సున్నం లక్మయ్య | 49 | 50/2 | 50/5 | కొండ | తాడి-30 |
| 33 | 52/2 | AWW | 6.00 | 6.00 | -- | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | సున్నం లక్మయ్య<br>సున్నం ఎర్రయ్య<br>మడకం సింగరాజు | 52/3 | 53 | 52/3 | 52/1 | చింత -14<br>మామిడి-6<br>తాడి-365 |
| 34 | 53/1 | AWW | 1.78 | 1.78 | -- | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | | కొండ | 47 | 54 | 52 | |
| 35 | 57/1 | రైతు పుంజ | 1.78 | 1.78 | నడిపూడి లచ్చిరెడ్డి (తండ్రి) స్వామి | నడిపూడి కాంతమ్మ (భర్త) రామిరెడ్డి | | 56 | 57/4 | 57/2 | 25 | |
| 36 | 60/1 | రైతు పుంజ | 0.62 | 0.62 | నడిపూడి జయ్యమ్మ (భర్త) బుల్లిబ్బాయి | నడిపూడి కృష్ణా రెడ్డి (తండ్రి)బులిరెడ్డి | | 58 | 60/4 | 60/2 | 59 | తాడి-137<br>సీతాఫలం-77<br>కుంకుడు-12<br>మామిడి-6<br>జీడిమామిడి-9<br>టేకు-3,<br>వెదురు-2<br>గానుగ-1 |
| 37 | 60/2A | రైతు పుంజ | 0.57 | 0.30 | నడిపూడి లింగారెడ్డి (తండ్రి) పరిమిరెడ్డి | నడిపూడి లక్షమ్మ (భర్త) లింగారెడ్డి | | 58 | 60/4 | 60/3 | 60/1 | తాడి-40 |
| 38 | 60/3A | రైతు పుంజ | 1.11 | 0.57 | నడిపూడి పాపారావు (తండ్రి) పెద గంగిరెడ్డి<br>నడిపూడి వీరమ్మ (భర్త)చిన్నారెడ్డి | నడిపూడి పెద్ద అబ్బాయిరెడ్డి (తండ్రి)పాపారావు | | 58 | 60/4 | 60/4 | 60/2 | తాడి-98 (చిన్నవి & పెద్ద చెట్లు)<br>చింత -1<br>కుంకుడు-3 |
| 39 | 60/3B | | | 0.54 | | కెచ్చెల వెంకయ్యమ్మ (భర్త ) రామిరెడ్డి | | 58 | 60/4 | 60/4 | 60/2 | తాడి-92 (చిన్నవి & పెద్ద చెట్లు)<br>కుంకుడు-3 |
| | మొత్తం: | | 77.54 | 62.58 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---

Ref: D1/225/2022, date: 14-02-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

## ఫారం నెం.VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125 సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.92.45 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం, అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపటం మండలం, **కొండమొదలు(బిట్-1)** గ్రామం నకు సంబంధించిన భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున, ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.92.45 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం: దేవీపట్నం | గ్రామం : కొండమొదలు(బిట్-1)

| క్రమ సంఖ్య | సర్వే నెం. స.డి.నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | | | సరిహద్దులు | | | | చెట్లు / కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | య.సెంట్లు | య.సెంట్లు | ఎ-రిజిస్టర్ ప్రకారం | వెబ్ అడంగల్ ప్రకారం | సంబంధిత ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 1/2 | రైతు పుంజ | 1.09 | 1.09 | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | వెల్ల చిన్నమ్మి (భర్త) కన్నం రెడ్డి<br>టిజవాడ రామలక్ష్మి | 4 | కొండ | 2 | కొండ | తాడి-5 |
| 2 | 1/3 | రైతు పుంజ | 2.75 | 2.75 | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | నడిపూడి దేవమ్మ (భర్త) లచ్చిరెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>వింజేల విజయ (భర్త)కామిరెడ్డి<br>టిజవాడ రామలక్ష్మి | 4 | కొండ | 2 | కొండ | |
| 3 | 2/8 | రైతు పుంజ | 3.25 | 3.25 | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ రామలక్ష్మి | కొండ | 3/2 | 4 | 2 | |
| 4 | 3/1 | రైతు పుంజ | 4.20 | 4.20 | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | నడిపూడి దేవమ్మ (భర్త) లచ్చిరెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయిరెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>టిజవాడ రామలక్ష్మి | కొండ | 3/2 | 4 | 2 | మామిడి-1<br>కుంకుడు-1<br>తాడి-95 |
| 5 | 5/2 | రైతు పుంజ | 5.38 | 5.38 | టిజవాడ రామారావు (తండ్రి) బుల్లబ్బాయి | టిజవాడ రామారావు | వెల్ల జయమ్మ (భర్త) పోతురెడ్డి<br>వింజెలచెల్లాయమ్మ (భర్త) పోతురెడ్డి<br>కొట్నేటి కాంతమ్మ (భర్త)చంద్రారెడ్డి<br>ఇల్లా గణపతి రెడ్డి (తండ్రి) మల్లిరెడ్డి<br>వింజేల విజయ (భర్త) కామిరెడ్డి<br>కొట్నేటి భూపతి రెడ్డి (భర్త) రామిరెడ్డి<br>టిజవాడ రామలక్ష్మి | 5/1 | గోదావరి నది | 6 | 4 | |
| 6 | 8/1 | రైతు పుంజ | 14.82 | 14.82 | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాసు (తండ్రి) కృష్ణయ్య | వెల్ల జయమ్మ (భర్త) పోతురెడ్డి<br>కోండ్ల రామదాసు రెడ్డి (తండ్రి) దేవిరెడ్డి<br>కనటాల బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) స్వామిరెడ్డి<br>వెల్ల కాంతమ్మ (భర్త) సాంబశివరెడ్డి<br>కొట్నేటి సూర్య రెడ్డి (తండ్రి) గంగిరెడ్డి<br>ముర్ల సావిత్రి (భర్త) వెంకటరెడ్డి<br>కొట్నేటి వెంకట లక్ష్మి (భర్త) ఎర్రపు రెడ్డి<br>కనటాల శ్రీరాములు రెడ్డి (తండ్రి) స్వామి రెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>వెల్ల చిన్నమ్మి (భర్త) కన్నం రెడ్డి<br>వెల్ల చంటి రెడ్డి (తండ్రి) మంగిరెడ్డి<br>కొట్నేటి రమణ రెడ్డి (తండ్రి) సూర్యారావు రెడ్డి<br>ములుగులరామిరెడ్డి (తండ్రి) మంగిరెడ్డి<br>వింజేల దుర్గారెడ్డి (తండ్రి)రామిరెడ్డి<br>కొట్నేటి సుబ్బారెడ్డి (తండ్రి)సూర్యారావు<br>కడటాల చిరంజీవి రెడ్డి (తండ్రి)బుల్లబ్బాయి రెడ్డి<br>టిజవాడ రామలక్ష్మి | 5 | 7 | 11 | 4 | మామిడి-3<br>చింత-15<br>తాడి(పెద్దవి)-40<br>తాడి-(చిన్నవి)-28 |
| 7 | 9/3 | రైతు సంజ | 13.64 | 13.64 | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ<br>లంకా వెంకటేశ్వర రావు<br>గుడేపూ లక్ష్మి | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ (భర్త) చిన్నయ్య పాత్రుడు | వెల్ల జయమ్మ (భర్త) పోతురెడ్డి<br>కొట్నేటి భూపతి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>కొట్నేటి లచిరెడ్డి (తండ్రి) కన్నం రెడ్డి<br>కనటాల బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) స్వామిరెడ్డి<br>వెల్ల కాంతమ్మ (భర్త) సాంబశివరెడ్డి<br>కనటాల శ్రీరాములు రెడ్డి (తండ్రి) స్వామి రెడ్డి<br>కనటాల శాంభశివారెడ్డి (తండ్రి) బుల్లబ్బాయి రెడ్డి<br>ఇల్లా నాగమణి (భర్త) రామిరెడ్డి<br>కొట్నేటి కాంతమ్మ (భర్త) చంద్ర రెడ్డి<br>బాడిశ చిన బాపయ్య (తండ్రి) నాగులు<br>మడెం సుబ్బయ్య (తండ్రి) కన్నయ్య<br>మడి పెంటయ్య (తండ్రి) కన్నయ్య<br>మడెం బుచ్చిరాజు (తండ్రి) పెంటయ్య<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినేదిని (భర్త) సత్యనారాయణ | కొండ | 4 | 10 | 9/2 | |
| 8 | 10/1 | AWD | 5.83 | 5.83 | -- | పైడా రాజన్న దొర (తండ్రి) శిరమయ్య | | కొండ | 10/3 | కొండ | కొండ | |
| 9 | 14 | రైతు పుంజ | 10.00 | 10.00 | వలవల నారాయణ రావు (తండ్రి) రామస్వామి | వలవల వెంకటేశ్వర రావు (తండ్రి) నారాయణ రావు | బాడిశ లక్మయ్య (తండ్రి) సింగయ్య<br>చిలకం ఎర్రయ్య (తండ్రి) గంగరాజు<br>మడకం సింగరాజు (తండ్రి) చిన్నయ్య<br>కొవ్వాసి శిరమయ్య (తండ్రి) పండయ్య<br>సున్నం పండుదొర (తండ్రి) బుచ్చిరాజు<br>సున్నం బుచ్చి రాజు (తండ్రి)సూర్యారావు<br>తామ దుర్గారావు (తండ్రి) కన్నయ్య<br>సోయం పోశమ్మ (భర్త) బొండు దొర<br>కొవ్వాసి రాంబాబు (తండ్రి) కన్నయ్య<br>నూప లక్ష్మి (భర్త) ముత్యాలు<br>చిలకం దుర్గ (భర్త) పోసిబాబు | 35 | 13 | 34, 33 | 13 | చింత-4<br>తాడి-1<br>కుంకుడు -1 |
| 10 | 17/1 | రైతు పుంజ | 5.26 | 5.26 | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాస (తండ్రి) కృష్ణయ్య | టిజవాడ బుల్లబ్బాయి అనే రామదాస (తండ్రి) కృష్ణయ్య | ముచ్చిక బుచ్చయ్య (తండ్రి) మల్లయ్య<br>మడి రామయ్య (తండ్రి) చిన్న కన్నయ్య<br>ముచ్చిక కన్నయ్య (తండ్రి)మల్లయ్య<br>గొర్రె పెంటమ్మ (భర్త)కన్నయ్య<br>టిజవాడ రామలక్ష్మి | 12 | 17/2 | 16, 18 | 7 | మామిడి-1<br>చింత-128 |
| 11 | 17/2 | రైతు పుంజ | 4.54 | 4.54 | టిజవాడ రామారావు (తండ్రి) బుల్లబ్బాయి | టిజవాడ రామారావు (తండ్రి) బుల్లబ్బాయి అనే రామదాసు | వింజేల చిన్నారెడ్డి (తండ్రి) పోతురెడ్డి<br>కనటాల శాంభశివారెడ్డి (తండ్రి) బుల్లబ్బాయి రెడ్డి<br>నడిపూడి బుల్లబ్బాయి రెడ్డి (తండ్రి) రామిరెడ్డి<br>వెల్ల శ్రీనువాసరెడ్డి (తండ్రి) పోతు రెడ్డి<br>టిజవాడ రామలక్ష్మి | 17/1 | 6 | 17/3 | 6 | తాడి-25 |
| 12 | 27/1 | రైతు పుంజ | 3.84 | 3.84 | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ<br>లంక వెంకటేశ్వర రావు<br>గూడేపూ లక్ష్మి | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ (భర్త) చిన్నయ్య పాత్రుడు | వంజం పోతయ్య (తండ్రి) కన్నయ్య<br>వంజం పండుదొర (తండ్రి) కన్నయ్య<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినేదిని (భర్త) సత్యనారాయణ | 29 | 21, 26 భాగం | 27/2 | 32 | తాడి-26 |
| 13 | 28/2 | రైతు సంజ | 3.39 | 3.39 | కర్రి శివయ్య పాత్రుడు (తండ్రి) రామన్న పాత్రుడు | కర్రి శివయ్య పాత్రుడు (తండ్రి) గన్నయ్య పాత్రుడు | వంజం పోతయ్య (తండ్రి) కన్నయ్య<br>ముచ్చిక కన్నయ్య (తండ్రి) మల్లయ్య<br>బాడిస కన్నయ్య (తండ్రి)చిన బాపయ్య<br>ముచ్చిక బుచ్చయ్య (తండ్రి) మల్లయ్య<br>మడెం రాజు (తండ్రి) చిన్నయ్య<br>బాడిస ముత్తయ్య (తండ్రి) నాగులు<br>గొర్రె పెంటమ్మ (భర్త)కన్నయ్య<br>మడెం శింగయ్య (తండ్రి) గంగులు | 28/1 | 27 | 27 | 31 | మామిడి-1<br>చింత-44 |
| 14 | 31/2 | రైతు సంజ | 4.01 | 4.01 | పెదిరెడ్ల వెంకటేశ్వర రావు<br>లంక వెంకటేశ్వర రావు<br>గూడేపూ లక్ష్మి | లంక వెంకటేశ్వర రావు (తండ్రి) సోమన్న పాత్రుడు | ముచ్చిక కన్నయ్య (తండ్రి)మల్లయ్య<br>బాడిస ముత్తయ్య (తండ్రి) నాగులు<br>గొర్రె పెంటమ్మ (భర్త)కన్నయ్య<br>బాడిస కన్నయ్య (తండ్రి) చిన బాపయ్య<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినేదిని (భర్త) సత్యనారాయణ | 30 | 32 | 28 | 31/1 | తాడి -35 |
| 15 | 32/1 | రైతు సంజ | 2.96 | 2.96 | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ | పెదిరెడ్ల వెంకట రామయ్యమ్మ (భర్త) చిన్నయ్య పాత్రుడు | ముచ్చిక బుచ్చయ్య (తండ్రి) మల్లయ్య<br>మడి రాజు (తండ్రి) చిన్నయ్య<br>మడెం శింగయ్య (తండ్రి) గంగులు<br>ఎలిశెట్టి పార్వతి పద్మలత (భర్త) అనంతరమణ<br>విస్సాపూరి వినేదిని (భర్త) సత్యనారాయణ | 31 | 32/2 | 27 | 33 | తాడి -45 |
| 16 | 35/1 | AWW | 3.75 | 3.75 | -- | కొవ్వాసి చిన్నమి (భర్త) పండయ్య | కొవ్వాసి శిరమయ్య | 37 | 14 | 35/2, 36 | కొండ | -- |
| 17 | 35/3 | రైతు సంజ | 2.26 | 2.26 | లంక అమ్మాయలమ్మ (భర్త) జగన్న పాత్రుడు | లంక అమ్మాయలమ్మ (భర్త) జగ్గన్న పాత్రుడు | తామ ముత్యాలు (తండ్రి) కన్నయ్య | 36 | 35/5 | 30 | 35/2 | |
| 18 | 35/4 | రైతు సంజ | 1.48 | 1.48 | వలవల నారాయణ రావు (తండ్రి) రామస్వామి | వలవల వెంకటేశ్వర రావు (తండ్రి) నారాయణ రావు | చిలకం సింగరాజు (తండ్రి) లక్మయ్య<br>నూప సూరమ్మ (భర్త) గంగులు<br>వంజం చెల్లాయమ్మ (భర్త) ముత్యాలు | 35/2 | 34 | 35/5 | 14 | -- |
| | మొత్తం | | 92.45 | 92.45 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు(భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.
- సామ్ లెవెన్‌సన్

# హెచ్‌సిఏ ప్రక్షాళన!

అవినీతి, అవకతవకలు, ఆశ్రితపక్షపాతం లాంటి తీవ్ర ఆరోపణలతో మునిగితేలుతున్న హైదరాబాద్ క్రికెట్ సంఘాన్ని (హెచ్‌సిఏ) ప్రక్షాళన చేసే చర్యలకు సుప్రీంకోర్టు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. రోజువారీ కార్యకలాపాలతోపాటు నిర్వహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను మాజీ సుప్రీం న్యాయమూర్తి లావునాగేశ్వర రావుకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. హెచ్‌సిఏపై చార్మినార్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ అరవిందకుమార్‌తో కూడిన ధర్మాసనం ఎన్నికలు పెండింగులో ఉన్నందున ప్రతిష్టంభన తొలగించాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. హెచ్‌సిఏలో ఏర్పడిన గందరగోళానికి తెరపడాలంటే సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎల్ నాగేశ్వరరావు ఏకసభ్య నాయకత్వం తగినదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఏకసభ్య కమిషన్‌కు అన్నివిధాల సహకరించాలని హెచ్‌సిఏను సుప్రీంకోర్టు ఆదేశించింది. హెచ్‌సిఏలోని ఇతర పరిపాలనావ్యవహారాలకు సంబంధించిన అంశాలపై తదుపరి విచారణ మార్చి రెండుకు వాయిదా వేసింది. ఇప్పుడైనా హెచ్‌సిఏలో జరుగుతున్న తతంగాలకు కొంత మేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని క్రికెట్ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకోఏమోకానీ కొంతకాలంగా హెచ్‌సిఏలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు శృతిమించిపోయాయి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని కొందరు పెద్దలు పెత్తనం సాగిస్తున్నారని ఆరోపణలున్నాయి. ముఖ్యంగా అంతర్గత విభేదాలు, వివాదాలతో సంఘ ప్రతిష్టకు తీవ్రనష్టం కలిగిందనే మాట కూడా వాస్తవం. అధ్యక్షుడిగా అజహరుద్దీన్ పదవీ కాలం గత యేడాది సెప్టెంబరు 26తోనే పూర్తయిందని హెచ్‌సిఏకు ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాడే ప్రకటించారు. కానీ ఎన్నికలు జరపాలా? వద్దా అని నిర్ణయించాల్సింది ఎవరు? అసలు ఈ గందరగోళ పరిస్థితికి కారణం ఏమిటి? అనే తదితర ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఎంతో ప్రతిష్టాకరంగా దక్షిణభారతదేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హెచ్‌సిఏ ఇటీవల కాలంలో అప్రతిష్టపాలైందనేది వాస్తవం. హెచ్‌సిఏలో తలెత్తిన వివాదాల పరిష్కారానికి గతంలో జస్టిస్ దీపక్‌వర్మను అంబుడ్స్‌మెన్ నైతిక నియమావళి అధికారిగా నియమించుకున్నది. ఆ నియామకాన్ని సవాల్ చేస్తూ కొన్ని క్రికెట్ క్లబ్‌లు దాఖలు చేసిన కేసులు తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో ఈ మొత్తం వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఆతర్వాత కూడా సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. వాటన్నింటిపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఎన్నికలు సకాలంలో జరిపించాలని దాఖలైన దరఖాస్తులను పరిశీలించి ఈ తీర్పును వెల్లడించింది. మాజీ అధ్యక్షుడు అజహరుద్దీన్ ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాలు ఏర్పడడంతో హెచ్‌సిఏకు సంబంధించి కోర్టులో అనేక కేసులు నమోదు అయ్యాయి. గత యేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం సుప్రీంకోర్టు జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. చివరకు ఆ కమిటీ సభ్యుల్లో కూడా విభేధాలు తలెత్తాయి. ఆ సభ్యుల్లో ఒకరు పాలనాధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. అన్నింటికంటే మించి హెచ్‌సిఏ క్రికెట్ పాలన మీద పర్యవేక్షణ లోపించి అవినీతి తీవ్రమైందనే ఆరోపణలు క్రికెట్ అభిమానుల నుండి పెద్దఎత్తున వచ్చాయి. పర్యవేక్షణ కమిటీ సభ్యుల్లో ఏకాభిప్రాయం లేదన్న విషయం జస్టిస్ కక్రూ నివేదికలో వెల్లడించారు. ఛైర్మన్‌గా ఉన్న తనకు ఎలాంటిసమాచారం ఇవ్వకుండానే రాష్ట్రంలోని 33 జిల్లా సంఘాలకు హెచ్‌సిఏ సభ్యత్వాన్ని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి వివాదాలు ఎన్నో హెచ్‌సిఏను చుట్టుముట్టాయి. ప్రధానంగా గత యేడాది టి-20 మ్యాచ్ సమయంలో టిక్కెట్ల అమ్మకాలపరంగా పెద్ద గందరగోళం జరిగింది. అన్ని టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే అమ్మాలనే క్రికెట్ అభిమానుల డిమాండ్లను అప్పటి కార్యవర్గం పట్టించుకోలేదు. ముందుగానే టిక్కెట్లు అయిపోయాయని బోర్డు పెట్టడంతో టిక్కెట్ల కోసంఅర్ధరాత్రి నుండే క్యూలో నిలబడిన అభిమానులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. తొక్కిసలాట కూడా జరిగింది. టిక్కెట్లు పెద్దఎత్తున బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారని తమకు ఇష్టమైనవారికి అప్పనంగా ఇచ్చారని ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. ఇది ప్రభుత్వ దృష్టికి కూడా రావడంతో అప్పటి క్రీడామంత్రి దీనిపై సీరియస్ అయ్యారు. టిక్కెట్ల అమ్మకాల్లో లోపాలు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తాజాగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో పాతకమిటీ పూర్తిగా రద్దయిపోయింది. ఎన్నికలు జరిగి కొత్త కార్యవర్గం ఏర్పాటు అయ్యేవరకు అన్ని నిర్ణయాలు తీసుకొని సంతకాలు చేసే అధికారాలు జస్టిస్ నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టు ఇవ్వడంతో ప్రస్తుతం నడుస్తున్న పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లు అయింది. ప్రస్తుతం ఏకైక సభ్యుడిగా నియమితుడైన జస్టిస్ లావునాగేశ్వరరావు క్రికెట్‌కు సంబంధించిన వ్యవహారాల్లో కొంతమేరకు అనుభవం ఉన్నది. ఇటీవల జరిగిన భారత్ ఒలింపిక్ సంఘం ఎన్నికల నిర్వహణలో జస్టిస్ నాగేశ్వరరావు కీలకంగా వ్యవహరించారు. ఎలక్టోరల్ కాలేజీకి తుదిరూపం ఇచ్చి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన తనకు ఉన్న అనుభవంతో హెచ్‌సిఏను గాడిలో పెట్టగలరని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు.

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

## ప్రజావాక్కు



### పౌరసత్వాన్ని వదులుకోవడమా!

ఈదశాబ్దకాలంలో తమపౌరసత్వాన్ని వదులుకుంటున్న భారతీయులసంఖ్య గణనీయంగా పెరుగుతోందని, గతఒక్క యేడాదిలోనేదాదాపు 2.25లక్షలమంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారంటూ విదేశాంగ మంత్రి ప్రకటన దేశంలో ఉన్నత విద్య అభ్యసించి కూడా మంచిభవిష్యత్తు వలస వెళ్తున్న వైనం స్పష్టం చేస్తోంది. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించి, మంచి ఉద్యోగాలుచేయాలి. మరింత మెరుగైన భవిష్యత్తు వెతుక్కోవాలి అనే భారతీయ యువత సంఖ్య పెరుగుతోంది. వర్క్‌వీసాలు, వర్క్ పర్మిట్లు అంటూ పలు కఠినతర నిబంధనలున్నా విదేశీ కొలువులు చేజిక్కించుకోవడంలో మనవాళ్లుశరవేగంగా ముందుకు దూసుకుపోతున్నారు. మహిళలు సైతం పెద్దఎత్తున విదేశీ ఉద్యోగాల్లో కొలువుదీరుతుండడం విశేషం. ఏదేశ నిర్మాణానికైనా యువతరమే కీలకం. అందునా భారతదేశంలో యువత జనాభాక్రమక్రమంగా పెరుగుతూ2028నాటికిప్రపంచ నెంబర్ వన్‌కాగలదని అంచనాలు వెలువడుతున్నాయి. కానీ మన దేశంలోయువత పరిస్థితేమిటి? అభివృద్ధిలో వారిపాత్రఏమిటి అంటే సంతృప్తికరమైన జవాబులురావు.

-సి.హెచ్. సాయిరుత్విక్, హైదరాబాద్

### పరిశోధక గ్రంథాలయం

తెలంగాణరాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో ఒకపరిశోధక గ్రంథాలయం రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ శాఖల సమాచారం నిధులు సంక్షేమ పథకాలు గురించిఉండాలి. యూనివర్సిటీ పరిశోధకులు పరిశోధన గ్రంథాలను పరిశీలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. రచయితలకు, కవులకు, కళాకారులకు సంబంధించిన అంశాలు ఉండాలి. జర్నలిస్టులకు సంబంధించిన ప్రత్యేకమైన దినపత్రికలు ఉండాలి. పరిశోధనలకు ప్రాధాన్యం కల్పించాలి. పరిశోధకులు సందర్శించడానికి తగిన సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### హింసావాదం వద్దు

ఇటీవలకాలంలో మనదేశంలో కొన్ని ప్రాంతాల్లో పట్టపగలు హత్యలుజరుగుతున్నాయి. కారణాలుఏవైనా, కారకులు ఎవరైనా హింసావాదం తగదు. బుద్ధుడు, మహాత్మాగాంధీ అహింసయే పరమధర్మంఅన్నారు. హింసావాదం మంచిది కాదు. జాతస్యమరణం ధృవంప్రతిజీవి ఎప్పుడో ఒకప్పుడు మరణించాలి. కానీ అదిప్రశాంతంగా వెళ్లిపోవాలి. చేతనైతే ప్రాణం పోయాలి. ప్రాణం తీయరాదు. మంచి చేయకున్నా పర్వాలేదు. చెడు చేయరాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టులు

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగా నిధులుకేటాయించకపోవడం వలనఏ ఒక్క ప్రాజెక్టు పనులుపూర్తికావడం లేదు. కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందేగాని సత్వరం పూర్తి చేయడానికి తగినన్ని నిధులు కేటాయించకుండా జాప్యం చేయడం వలన ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నిర్వాసితులకు సైతం పరిహారం అందడం లేదు. ఇక గోరు చుట్టు మీద రోకలిపోటులా కేంద్రప్రభుత్వం అప్పర్ భద్రాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5,300 కోట్లరూపాయల నిధులుకేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనాల కు విఘాతం కలిగించేలా నిర్ణయం తీసుకోవడం బాధాకరం. అప్పర్ భద్రానిర్మాణం జరిగితే ఎపిలోతాగునీరే కాకుండా లక్షల ఎకరాలకుసాగునీరు అందకుండా ఎడారిగామారే ప్రమాదం ఉందనిప్పటికే పర్యావరణశాస్త్రవేత్తలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యాటకులకు పూర్తి భద్రత

ఎపిలో పర్యాటక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయడం పోలీసు శాఖలో విప్లవాత్మకమైన మార్పు. రాష్ట్రంలో గుర్తించిన 20 పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ఈ స్టేషన్లు ఏర్పాటుచేశారు. ఈస్టేషన్లలో నిత్యం ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారు. వీరిలో సగం మంది మహిళా సిబ్బంది ఉంటారు. వీరు24గంటలపాటు అందుబాటులోఉంటూ పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు. అవసరమైన సమాచారం అందచేస్తారు. ముఖ్యంగా మహిళల రక్షణకు ఇవి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. పర్యాటక ప్రాంతాల్లో కొన్ని సమయాల్లో యువత ఆపదలో చిక్కుకుంటున్నారు. అలాగే కుటుంబ సభ్యులతో యాత్రా స్థలాలకు వెళ్లినప్పుడు ప్రైవేట్ వాహనాలు అధిక ధరలతో నిలువు దోపిడీ చేస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపాతన ఎన్నికల వాగ్దాన పత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార పాలడైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీ ఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతో ఆశగా సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు. నిజానికి పశు దాణా ఖర్చు, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షోభంలో చెరకు సేద్యం!

*బ్రెజిల్ తదితర దేశాల్లో రైతాంగానికి అనేక రాయితీలతో పాటు నాణ్యమైన విత్తనం అందటం వలన రికవరీ శాతం ఎక్కువగా వస్తున్నది. మన రైతాంగానికి మద్దతు ధర పెంచి నాణ్యమైన విత్తనం అందించి, సహాయక ప్యాకేజీలు ప్రకటించి, ఎగుమతి సుంకాన్ని తగ్గిస్తే అంతర్జాతీయ మార్కెట్లో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా నిలబడగలుగుతుంది. చెరకు సేద్యం సంక్షోభానికి, రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వం చెప్పే కారణాలు తన బాధ్యత నుంచి తప్పించుకునే విధంగా ఉంది.*

బొల్లిముంత సాంబశివరావు

చెరకు సేద్యం నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. చెరకు పంట విస్తీర్ణత తగ్గుతూ వస్తున్నది. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే అందుకు కారణంగా ఉంది. దేశంలో ఐదుకోట్ల కుటుంబాలు చక్కెర రంగంపై ఆధారపడి ఉన్నాయి. బ్రెజిల్ తర్వాత ప్రపంచంలో అత్యధికంగా పంచదార ఉత్పత్తి చేస్తున్నది భారతదేశమే. ప్రపంచ ఉత్పత్తిలో భారత్ వాటా 17 శాతంగా ఉంది. చెరకు సాగు రికవరీ, పంచదార ఉత్పత్తిలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. చెరకు ఉత్పత్తిలో 80శాతం ఈ మూడు రాష్ట్రాలే కలిగి ఉన్నాయి. 2015-16లో దేశంలో 2.72 కోట్ల టన్నులున్న పంచదార 2017-18 నాటికి 3.23 కోట్లకు పెరిగి 2019-20 నాటికి 2.72 కోట్లకు తగ్గింది. ప్రారంభంలో ఎంతో అనుకూలంగా ఉన్న చెరకు సాగు నేడు తీవ్ర సంక్షోభంలో కొనసాగుతున్నది. ప్రస్తుతం దేశంలో మనుగడలో ఉన్న చక్కెర కర్మాగారాలు 500పైగా ఉన్నాయి. వీటిల్లో 2015 కర్మాగారాలకు డిస్టిలేషన్ సామర్థ్యం ఉంది. 121 చక్కెర మిల్లులు ఇథనాల్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 29 చక్కెర మిల్లులు ఉండగా 17 మిల్లులు మూతపడ్డాయి. తెలంగాణలో ఏడు మిల్లులు మాత్రమే పనిచేస్తున్నాయి. దేశంలో చక్కెర మిల్లులు ప్రధాన ఉత్పత్తి పంచదార. ముడి పంచదారను తెచ్చి ప్రాసెస్ చేసి తిరిగి పంపించడం. చెరకు గానుగ ఆడగా వచ్చే మెలాసిస్, చెరకు పిప్పి తదితరాల ద్వారా మిల్లులకు ఆదాయం వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 49వేల హెక్టార్లలో నేడు చెరకు సేద్యం జరుగుతున్నది. చెరకు సేద్యం ప్రారంభంలో రైతుకు ఉచితంగా విత్తనం, రెండుబస్తాల ఎరువులు, నాలుగువేల ఆర్థిక సహాయం ఫ్యాక్టరీ యజమానుల నుంచి లభించేది. ఇప్పుడు అటువంటి ప్రోత్సాహకం రైతుకు లభించడం లేదు. పాలకుల విధానాల ఫలితంగా విత్తనం, ఎరువుల పురుగుమందులు, డీజిల్ ధర విపరీతంగా పెరగడంతో నేడు ఉత్పత్తి ఖర్చు కౌలుతో కలిపి లక్షా 25వేలకు చేరుకున్నది. సగటు దిగుబడి ఎకరాకు 32 టన్నులు. చాలా మంది రైతులకు సగటు దిగుబడి కూడా రావడం లేదు. చెరకు మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ప్రకటించడంలేదు. చెరకు మద్దతు ధర అందుకు మినహాయింపు కాదు. రైతు అన్ని రకాల పంట ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం చెరకు మద్దతు ధరలను ప్రకటిస్తున్నది. చెరకు మిల్లుల యజమానుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ధర నిర్ణయిస్తున్నది. పది లేక పదిహేను రూపాయలకు మించి మద్దతు ధర ఏ సంవత్సరం పెరగడం లేదు. పంట ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయి. 2022-23 సంవత్సరాన్ని మోడీ ప్రభుత్వం క్వింటాల్‌కు 290 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించి ఆ తర్వాత ప్రోత్సాహక ధరగా క్వింటా చెరకుకు 306 రూపాయలు ప్రకటించి రైతాంగానికి ఎంతో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నది. ఈ ధర రావాలంటే పంచదార రికవరీ రేటు 10.25 శాతం ఉండాలి. దీనిపై ప్రతి 0.05 ఎక్కువ రికవరీ రేటుకి రూ. 3.05 క్వింటాల్‌కు ప్రీమియం అందిస్తోంది. రికవరీలో 0.1 శాతం తగ్గుదల ఉంటే ప్రాథమిక ధరలో రూ.3.05 తగ్గుతుంది. ఈ ధరతో రైతాంగానికి పెట్టుబడి కూడా రాదు. ఆంధ్రప్రదేశ్‌లో సగటు దిగుబడి 32 టన్నుల ప్రకారం ఎకరాకు వచ్చేది 96 వేల 160 రూపాయలు మాత్రమే. సొంత భూమి రైతుకు పెట్టుబడి మాత్రమే రాగా, కౌలురైతుకు 30వేల నష్టం వస్తుంది. ఆంధ్రప్రదేశ్ క్వింటాచెరకు మద్దతు ధర 280 రూపా



యలు. వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కూడా రాష్ట్రంలో లభించడం లేదు. ఇదేనా వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతమంటే. ఈ ధర ప్రకారం రైతుకుతీవ్ర నష్టం జరుగుతుంది. నష్టపోతున్న రైతాంగం సేద్యం నుంచి క్రమంగా వైదొలుగుతున్న ఫలితంగా లక్ష హెక్టార్ల సేద్యం 60వేల హెక్టార్లకు పడిపోయింది. అనేక సమస్యల మధ్య చెరకును ఉత్పత్తి చేస్తున్న రైతాంగానికి చెరకు విక్రయం, న్యాయమైన ధర సమస్యగా ఉంది. ఈ సమస్యలే కాకుండా విక్రయించిన చెరకుకు డబ్బులు పొందడం మరొక సమస్యగా మారింది. చెరకు కొనుగోలు చేసిన 14రోజుల్లో మిల్లుల రైతుకు డబ్బులు చెల్లించాలి. అలా చెల్లించిన పక్షంలో వడ్డీతోసహా రైతుకు ఇవ్వాలి. కాని మిల్లు యజమానులు దీన్ని అమలు జరపడం లేదు. ప్రభుత్వాలు అమలయ్యే చర్యలు తీసుకోవడం లేదు. అనేక మంది మిల్లు యజమానులు రైతులకు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో వారు తీవ్రమైన ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2020-21 క్రషింగ్ సీజన్ ముగిసే నాటికి ఉత్తరప్రదేశ్‌కి చెందిన అతిపెద్ద చక్కెర మిల్లు రైతులకు 12,733.61, మహారాష్ట్రలో అతిపెద్ద చక్కెర మిల్లు 4,190.20 కోట్లు రైతులకు బకాయిలు పడ్డాయి. కర్ణాటక, పంజాబ్, హర్యానా, తెలంగాణలోకూడా వందల కోట్లు మిల్లు యజమానులు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మిల్లులు చెల్లించాల్సిన బకాయిలు 150 కోట్లదాకా ఉన్నాయి. సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో ఉన్న రైతులకు ఎటువంటి ఆర్థిక ప్యాకేజి ప్రకటించని మోడీ ప్రభుత్వం నష్టాల పేరుతో మిల్లు యజమానులకు వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. పంచదార కేజీ ఉత్పత్తి ధర 37 ఉంటే విక్రయ ధర 31 రూపాయలుగా ఉండడం వలన నష్టపోయి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించలేకపోతున్నామని మిల్లు యజమానులు చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో బహిరంగ మార్కెట్లో కేజి 52 రూపాయలు ఇచ్చినా ఖర్చులన్నీపోనూ ఎకరా చెరకుపైన మిల్లు యజమానులకు 10వేలకు పైగా మిగులుతుంది. ఈ మిగులు కాకుండా మొలాసిస్, పిప్పి తదితర ఉప ఉత్పత్తుల ద్వారా వేలల్లో మిల్లులకు ఆదాయం వస్తున్నది. ఈ వాస్తవాన్ని గమనిస్తే మిల్లులకు నష్టమనేది వాస్తవం కాదు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి పంచదార చౌకగా లభించడంతో దిగుమతి చేసుకోవడానికి నష్టమనే కారణాలు ముందుకు తెస్తున్నారు. పంచదార ఉత్పత్తి కన్నా ఇథనాల్ ఉత్పత్తి మిల్లులకు ఎక్కువ లాభసాటిగా ఉండటంతో పంచదార ఉత్పత్తి నుంచి వైదొలగేందుకు సిద్ధమవుతున్నారు. దేశం నుంచి పంచదార ఎగుమతులు తగ్గిన ఫలితంగా నష్టపోతున్నామని మిల్లు యజమానులు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. 2019-20లో 1965 డాలర్ల విలువగల పంచదార ఎగుమతి చేయగా, 2020-21లో 2,790 డాలర్ల, 2021-22లో 4,600 డాలర్ల విలువ గల పంచదార ఎగుమతి జరిగింది. పంచదార ఎగుమతి పెరుగుతుందే కానీ తగ్గలేదు. బ్రెజిల్ తదితర దేశాల్లో రైతాంగానికి అనేక రాయితీలతో పాటు నాణ్యమైన విత్తనం అందటం వలన రికవరీ శాతం ఎక్కువగా వస్తున్నది. మన రైతాంగానికి మద్దతు ధర పెంచి నాణ్యమైన విత్తనం అందించి, సహాయక ప్యాకేజీలు ప్రకటించి, ఎగుమతి సుంకాన్ని తగ్గిస్తే అంతర్జాతీయ మార్కెట్లో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా నిలబడగలుగుతుంది. చెరకు సేద్యం సంక్షోభానికి, రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వం చెప్పే కారణాలు తన బాధ్యత నుంచి తప్పించుకునే విధంగా ఉంది. సోలాపూర్ జిల్లాలో హైవే ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ సమక్షంలో మంత్రి నితిన్ గడ్కరీ చెరకు సంక్షోభం మనం సృష్టించింది కాదని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వల్ల ఏర్పడిందని, బ్రెజిల్ పంచదార రేటుచౌకవలన మన చెరకు రైతుల, కర్మాగారాల సంక్షోభానికి కారణమని, చెరకు సేద్యం పంచదార ఉత్పత్తికి కాకుండా ఇథనాల్ ఉత్పత్తికోసం చేయాలని, ఇథనాల్ ఉత్పత్తి కోసం 4,400 కోట్ల పథకం ప్రకటించామని చెప్పారు. దీన్ని గమనిస్తే పంచదార కాకుండా ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నదని, పంచదారను దిగుమతి చేసుకోనున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, టన్ను చెరకుకు మద్దతు ధర ఐదువేలు ప్రకటించాలని, నాణ్యమైన విత్తనం అందించాలని పంచదార కొనుగోలు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని చెరకు రైతులు ఉద్యమించాలి. ●

# టర్కీ విపత్తుకు భారత్ భారీ సహాయం

కనుమ ఎల్లారెడ్డి

టర్కీలో మునుపెన్నడూ లేని ప్రకృతి విపత్తు సంభవించి వేలాది మంది నిరాశ్రయులయ్యారు. తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మరణాలు చెప్పశక్యం కావడం లేదు. క్షతగాత్రుల హాహాకారాలతో చూసే వారికి హృదయం ద్రవిస్తుంది. టర్కీలో కనీసం 130 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. తుర్కియేలోని మలట్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. శిథిలాలకింద ఉన్న వారి ఆచూకీ ఇంకా కనిపించడం లేదు. రెస్క్యూ టీం సభ్యులు అహర్నిశలు కష్టపడుతున్నారు. ప్రతి శిథిలం వెలికితీయాలంటే ఎంతో ప్రయాసపడుతున్నారు. అటువంటి శిథిలాల కిందనే కొన ఊపిరితో ఉన్నవాళ్లు ఉండటం గమనార్హం. శిథిలాలలో ఓ చిన్నారి కొనఊపిరితో ఉన్న చిత్రాలు చూస్తుంటే పాపం అనిపించక మానదు. ప్రస్తుతం టర్కీ పరిస్థితి చూసి దాదాపు 94 దేశాలు సహాయ కార్యక్రమంలో ఉన్నాయి. అందులో భారత్ ఒకటి. భారత్ ముందడుగు వేసి టర్కీ ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తోంది. ఓ తాత్కాలిక ఆస్పత్రి నిర్మించి క్షతగాత్రులకు సేవలు అందిస్తోంది. టర్కీలో పది ప్రావిన్సులలో పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయి. చలి ఒకపక్క, మంచు కురవడం ఓపక్క, విద్యుత్ లేక ఎందరో చీకటిలో మగ్గి ఉన్నారు. సహాయక చర్యలకు ఈ పరిస్థితులే ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా విమర్శలు తప్పడం లేదు. ఎర్డోగన్ ప్రభుత్వం సరైన విధంగా స్పందించడం లేదని అక్కడ ఆగ్రహం వ్యక్తమవుతోంది. భూకంపం వచ్చినప్పుడు కీలక సమయాలలో స్పందించాల్సిన అత్యవసర సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం



తోనే అనేక ప్రాణాలు పోయాయని టర్కీ వాసుల వాదన. దీనికి ఎర్డోగన్ స్పందించి సహాయక చర్యలలో భాగంగా సమయం ఆలస్యమైందని ఒప్పుకున్నారు. అయినా చాలా వేగంగా పనులు చేస్తున్నామని, ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమించి పౌరులకు సరైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, విశ్వంలోనే అతిపెద్ద సెర్చ్ రెస్క్యూ టర్కీలోనే ఉందని సహాయ చర్యలు వేగవంతం చేస్తాం అని ప్రకటించడం గమనార్హం. భూకంపం ద్వారా టర్కీ అంతా అస్తవ్యస్తంగా ఉంది. ఆయా ప్రాంతాలలో చీకటి అలుముకుంది. ఆ స్థితిలో భారత్ సహాయ సహకారాలు మరువలేనివని ఎర్డోగన్ చెప్పారు. భారత్ కూడా భూకంప బాధితులకు సకాలంలో వైద్యం అందిస్తూ ఎందరినో కాపాడిన పరిస్థితి. అక్కడ ఎక్కువ సహాయ సహకారాలు అందిస్తున్న దేశం భారతే. మిగతా దేశాలు అందిస్తున్నా, భారత్ కృషి అనన్య సామాన్యం. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ శిథిలాల కింద లేవలేని పరిస్థితుల్లో రక్తమొడ్డుతున్న ఎందరికో ప్రాణంపోస్తోంది. హాహాకారాలతో కటిక చీకటిలో ఉన్న ప్రాంతాలలో భారత్ రెస్క్యూ బృందం చేస్తున్న కృషి అభినందనీయం. ఆహారపదార్థాలు కూడా భారత్ నుంచి పెద్ద ఎత్తున అందుతున్నాయి. దీనికి ఎర్డోగన్ భారత్‌ను ప్రశంసించడం గమనార్హం. ప్రకృతి విపత్తు అనేది ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఈసారి టర్కీలో వచ్చిన ఈ తీవ్ర భూకంపానికి కొన్నిబహుళ అంతస్తుల పేకమేడళ్లా కూలిపోయాయి. ఆ మేడలలో వృద్ధులు ఉండొచ్చు. అనారోగ్యంతో ఉన్నవారు ఉండొచ్చు. గర్భిణీ స్త్రీలు ఉండొచ్చు. పసికందలు ఉండొచ్చు అని అనుకుంటేనే హృదయం ద్రవిస్తుంది. అందుకే భారత్ రెస్క్యూ బృందాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే శకలాలలో చిక్కుకున్న వారిని కాపాడటం మనధర్మం అని చెప్పడం మన దేశానికి గర్వకారణం. విశ్వంలో ఏ దేశమైన ప్రకృతి విపత్తులు కానీ, ఆకలి చావులలో కానీ, విపత్కర పరిస్థితులలో ఉంటే ముందుగా స్పందించేది భారతే. అందుకే భారత్‌ను రెండవ ఐక్యరాజ్యసమితి అని అంటారు. ప్రస్తుతం టర్కీకి భారత్ భారీ సహాయం అందిస్తోంది. ●

# బాల్య వివాహాల నిర్మూలనకు చదువే ఆయుధం

పసుపులేటి వెంకటేశ్వరరావు

బాల్య వివాహాలు అనే సాంఘిక దురాచారం మన సమాజంలో చాలా కాలంగా ఉంది. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కూడా ఈ జాడ్యాన్ని తొలగించడానికి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈ దుర్మార్గం నేటికీ మన సమాజంలో నిరాటంకంగా కొనసాగుతోంది. దీని పూర్తి నిర్మూలన కోసం, పిల్లలను, ముఖ్యంగా బాలికలను విద్యావంతులను చేయడం, వారి నైపుణ్యాలను పెంపొందించడం ఎంతైనా అవసరం. బాల్యవివాహాల దుర్మార్గాన్ని విద్య ద్వారా మాత్రమే నిర్మూలించవచ్చు. బాల్య వివాహాల కారణంగా శారీరక, మానసిక సమస్యలు తలెత్తి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కాబట్టి విద్య ద్వారా మాత్రమే బాలికలను రక్షించి బాల్య వివాహాలను అడ్డుకోవచ్చు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టం కింద బాల్య వివాహాల నిర్మూలనకు 18 ఏళ్ల వరకు నిర్బంధ విద్య అవసరం. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు 14 ఏళ్లు రాగానే బాల్య వివాహాలు చేయడంతో చదువుకోలేకపోతున్నారు. తాజాగా బాల్య వివాహాలపై అసోం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్న తర్వాత ఈ అంశం మరోసారి వెలుగులోకి వచ్చింది. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం చట్టపరమైన కార్యాచరణ చేపట్టం అభినందించాల్సిన విషయం. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ, కేంద్రపాలిత ప్రాంతంలోనూ బాల్యవివాహాలు పెరిగిపోతున్నాయి. బాల్యవివాహాల వంటి సామాజిక దురాచారాన్ని తొలగించేందుకు విద్య అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేయడానికి దేశం మొత్తంలో 18 ఏళ్ల వరకు విద్యను ఉచితంగా, నిర్బంధంగా చేయడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చు. సామాజిక అసమానతలు, సంప్రదాయాలు, ఇంట్లో మహిళల నిర్ణయాత్మక పాత్ర లేకపోవడం కూడా ఈ దురాచారానికి కారణంగా భావించవచ్చు. మహానగరాలు మినహా చాలా చోట్ల మహిళల పాత్ర ఇంటి సంరక్షణకే పరిమితమైంది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే తాజా గణాంకాలు కూడా దీనిని ధృవీకరించాయి. దీనిప్రకారం దేశంలో 20 నుంచి24 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లో 23.3 శాతం మంది బాల్య వివాహాలు చేసుకున్నవారే. అసోంలో ఈ శాతం 31.8గా ఉంది. బాల్య వివాహాల వంటి భయంకరమైన సమస్య తీవ్రతను ఈ గణాంకాలు తెలియచేస్తున్నాయి. నేటికీ మన సమాజంలో అబ్బాయిలతో పోలిస్తే ఆడపిల్లల చదువు, ఆరోగ్యంపై తక్కువ శ్రద్ధ చూపుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పిల్లలకు విద్యనందించడం ప్రాథమిక హక్కు అని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని నిర్ధారించాలి. దీనితో పాటు, అటువంటి పరిపాలనా వ్యవస్థను కూడా ఏర్పాటు కావాలి.



పిల్లల నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల సులువుగా ఉపాధి పొందవచ్చు. తద్వారా దేశంలోని శ్రామికశక్తిని కూడా పెంచడమే కాకుండా, దేశ ఆర్థికపురోగతి వేగవంతం అవుతుంది. విద్య అనేది పిల్లలను శక్తివంతం చేసేసాధనం, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి తోడ్పడుతుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో అత్యధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయి. తక్కువగా చదువుకోవడం, అసలు విద్యలేకపోవడం వల్ల వారు చిన్న వయసులోనే గర్భవతులై పిల్లలకు తల్లులవుతున్నారు. 18 ఏళ్ల వరకు ఉచిత నిర్బంధ విద్య అందిస్తే బాల్య వివాహాల బారి నుంచి బయటపడతారు. బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. బాల్య వివాహాల నిర్మూలన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కూడా సహాయపడుతుంది. బాల్యవివాహాల వంటి సాంఘిక దురాచారాన్ని రూపుమాపేందుకు అనేక స్థాయిల్లో కలిసికట్టుగా చర్యలు చేపట్టాలి. జాతీయ నివేదిక ప్రకారం బాల్య వివాహాల రేటు నిరక్షరాస్యులలో 30.8 శాతం, ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వారిలో 21.9 శాతం, అయితే సెకండరీ విద్యను పూర్తి చేసిన వారిలో 10.2 శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయి. విద్యావంతుల సంఖ్య 2.4 శాతం మాత్రమే ఉంది. గతేడాది అక్టోబర్ 16న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి 'బాల్య వివాహరహిత భారత్' ఉద్యమాన్ని ప్రారంభించారు. దేశంలోని దాదాపు 500 జిల్లాల్లో 75వేల మందికిపైగా మహిళలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల మహిళలు బాల్యవివాహాల వల్ల ఎంతగా బాధపడుతున్నారో, పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు దాని పర్యవసానాలను ఎంతగా భరించాలో చూపించారు. దేశ వ్యాప్తంగా రెండు కోట్ల మందికిపైగా ప్రజలు ఈ ఉద్యమంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వం విద్యాహక్కు కింద 14ఏళ్ల వరకు పిల్లలకు ఉచితంగా విద్యను అందించింది. కానీ ఆ తర్వాత పేద కుటుంబాల పిల్లలు, ముఖ్యంగా కుమార్తెలు పైచదువులు కొనసాగించలేకపోతున్నారు. ఆడపిల్లలకు 14ఏళ్లు నిండిన తర్వాత పేద కుటుంబానికి భారంగా పరిగణిస్తున్నారు. ఫలితంగా ఆడపిల్లకు పెళ్లి అయిన తర్వాత 18ఏళ్ల వరకు బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాప్రతినిధులు సైతం ముఖ్యంగా బాలికలు, వారి విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా చూసుకోవాలి. వారికి నాణ్యమైన విద్య అందించాలి. అలాగే పాఠశాలలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా పాఠశాలల్లో మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలి. బాలికలకు సంబంధించిన ఆరోగ్యసదుపాయాలకు సరైన ఏర్పాట్లు చేయాలి. బాల్య వివాహాల వంటి దురాచారాన్ని రూపుమాపేందుకు సామాజిక సంస్థలు కూడా ప్రభుత్వాలో కలిసి పనిచేయాలి. విద్యావంతులైన, ఆరోగ్యకరమైన బాలికలు మాత్రమే దేశాన్ని ప్రగతి పథంలో నడిపించగలుగుతారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. బాలికల చదువులకు అందరూ సహకరించాలి. ●

# బాల్య వివాహాల కేసుల్లో పోక్సో ఎందుకు?

## గువాహటి హైకోర్టు ప్రశ్న



**గువాహటి, ఫిబ్రవరి 15:** బాల్య వివాహాలను అరికట్టేందుకు ఇటీవల అస్సోం ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. చట్ట వ్యతిరేకంగా మైనర్లను పెళ్లాడిన వారిపై కొరడా ఝుళిపించిన ప్రభుత్వం, 3వేల మందికిపైగా అరెస్టు చేసింది. అయితే ఈ అరెస్టుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన గువాహటి హైకోర్టు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించింది. బాల్య వివాహాలు చేసుకున్న వారిపై పోక్సో చట్టం కింద అభియోగాలు మోపడాన్ని న్యాయస్తానం తప్పుబట్టింది. అస్సోం బాల్య వివాహాలు, మాతా శిశు మరణాలను తగ్గించేందుకు 14 నుంచి 18 యేళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్న వారిని బాల్య వివాహాల నిరోధక చట్టం కింద, 14 యేళ్లలోపు వారిని పెళ్లి చేసుకుంటే పోక్సో చట్టం కింద అరెస్టు చేయాలని కొద్ది రోజుల క్రితం అస్సోం కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఇటీవల 3వేల మందిని అరెస్టు చేసి వారిని తాత్కాలిక జైళ్లలో నిర్బంధించింది. అయితే దీనిపై రాష్ట్రంలో ఆందోళనలు మొదల య్యాయి. తమ కుటుంబానికి ఆధారమైన వారిని జైళ్లలో పెట్టడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బాల్య వివాహాలకు సంబంధించిన కేసుల్లో పోక్సో చట్టాన్ని అమలు చేయడం చట్టబద్ధమేనా అని నిపుణుల నుంచి ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలోనే ఈ అరెస్టుల వ్యవహారం గువాహటి హైకోర్టుకు చేరగా, దానిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ఏ చట్టం పడితే ఆ చట్టం కింద కేసులు నమోదు చేస్తారా? ఇక్క పోక్సో చట్టం కింద అభియోగాలు మోపాల్సిన అవసరమేముంది? ఈ చట్టాన్ని అమలు చేయడం వెనుక అర్థం ఏమిటీ? న్యాయమూర్తులు ఏమీ చూడరు అనుకుంటున్నారా? ఇక్కడ మేం ఎవరినీ ఊరికే నిర్దోషులుగా ప్రకటించట్లేదు. ఈ కేసుల్లో దర్యాప్తు చేయకుండా మిమ్మల్ని ఎవరూ అడ్డుకోవట్లేదు. బాల్యవివాహాల కేసుల్లో అత్యాచార ఆరోపణలు ఏమైనా ఉన్నాయా? మరి ఎందుకు పోక్సోను తీసుకొచ్చారు అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక బాల్య వివాహాలకు పాల్పడిన వారిని అరెస్టు చేసిన కేసుల్లో నిందితులకు కస్టడీ కోరడంపైనా న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవి కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరమున్న కేసులు కాదని మా అభిప్రాయం. ముందు చట్టప్రకారం దర్యాపు చేపట్టండి. ఎవరైనా నేరానికి పాల్పడ్డారని తెలితే అప్పుడు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన కస్టడీ అడగండి. అంతేగానీ ఓ వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని గందరగోలంలో పడేయకూడదు. వారికి పిల్లలు, కుటుంబం, పెద్దవాళ్ల బాధ్యత లుంటాయి. కచ్చితంగా బాల్య వివాహాలు అనేది చాలా చెత్త ఆలోచనే. అయితే ఇక్కడ ఇంతమందిని అరెస్టు చేసి జైళ్లో పెట్టడం అనే అంశంపైనే మేవ విచారిస్తున్నాం అని కోర్టు వ్యాఖ్యానించింది.

# ఐదేళ్లలో రెండులక్షల కొత్త సహకార సొసైటీలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** సహకార రంగాన్ని మరింత పటిష్ఠంచేయడంకోసం కేంద్ర కేబినెట్ బుధవారం దేశంలో కొత్త ప్రాథమిక వ్యవసాయ సొసైటీలతోపాటు డైయిరీ, మత్స్యశాఖ సహకార సొసైటీలను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటివరకూ కవర్‌చేయని పంచాయితీల్లో వీటిని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలతోపాటు మత్స్యకార సహకార సొసైటీలను వచ్చే ఐదేళ్లలోనే ఏర్పాటుచేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ప్రస్తుతం సొసైటీల్లో 25 విభిన్నరకాల సేవలు అందుతున్నాయి. ఇపుడు డైరీ, మత్స్యశాఖలను కూడా సహకార సొసైటీలకు అనుసంధానంచేసారు. ప్రస్తుతం దేశంలో 63వేలకుపైగా సొసైటీలు కొనసాగుతున్నాయి. మిగిలినవి నిస్తేజంగానే ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. క్షేత్రస్థాయికి సహకార సొసైటీలను తీసుకెళ్లాలని నిర్ణయించిన కేంద్రం ఇప్పటివరకూ సొసైటీలు లేని గ్రామాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుగా వాటిలోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ప్రతిగ్రామంలోను పిఎసిఎస్‌తోపాటు డైరీ సొసైటీలు ఉంటాయి. అలాగే ప్రతి కోస్తా పంచాయితీలోను మత్స్యకార సహకార సొసైటీలు ఉండాలని కేంద్రం మార్గదర్శకాలు జారీచేయాలనినిర్ణయించింది. అలాగే గ్రామస్థాయిలో పెద్ద నీటిసంఘాలున్న ప్రాంతాల్లోను ఈ సహకారసొసైటీలు ఉండాలని నిర్ణయించింది. ప్రాథమికంగా రెండులక్షలవరకూ బహుళప్రయోజన పిఎసిఎస్‌లు ఏర్పాటుచేయాలని ఐదేళ్లలోనే ఈ లక్ష్యం పూర్తిచేయాలని నిర్ణయించినట్లు కేబినెట్‌సమావేశాల తర్వాత సమాచార మంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం సొసైటీలకు అవసరమైన మౌలిక వనరులన్నింటినీ సమకూర్చేందుకు నిర్ణయించింది. గత ఏడాది జూన్‌లోనే ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ వ్యవసాయ సహకారసొసైటీలను మరింతగా పటిష్ఠంచేయాలనినిర్ణయించింది. వాటి లావాదేవీల్లో పారదర్శకత, మరింత అంకితభావం వెల్లడించేలా నిర్ణయించింది. ఇందులోభాగంగానే ముందు అన్ని సొసైటీల్లోను కంప్యూటరీకరణపూర్తిచేయాలనినిర్ణయించింది. అలాగే ఈ సొసైటీలు మరింతగా ఇతర వాణిజ్యలావాదేవీలునిర్వహించి రైతులకు మరింతగా సేవలందించేందుకునిర్ణయించారు. ఇప్పటివరకూ 63 సొసైటీలను కంప్యూటరీకరించారు. ఇందుకోసం 2516 కోట్లరూపాయలు బడ్జెట్‌లోకేటాయింపులు జరిపితే ఈ మొత్తంలోకేంద్రం వాటా 1528 కోట్లుగా ఉంది. అంతేకాకుండా సరిహద్దు గ్రామాల్లో అభివృద్ధికిగాను కేంద్ర ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో

### వ్యవసాయం, డైరీ, మత్స్యశాఖల్లో ఏర్పాటు
### సరిహద్దుల్లో వైబ్రంట్ విలేజెస్ పథకానికి రూ.4800 కోట్లు
### కేంద్ర కేబినెట్ ఆమోదం

పూర్తిస్థాయి అభివృద్ధికి 4800 కోట్లు కేటాయించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతాలు ఉత్తరాది సరిహద్దుల్లో ఉన్నాయి.

ఈ పథకం ద్వారా స్థానిక ప్రజలను వారి సొంత ప్రాంతాల్లోనే ఉండేందుకు ప్రోత్సహిస్తుంది. సరిహద్దుప్రాంతాల్లో వలసలను కట్టడిచేసి వారిగ్రామాలను అభివృద్ధిచేయడంద్వారా సరిహద్దుల్లో మరింతభద్రతను పెంచేందుకు దోహదంచేసేందుకు కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. యువత, మహిళల్లో సాధికారత, నైపుణ్యాభివృద్ధితో వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడం వంటివి ఉన్నాయి.

# అధ్యక్ష ఎన్నికలకు పోటీలో ఉన్నా

## దక్షిణకరోలినా మాజీ గవర్నర్ నిక్కీహేలి

**వాషింగ్టన్,ఫిబ్రవరి 15:** భారత సంతతికి చెందిన నిక్కీహేలీ తాను 2024లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు బుధవారం అధికారికంగాప్రకటించింది. రిపబ్లికన్ నాయకురాలిగా ఉన్న నిక్కీ హేలి సౌత్‌కరోనలినా మాజీ గవర్నర్‌కూడా. ఐక్య రాజ్యసమితిలో భారత రాయభారిగా పనిచేసింది. 2024 రిపబ్లికన్ నామినేసన్‌కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు మొదటి ప్రధాన పోటీదారుగా మారింది. 2024లో వైట్‌హౌస్‌కి తన మాజీ బాస్‌ను సవాలు చేయనని ఆమె



రెండేళ్లక్రితమే చెప్పింది. రెండేళ్లక్రితం ఆమె తాను ట్రంప్‌కు పోటీకాదన్నారు. కానీ ఇపుడు ఆమె మనసు మార్చుకున్నారు. హేలీ తన తదుపరి ప్రణాళికల విడియోను విడుదల చేసింది. నిక్కీహేలీ, నేనే నిక్కీ హేలీ నేనే అధ్యక్షరేసులో ఉన్నాను అని ఆవిడియోల ఆమె పేర్కొన్నారు. భారతీయ సంతతికి చెందిన అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ జోబైడెన్‌పై వచ్చే ఎన్నికల్లో పోటీచేస్తానని గతనెలలోనే చెప్పారు. ఇది కొత్తతరానికి సమయమని, కొత్త నాయకత్వానికి సమయమని అన్నారు. మనదేశాన్ని తిరిగి తీసుకునే సమయం అంటూ చెప్పుకొచ్చారు. అమెరికా పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు.జోబైడెన్ రెండోసారి పదవికి అర్హులు కాదని రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు నిక్కీహేలీ అన్నారు. నాయకత్వం వహించి ఎన్నికల్లో గెలుపొందే రిపబ్లికన్లను మళ్లీప్రభుత్వంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 2024 నవంబరు ఐదున అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. భారత్‌లోని పంజాబ్‌రాష్ట్రంతో నిక్కీ హేలికి సంబంధా లున్నాయి. పుట్టినపుడు ఆమెపేరు నిమ్రత నిక్కీ రాంధవా, ఆమె దక్షిణ కొరోలినాలోని భారతీయ పంజాబీ సిక్కు తల్లితండ్రులకు జన్మించింది. ఆమె తండ్రి అజిత్‌సింగ్ రాంధవా, తల్లి రాజ్‌కౌర్ రాంధవా. వాళ్లు అమృత్‌సర్ నుంచి అమెరికాకు వసలవచ్చారు. ఆమె తండ్రి గతంలో పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోప్రొఫెసర్ తల్లి ఢిల్లీ విశ్వ విద్యాలయం నుంచి న్యాయ పట్టాపొందారు.



# దేశీయ కొనుగోళ్లకు 75శాతం

## రక్షణరంగ బడ్జెట్

### ఏరో ఇండియాలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**బెంగళూరు, ఫిబ్రవరి 15:** దేశ రక్షణరంగాన్ని మరింత బలోపేతంచేసేందుకుగాను సాయుధ దళాలను మరింతశక్తివంతంచేసేందుకు బడ్జెట్‌కేటాయింపుల్లో 75శాతం దేశీయ పరిశ్రమలనుంచే కొనుగోళ్లచేయాలనినిర్ణయించినట్లు రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. గత ఏడాది 68శాతం దేశీయ కొనుగోళ్లకు కేటాయిస్తే ఈసారి రక్షణరంగ కేటాయింపుల్లో 75శాతానికి పెంచినట్లు తెలిపారు. దీన్నిబట్టిచూస్తే భారతీయ సంస్థలు, లేదా భారత సంస్థలతో జాయింట్ వెంచర్‌తో భారత్‌లోనే ఉన్న సంస్థలనుంచి కొనుగోళ్లచేసేందుకు వీలు కలుగుతుందన్నారు. 75శాతం అంటే సుమారు లక్షకోట్ల రూపాయల విలువైన కొనుగోళ్లు దేశీయ సంస్థలనుంచే జరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ద్వైవార్షిక ఏవియేషన్‌ప్రదర్శన ఏరో ఇండియా సందర్భంగా బెంగళూరులో రక్షణమంత్రి పాల్గొని రక్షణరంగ వివరాలను చెప్పారు. ఈ ఏడాది రక్షణరంగ బడ్జెట్ 5.93 లక్షలకోట్లుగా ఉంది. గత ఏడాది 5.25 లోలకంటే 12.95శాతం అదనంగా కేటాయింపులు ఉన్నాయన్నారు. పింఛన్లు 1.38 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఇక వేతనాలు కూడా 1.54 లక్షలకోట్లు వ్యయం అవుతున్నదని చెప్పారు. సాయుధ దళాల ఆధునీకరణకు సంబంధించి పదివేలకోట్లుపెరిగిందని, 1.62 లక్షలకోట్లుగా ఉందని అదే గత ఏడాది 1.52 లక్షలకోట్లుమాత్రమేనని రాజ్‌నాథ్ తెలిపారు. రక్షణరంగ మూలబడ్జెట్‌లో 75శాతం భారతీయ కంపెనీలకే కేటాయించారని, త్రివిధ దళాల్లో ఈ విధానం అమలవుతుందని ఆయన అన్నారు. వీటికితోడు ఆధునీకరణ ప్రణాళిక కూడా నిరంతరం కొనసాగుతుందన్నారు. దేశీయ కొనుగోళ్లవల్ల దిగుమతులపైనే ఆధారపడటం తగ్గుతుందన్నారు. అలాగే దేశ భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠంచేసినట్లవుతుందని, రక్షణరంగంలో స్వయం సమృద్ధిని సాధించగలమని చెప్పారు. ఏరో ఇండియాలో మొత్తం 266 భాగస్వామ్య ఒప్పందాలు, 201 ఒడంబడికలు జరిగాయి. 53 భారీ ప్రకటనలు కూడాజరిగాయి. తొమ్మిది ఉత్పత్తులను ప్రారంభించారు.

# న్యూజిలాండ్‌లో భారీ భూకంపం

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 15:** న్యూజిలాండ్‌లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. పరాపరౌముకు వాయువ్యంగా 50 కిలోమీటర్ల దూరంలో 76 కిలోమీటర్ల లోతులో భూపంక కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం తర్వాత 15 నిమిషాల్లోనే 31 వేల మంది తాము ఉన్న చోట్ల భూమి కంపించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 30 సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే భూకంపం కారణంగా ఏమైనా ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించిందా అనే విషయాలపై స్పష్టత లేదు.

దీనిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదని అధికారులు చెప్పారు. న్యూజిలాండ్‌లో ఇప్పటికే సైక్లోన్ గేబ్రిల్లే విధ్వంసం సృష్టిస్తోంది. దేశంలో పలుచోట్ల భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించాయి. వివిధ ప్రమాదాల్లో నలుగురు చనిపోయారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 10,500 మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో భూకంపం రూపంలో మరో ఉపద్రవం రావడం న్యూజిలాండ్‌ను కలవరపాటుకు గురిచేస్తోంది.

# అజమ్‌ఖాన్ తనయుడిపై అనర్హత వేటు

## 2008నాటి కేసులో రెండేళ్ల జైలు ఫలితం

**లక్నో, ఫిబ్రవరి 15:** సమాజ్‌వాదిపార్టీ నాయకుడు అబ్దుల్లా ఆజమ్‌ఖాన్‌పై అసెంబ్లీలో అనర్హత వేటుపడింది. ఎస్‌పి వృద్ధనేత ఆజమ్‌ఖాన్ తనయుడు అయిన అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ 15 ఏళ్ల కేసులో శిక్షపడటంతో ఆతడు ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అర్హుడు కాడనినిర్ణయించారు. ఉత్తరప్రదేశ్‌లోని సువార్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆజమ్‌ఖాన్ తనయుడిపై వరుసగా రెండోసారి అనర్హత వేటుపడింది. ఈ సంఘటన ఇపుడు అఃలేష్ యాదవ్ సమాజ్‌వాదిపార్టీకి కొంత చిక్కులు తెచ్చిపెడుతుందని పరిశీలకుల అంచనా. మొరాదాబాద్‌లోని కోర్టు సోమవారం అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ ఆతడి తండ్రి అజమ్‌ఖాన్‌కు రెండేళ్లపాటు జైలుశిక్షను విధించింది. 2008 నాటి ఈకేసులో కోర్టు తీర్పును వెలువరించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగిని విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారని, ఇతర అభియోగాలపై ఈకేసు విచారణచేసారు. 2008 జనవరి 29వ తేదీ రాష్ట్ర హైవేపై నిరసన ప్రదర్శన చేస్తున్న సందర్భంగా వారిని అడ్డుకున్నందుకుగాను విధినిర్వహణలో తీవ్రంగా ప్రతిఘటించారని కోర్టులో పిటిషన్ దాఖలయింది. 2007 డిసెంబరు 31వ తేదీ రాంపూర్‌లో సిఆర్‌పిఎఫ్‌స్థావరంపై దాడిజరిగిందన్న ఫిర్యాదులపై తనిఖీలుచేపడుతున్న పోలీసులను తండ్రి తనయులిద్దరూ అడ్డుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. ప్రజాప్రాతినిధ్య చట్టంపరిధిలో ఏ ప్రజాప్రతినిధి అయినా రెండేళ్లు అంతకుమించి జైలుశిక్ష పడి ఉంటే ఈ శిక్షపడిన తేదీనుంచి ఆతడిపై అనర్హతవేటు పడుతుంది. లేదా జైలుశిక్ష తర్వాత మరో ఆరేళ్లపాటు పోటీచేసేందుకు చట్టం అనుమతించదు. ఇపుడు 15ఏళ్లనాటి ఈకేసులో రెండేళ్ల జైలుశిక్షపడినందున అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా అనర్హుడని, ఈనెల 13వ తేదీనుంచి ఈ స్థానం ఖాళీగానే ఉన్నట్లు పరిగణిస్తామని తెలిపారు. 2020లో కూడా ఒకపర్యాయంఅలహాబాద్‌హైకోర్టు ఆతడి ఎన్నికను పక్కనపెట్టింది. 2019 డిసెంబరు 16నుంచి ఆతడిపై అనర్హతవేటు ఉన్నట్లు తేలింది. నామినేషన్‌పత్రాలు దాఖలుచేసేనాటికి ఆతడికి 25 ఏళ్ల వయసులేదని అందువల్ల ఆతడు ఎన్నికల్లో పోటీని అనర్హుడని తేల్చింది.



సువార్‌నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా ఆతడు నామినేషన్‌పత్రాలు దాఖలుచేసాడు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో అదేనియోజకవర్గంనుంచి ఎన్నికైన ఆతడు ఇపుడు మరోసారి అనర్హత వేటు పొందాడు. గత ఏడాది అజామ్‌ఖాన్ రామ్‌పూర్‌సదర్‌నుంచి ప్రాతినిధ్యం వహించారు. కోర్టు ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష విధించడంతో అనర్హత వేటుపడింది.

# వాదనలు వినకుండానే జరిమానాలా?

## సుప్రీం సూటిప్రశ్నలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రెండో పక్షం వాదనలు వినకుండా జరిమానాలు విధించడం సహజన్యాయం మూల సూత్రానికి విరుద్ధమని సుప్రీంకోర్టు జాతీయ హరిత ట్రైబ్యునల్ వైఖరిని తప్పుబట్టింది. ఓ కేసులో తమ వాదన వినకుండానే ఎన్‌జిటి భారీ జరిమానాను విధించిందన్న పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సి.టి.రవికుమార్‌ల ధర్మాసనంపై వ్యాఖ్యలు చేసింది. ఈ ట్రైబ్యునళ్లు ఎలా పనిచేస్తున్నాయో చూడండి. కేవలం కమిటీ నివేదికల ఆధారంగా ఉత్తర్వులు జారీ చేసేస్తున్నాయికనీసం పార్టీలకు నోటీసులు కూడా ఇవ్వడంలేదు. ఇది సహజన్యాయ సూత్రాలకు పూర్తి విరుద్ధం అని పేర్కొంది. ఈ కేసులో బాధిత పక్షం తరపున కోర్టుకు వచ్చిన సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వెలిబుచ్చిన అభ్యంతరాలను ధర్మాసనం నమోదు చేసింది. ఇటువంటి పలు ఉదంతాలు సుప్రీంకోర్టు ముందుకు వస్తున్నట్లు తెలిపింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులకు పౌరులు నిబద్ధులై ఉండేలా సమగ్ర చట్టాలను లేదా నిబంధనల రూపకల్పనను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సంబంధించి సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని కొన్ని రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో వాదనలు ముగించేలా చూడటానికి చాలా కష్టపడాల్సి వస్తోందని జస్టిస్ ఎస్.కె.కౌల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణ తేదీకి ఒక్కరోజు ముందు అఫిడవిట్లు దాఖలు చేస్తున్నారని ఆక్షేపించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థాన కార్యాలయం అందచేసిన వివరాలను ప్రస్తావించింది. తదుపరి విచారణను మార్చి 28వ తేదీకి వాయిదా వేసింది. సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలకు చెందిన సంబంధితశాఖ కార్యదర్శులు వర్చువల్ విధానంలో తదుపరి విచారణ రోజు కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలకు గత ఏడాది నవంబరులో విచారణ సందర్భంగా చివరిసారిగా అవకాశం కల్పిస్తూ నాలుగు వారాల గడువిచ్చింది. ఆ వ్యవధిలోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోతే రూ.25 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అంతకు నాలుగు నెలల ముందు కూడా ఎనిమిది వారాల పాటు సమయమిచ్చింది.

# రాష్ట్రాలు అంగీకరిస్తే జీఎస్టీపరిధిలోకి పెట్రోలు, డీజిల్

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాష్ట్రాలు అంగీకరిస్తే పెట్రోలు డీజిల్ గ్యాస్ ఉత్పత్తులను వస్తుసేవలపన్ను అంటే జీఎస్టీపరిధిలోకి చేరుస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కేంద్రం జిఎస్టీపరిధిలోకి తెచ్చేందుక సిద్ధమేనని అయితే అందుకు రాష్ట్రాలు విధిగా అంగీకరించాల్సి ఉంటుందని, రాష్ట్రాలు అంగీకరించినవెంటనే పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్‌టిపరిధిలోకి తీసుకొస్తామన్నారు. బడ్జెట్‌ప్రవేశపెట్టిన తర్వాత పారిశ్రామిక సమాఖ్య పిహెచ్‌డ ిసిసిఐ సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక ఏకీకరణచేసేందుకు అనుగుణంగానే పనిచేస్తోందన్నారు. గత మూడునాలుగేళ్లుగా నిరంతరం ప్రభుత్వ మూలధన వ్యయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మేం దానిని బడ్జెట్‌లోనూ స్పష్టంగా చెప్పామని మూలధన వ్యయం పెంచడం అనేది ఈ బడ్జెట్ నిజమైన దృష్టిగా చెప్పవచ్చన్నారు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులనుప్రోత్సహించేందుకు ఆర్థికశాఖ యాంకర్ పాత్రలో ఉందన్నారు. అందుకువీలుగానే ప్రభుత్వ వ్యయం పెంచి వేగంగా కొనసాగాలని కోరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో 1.3 లక్షలకోట్లను కేటాయించామని, విద్యుత్‌రంగంతోపాటు వివిధ రంగాల్లో సంస్కరణలు చేపట్టాలని, ఒకేదేశం ఒకే రేషన్‌కార్డు అమలుచేయాల్సి ఉందన్నారు. ఇక పెట్రోలియం డీజిల్‌లను జీస్టీపరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని నాలుగు నెలలక్రితమే పెట్రోలియం శాఖ మంత్రి హార్‌దీప్ సింగ్‌పూరీ అన్నారు. అయితే అందుకు రాష్ట్రప్రభుత్వాలు అంగీకారం తెలపాలని లేకుంటే వీలుకాదన్నారు. రాష్ట్రాలు అందుకు అంగీకరిస్తాయని అనుకోవడంలేదన్నారు. రాష్ట్రాలు ప్రధానంగా లిక్కర్, పెట్రోలియంను ఆదాయ వనరులుగా చూస్తున్నందున వాటిని వదులుకునేందుకు సిద్ధంగా ఉండవని ఆయన అన్నారు. పెట్రోలు,డీజిల్, గ్యాస్ వంటి ఇంధనాలను వస్తుసేవలపన్నుపరిధిలోనికి తీసుకురావాలంటే రాష్ట్రాలు అంగీకరించాల్సి ఉంటుంది. ఒకవేళ రాష్ట్రప్రభుత్వాలు అందుకు అంగీకరిస్తే పెట్రోలు డీజిల్‌ను జిఎస్టిఇ పరిధిలోకి తెస్తామని గతంలో పెట్రోలియం శాఖమంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ పేర్కొనగా తాజాగా ఆర్థికమ ంత్రి నిర్మలా సీతారమన్‌సైతం ప్రకటించారు.

# అదానీ గ్రూప్‌పై సిబిఐ, ఈడీ దర్యాప్తు?

## పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** హిండెన్‌బెర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు మొదలైన కష్టాలు మరింత పెరగబోతున్నాయి. ఆర్థిక అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌పై దర్యాప్తుకు ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం విచారణకు స్వీకరించింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంటులో జెపిసి కోసం విపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. అదానీ గ్రూప్‌పై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ నేత డాక్టర్ జయా ఠాకూర్ అత్యవసర విచారణ కోరారు. అయితే దీనిపై స్పందించిన సిజెఐ డివై చంద్రచూడ్ తొలుత ఫిబ్రవరి 24న విచారణ చేపడతామని తెలిపారు. అయితే ఇప్పటికే దాఖలైన రెండు పిటిషన్లపై విచారణ ఫిబ్రవరి 17న ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది సిజె దృష్టికి తెచ్చారు. దీంతో శుక్రవారం ఈ రెండు పిటిషన్లతో కలిపి దీన్ని కూడా విచారిస్తామని పేర్కొన్నారు.

అలాగే కాంగ్రెస్ నేత జయా ఠాకూర్ ఈ పిటిషన్‌లో అదానీ గ్రూప్‌లో ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు భారీ మొత్తాలు పెట్టుబడులు పెట్టడంపైనా విచారణ కోరారు. బహిరంగ మార్కెట్లో షేర్ విలువ రూ.1800 ఉండగా, దాన్ని కాదని అదానీ గ్రూప్‌లో ఈ రెండు సంస్థలు రూ.3200కు ఒక్కో షేర్ కొనుగోలు చేయడాన్ని ప్రశ్నించారు.

గౌతమ్ అదానీ, ఆయన సహచరులు లక్షల కోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేశారని ఆరోపించిన పిటిషనర్ ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ, ఈడీ, డిఆర్ఐ, సెబి, ఆర్‌బిఐ, ఎస్ఎఫ్ఐఒ వంటి సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరారు.

# కోహినూర్ వజ్రంపై బ్రిటన్ రాజవంశం కీలక నిర్ణయం

**లండన్, ఫిబ్రవరి 15:** బ్రిటన్ యువరాజుగా చార్లెస్ 3 పట్టాభిషేకం మరో మూడు నెలల్లో జరగబోతోంది. ఈ నేపథ్యంలో బ్రిటిష్ రాజవంశం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. పట్టాభిషేకంలో కోహినూర్ వజ్రాన్ని ధరించకూడదని నిర్ణయించింది. ఈ కిరీటానికి బదులు క్వీన్ మేరీ ధరించిన మరో కిరీటాన్ని కెమిల్లా ధరించనున్నారు. పట్టాభిషేకం సమయంలో రాణి కెమిల్లా కిరీటధారణ కార్యక్రమంలో ఈ వజ్రాన్ని ధరించాలని తొలుత భావించినా చివరకు ఆ ఆలోచనను పక్కనపెట్టారు. క్వీన్ మేరీ ధరించిన మరో కిరీటాన్ని కెమిల్లా ధరించనున్నారు. ఈ కిరీటంలో క్వీన్ ఎలిజబెత్ 2కి చెందిన నగలను పొదగనున్నారు. ఇక క్వీన్ ఎలిజబెత్ 2 కిరీటంలో కోహినూర్ వజ్రం ఉండేది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు ఆమె మరనించే దాకా ఆమె కిరీటంలో వజ్రం ఉంది.



కోహినూర్ వజ్రం మన దేశానికి చెంది నది అనే విషయం అందరికీ తెలి సిందే. నేపథ్యంలోనే భారత్‌తో దౌత్యపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కోహినూర్‌ను ధరించకూడదని రాణి కెమిల్లా నిర్ణయించినట్లు సమాచారం.

# 67.99 కోట్లకుపెరిగిన ప్రపంచదేశాల వైరస్‌కేసులు

## 67.84 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న దేశాల్లో అయితే ఈ కొత్తకేసుల పెరుగుదల మరింతగా ఆందోళన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.79కోట్లమందికికరోనాసోకి వారిలో 67.84 లక్షలమంది చనిపోయారు. మరో 40,917 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. మరో 6456 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.24 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.40 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.05 లక్షలమందిచనిపోయారు. మరో 7999 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.92కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 15.33 లక్షలమందిచనిపోయారు. మరో 15,628 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.82 కోట్లకుపైగా ఉంటే మరో 1.39 కోట్లకుపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కేసులునమోదయి 13.48 లక్షలమరణాలు సంభవించాయి. మరో 10,215 కేసుల్లో ఆందోళనకరపరిస్థితులున్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖల నివేదికలు చెపుతున్నాయి. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,884 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కేసులుంటే 2,58,559 మంది చనిపో యారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా 4,60,143 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం కరోనా కేసులు 1.39 కోట్లకుపైగా ఉంటే 25,748 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,18,711 మంది పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తేలింది.



# సిబిఎస్ఇ పరీక్షల్లో చాట్‌జిపిటి బ్యాన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** చాట్‌జిపిటి ఇప్పుడు టెక్నాలజీ ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టిస్తోంది. దీంతో సిబిఎస్ఇ అప్రమత్తమైంది. బోర్డు నిర్వహించే పరీక్షల్లో చాట్‌జిపిటి వాడడం నిషేధమని ప్రకటించింది చాట్‌జిపిటి అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాఫ్ట్‌వేర్ టూల్. వెబ్ బ్రౌజర్‌కు అనుసంధానంగా పనిచేస్తుంది. గూగుల్ క్రోమ్, ఫైర్ ఫాక్స్ బ్రౌజర్లపైనా పనిచేస్తుంది. కనుక కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లలో బ్రౌజర్లపై దీని సేవలు పొందవచ్చు. మనకు ఏదైనా సమాచారం కావాలంటే గూగుల్‌లో సెర్చ్ చేస్తుంటాం. మనం అడిగిన విషయానికి సంబంధించి క్లుప్తంగా కొంత సమాచారంతో పాటు, సంబంధిత యుఆర్ఎల్ పేజీలు కనిపిస్తాయి. కానీ, చాట్‌జిపిటి అలా కుప్పలు, తెప్పలుగా పేజీలు మన ముందు పడేయదు. నెట్‌లో సమాచారాన్ని వెంటనే లాగేసి, చక్కగా, స్పష్టంగా ఒక డిటైల్డ్ నోట్ మాదిరిగా మనకు అందిస్తుంది. అందుకే ఇప్పుడు దీని పట్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద క్రేజీ ఏర్పడింది. చాట్‌జిపిటిని ఏది అడిగినా కాదనకుండా చెప్పేస్తుంది. చాలా సంక్లిష్టమైన మ్యాథ్స్‌ను కూడా సులభతరం చేస్తుంది. కనుక పరీక్షల సమయంలో ప్రశ్న వేస్తే, సమాధానాన్ని కళ్లముందు ఉంచుతుంది. దాన్ని చూసుకుంటూ విద్యార్థి సులభంగా పరీక్ష రాసేయవచ్చు. ఈ ప్రమాదాన్ని గుర్తించి సిబిఎస్ఇ ఈ నిర్ణయం తీసుకుంది. సిబిఎస్ఇ 10, 12 తరగతుల పరీక్షలు బుధవారం నుంచే మొదలయ్యాయి. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి 10, 12 బోర్డ్ పరీక్షల సమయంలో వినియోగించడం నిషేధించడమైనది" అని సిబిఎస్ఇ అధికారులు విద్యార్థులకు సమాచారం ఇచ్చారు. మొబైల్, చాట్‌జిపిటిఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్లోకి అనుమతించేది లేదని స్పష్టంచేశారు.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం, ఫిబ్రవరి 16, 2023




## 17న నన్నయలో కామర్స్ ఫెస్ట్ : - రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్



**రాజానగరం ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన రాష్ట్రస్థాయి కామర్స్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నారని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను రిజిస్ట్రార్ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. ఈ నెల 17వ తేదీన రాష్ట్రస్థాయి కామర్స్ ఫెస్ట్ ను కమర్షియో 2కె23 పేరుతో నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు డిగ్రీ తృతీయ సంవత్సరం బి.కాం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మరియు M.com ప్రథమం మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. కమర్షియో 2కె23 క్విజ్ పోటీలు, మేచింగ్ ద అకౌటింగ్,లాజికల్ కామర్స్, మెమొరీ టెస్ట్ వంటి అకడమిక్ పోటీలు మరియు సాంస్కృతిక పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి డైరక్టర్ గా ఆచార్య ఎస్.టీకి,కన్వీనర్ విభాగాధిపతి డా ఎన్.ఉదయబాస్కర్, కోకన్వీనర్స్ డా.పి. ఉమామహేశ్వరి దేవి వ్యవహరిస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంతో పాటు అనుబంధ కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలియజేశారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విభాగధ్యాపకులందరూ పాల్గొన్నారు.

# గోకవరంలో చంద్రబాబు నాయుడు రోడ్ షో



**గోకవరం,ఫిబ్రవరి 15 ప్రభత వార్త**

గోకవరంలో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 10 వేల మంది పలు చుట్టుపక్క గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు తరలివచ్చారు. నారా చంద్రబాబు నాయుడు రాక కోసం ప్రధాన రహదారిపై గంటలు తరబడి ప్రజలు ఆసక్తిగా ఎదురు చూశారు. ఎక్కడ చూసినా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. వైసిపి సైకోని పంపిస్తారా తమ్ముళ్లు అంటూ అపహాస్యంగా మాట్లాడారు. మళ్లీ ఫ్యానుకు ఓటేస్తే ఫ్యాన్ కు ఊరేసుకొని చావాల్సిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఎవరికి స్వేచ్ఛలేదని మనశ్శాంతి లేదని చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా జగన్మోహన్ రెడ్డిని మనందరం ఓడిస్తము అని సవాల్ విసిరారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉంటే ఆ ప్రశ్నలకు ప్రజలు సమాధానం చెప్పేవారు. చప్పట్లు కొడుతూ.. ఆనందాలతో గంతులు వేశారు. దేవి చౌక్ సెంటర్లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నిర్మించిన పైలా శ్రీనివాసరావును నారా చంద్రబాబు నాయుడు పూలమాలతో అభినందించారు . ఎన్నికల కోడ్ రావడంతో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేయకూడదని చెబుతూ మరోసారి వచ్చినప్పుడు కచ్చితంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తానని పైలా శ్రీనివాసరావుకు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు,

# సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి..

- యువత ఆదర్శంగా ముందుకు రావాలి
- సైకో కేసులు పెట్టిన పోరాడేందుకు తాను సిద్ధం
- యువతకు నారా చంద్రబాబు పిలుపు





**జగ్గంపేట/ గండేపల్లి ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

సైకో జగన్ పాలనకు చరమగీతం పాడి సైకిల్ పాలన తీసుకువచ్చినప్పుడే రాష్ట్రం అన్ని రంగాలలోనూ ముందుంటుందని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట రోడ్ షోలో యువతకు పిలుపునిచ్చారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన తనపై ఏ ఒక్కరూ కేసులు పెట్టలేదని అటువంటిది సైకో జగన్ కేసులు పెట్టిన లెక్కచేయకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని అన్నారు. మధురపూడి విమానాశ్రయంలో మూడు గంటలకు ప్రత్యేక విమానంలో దిగిన ఆయనకు జగ్గంపేట చేరేసరికి రాత్రి 8:30 అయింది. నియోజకవర్గ ముఖద్వారం అయినా గుమ్మల దొడ్డి వద్ద కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు నూట ఒక్క గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులు ఇచ్చి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గోకవరం, కొత్తపల్లి, మల్లిశాల,రాజపూడి మీదుగా జగ్గంపేట వరకు వేలాది సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. జగ్గంపేట ముఖద్వారం వద్ద రాజస్థాన్ కు చెందిన బాహుబలి ఎద్దులతో బండితో,క్రేన్ తో ఏర్పాటు చేసిన గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జగ్గంపేట బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ ప్రతి గ్రామం నియోజకవర్గాల్లోనూ సైకోల పాలన విస్తృతంగా ఉందని యువత ముందుకు వచ్చే దానిని పోరాడాలన్నారు అడుగడుగునా జనం చూస్తుంటే జగన్ పాలన కొట్టుకుపోతుందని అన్నారు యువత ఇంటికి పరిమితం కాకుండా ప్రభుత్వ పాలనపై తిరుగుబాటు చేయాలని తాను సిద్ధంగా ఉంటానని ఆయన చెప్పారు జగ్గంపేట ఎమ్మెల్యే అందరూ అ వ వా య ం క ం డ ం అనుకున్నారని సూరంపాలెం లో సుమారు 200 ఎకరాల కొండపోడు భూముల గ్రావెల్ దోచుకోవడమే కాకుండా ఇర్రిపాకలో చెరువులను,రామాలయంలో కాలువ మట్టి దోచుకున్నారని విమర్శించారు సైకో పై తెలుగుదేశం జనసేన పార్టీలో పోరాటం చేస్తుంటే వారిపై కేసులో పెడుతున్నారంటూ చెప్పడంతో సభలో యువత కేరింతలు కొట్టారు ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఏ విధంగా నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిలో తదితరులు పాల్గొన్నారు



## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

**- డి.ఈ.వో. కమలకుమారి**



**అంబాజీపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త..**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో గురు,శుక్రవారాల్లో నిర్వహించే జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం. కమలకుమారి అన్నారు. ఈనెల 16,17 తేదీలలో సైన్స్ ఫేర్ నిర్వహించే అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఏర్పాట్లను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో కమలకుమారి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల నుండి సాఫ్ట్వేర్ యాప్, మేధా మెడికల్ మోడలింగ్, ఎన్విరాన్మెంట్ క్లైమేట్ చేంజ్, ఈకో ఫ్రెండ్లీ, హెల్త్ అండ్ క్లీన్లీనెస్ అంశాలపై మండలానికి ఐదు చొప్పున 110 వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. 110 మంది విద్యార్థులతో పాటు 110మంది ఉపాధ్యాయులతో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను రెండు రోజులు పాటు చేపడతామన్నారు. 110 ప్రదర్శనలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేస్తామన్నారు. ఈ ఐదు ప్రాజెక్టులలో 10 ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ ఎంపికను అత్యంత గోప్యంగా, పారదర్శకంగా చేపడతామని తెలిపారు. ఈ సైన్స్ ప్రదర్శనలో జిల్లాలోని జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని కమలకుమారి తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటగా నిర్వహిస్తున్న సైన్స్ ఫేర్ ను విజయవంతం చేసి, రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్,జిల్లా ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల దృశ్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులను ఆహ్వానించడం లేదని తెలిపారు. .ఈ సమావేశంలో డి.సి.ఈ.బి. సెక్రటరీ బీర హనుమంతరావు, డివైఈవో పి.షాలిమ్ రాజు,ఎంఈఓలు, క్రిస్టోఫర్ కార్నేలియస్, కోన హెలీనా,కిరణ్ బాబు, ప్రధానోపాధ్యాయులు మోకా ప్రకాష్, ఎవిఎల్ వరప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు, రిటైర్డ్ హెచ్ఎం. రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్, ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు పాల్గొన్నారు.

## స్కార్పియో వాహనంలో గంజాయి అక్రమ రవాణా

**- 216/ఎ జాతీయరహదారిపై పోలీసుల తనిఖీలు**

**- ఇద్దరు అరెస్టు, 500 కేజీల గంజాయి స్వాధీనం.**



**రావులపాలెం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)**

జాతీయ రహదారిపై స్కార్పియో వాహనంలో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా రావులపాలెం మండలం ఈతకోట వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ ఎన్. రజనీ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 216ఎ జాతీయ రహదారిపై ఈతకోట వద్ద మంగళవారం ముందస్తు సమాచారంతో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రావులపాలెం నుంచి తణుకు వైపు వెళ్తున్న AP5CA 3535 నెంబరు గల స్కార్పియో వాహనంలో అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాహనంలో ఉన్న 500 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని గంజాయి రవాణా చేస్తున్న అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం, మోకాసు కొత్తపట్నం (ఎం.కే.పట్నం) సింగరాజు పేటకు చెందిన ఈపు రాజేష్, నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామానికి చెందిన పోలవరపు శ్రీనివాసరావులను అరెస్టు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను బుధవారం కొత్తపేట జే.ఎఫ్.సీ.ఎం కోర్టులో హాజరు పరుస్తామని సీఐ తెలిపారు.

## జాలరులకు చిక్కిన 22 కేజీల బొంతు చేప



**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 15,ప్రభాత వార్త:**

అంతర్వేది సముద్రతీరం లో విశాఖపట్నంకు చెందిన జాలరులు 22 కేజీల బొంతు చేప చిక్కింది. ఇది కిలో 350 నుండి 400 రూపాయలు పలుకుతుందని వ్యాపారులు తెలిపారు. దీనిలో ఔషధ గుణాలు ఉండుటవలన,సుదూర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారని తెలిపారు. ఈ చేప 7700 రూపాయాలకు అమ్ముడుపోయింది.

## డీఈవోగా కమల కుమారి



**ముమ్మిడివరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం కమల కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఎంతవరకు ఇక్కడ డీఈవోగా పనిచేసిన ఎన్ వి రవి సాగర్ ఏలూరు జిల్లాకు బదిలీపై వెళ్లడంతో విజయవాడ సర్వ శిక్ష అభియాన్ ఏడిగా పనిచేస్తున్న కమల కుమారిని ఎక్కడ డి ఈ ఓ గా నియమించారు దీంతో బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు కార్యాలయ ఉద్యోగులు జిల్లాలోని డివైఈవోలు ఎంఈఓ లు ఆమెకు పుష్పకృత్యాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# కుడిపూడికు ఎమ్మెల్సీ ఇస్తే.. సహించేది లేదు..!

**మాదిగలకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి..**

**దళిత ఐక్యవేదిక నాయకులు డిమాండ్....**

**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త):**

శెట్టి బలిజ నాయకుడు కుడుపూడి సూర్యనారాయణ రావుకు వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవిని కట్టబెడితే వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని దళిత ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఇటీవల జరిగిన మాదిగ,మాదిగ ఉపకులాల రాజకీయ చైతన్య మహాసభలో గత 70 సంవత్సరాలుగా మాదిగలు రాజకీయంగా వెనుకబడి ఉన్నందున వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్న శెట్టిబలిజ నాయకుడు కుడుపూడి సూర్యనారాయణరావు, కాపు నాయకులు కల్వకొలను తాతాజీ ప్రకటన చేసిన విధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎమ్మెల్సీ పదవి మాదిగలకు ఇవ్వాల్సిందేనని జిల్లా దళిత ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో బుధవారం జరిగిన అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్యవేదిక ముఖ్య నాయకుల సమావేశానికి అధ్యక్షులు డిబి లోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లోక్ తో పాటు కన్వీనర్ జంగా బాబురావు, ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడారు. అమలాపురానికి చెందిన శెట్టిబలిజ నాయకుడు కుడుపూడి సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ పదవి ఇస్తున్నట్లు ప్రకటనలు వస్తున్నాయని, ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వడాన్ని మాలలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. గతంలో అమలాపురంలో జరిగిన అల్లర్లు, గృహదహనాల సంఘటనల నేపథ్యంలో మాలలను కించపరిచే విధంగా సూర్యనారాయణరావు వ్యవహరించారని దళిత నాయకులు ఆరోపించారు. మాలలను కించపరిచే విధంగా మాట్లాడిన సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ పదవి వైసిపి ప్రభుత్వం కట్టబెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన మాదిగల రాజకీయ చైతన్య మహాసభలో గత 70 సంవత్సరాలుగా మాదిగలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, అన్ని పదవులు మాలలే అనుభవిస్తున్నారంటూ మాట్లాడారన్నారు. వారు మాట్లాడిన విధంగానే ఎమ్మెల్సీ పదవి సూర్యనారాయణరావు కాకుండా మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల శెట్టిబలిజ కులంలో అందరిని కలుపుకుని వెళ్లే మరో వ్యక్తికైనా ఇవ్వాలని కోరారు. దళిత ఐక్యవేదిక నాయకుల ప్రకటనను వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని పట్టుబట్టారు. లేనియెడల భవిష్యత్తులో వైకాపాకు రాజకీయ ప్రమాదం తప్పదని దళిత నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గెడ్డం సురేష్ బాబు, గొల్లపల్లి డేవిడ్, గిడ్డి లక్ష్మీపతి, కోట రామ్మోహన్ రావు, సాధనాల వెంకట్రావు, మెండు రమేష్ బాబు, ములపర్తి సత్యనారాయణ, కాశి రామకృష్ణ, పెనుమల చిట్టిబాబు, గూటం సాయి, మాకే సిద్దు, నక్కా సంపత్ కుమార్, ఉదయ్ కుమార్, చింతా రామకృష్ణ, ఉండ్రు బాబ్జి, పినిపే జయరాజు, సరెళ్ళ రామకృష్ణ, ఉబ్బన శ్రీనివాసరావు, మెండు సురేష్ బాబు, గంటి చిరంజీవి, నాగాబత్తుల నరసింహారావు, జల్లి శ్రీనివాసరావు,గిడ్ల వెంకటేశ్వరరావు, నల్లా నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## గృహనిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**- అన్ని అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత**

**- సమీక్షలో కమిషనర్ రమేష్**



**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 15,(ప్రభాతవార్త)**

నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకంలో గృహనిర్మాణాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావుతో కలిసి హౌసింగ్, నగరపాలక సంస్థ, ప్రత్యేకాధికారులతో గృహనిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొమరగిరి లేఅవుట్లో ఇప్పటికే వేగం పుంజుకున్న గృహనిర్మాణాలకు సంబంధించి వివిధ దశలు పూర్తి చేసుకున్న ఇళ్ళకు జియోట్యాగింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కోరారు. అలా సకాలంలో పూర్తి చేయడం ద్వారా నగదు చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ఉంటుందన్నారు. లబ్ధిదారులకు త్వరితగతిన ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలు తెరిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహనిర్మాణాలకు ప్రస్తుత సమయం అనుకూలంగా ఉన్నందున మరింత వేగంగా ఇళ్ళ నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గృహనిర్మాణ లబ్ధిదారులుగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.35వేలు బ్యాంకు లింకేజీ మరింత వేగంగా పూర్తయ్యేలా బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను ఉగాధి నాటికి పెద్ద సంఖ్యలో గృహప్రవేశాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో కొమరగిరి లేఅవుట్ ఒక టౌన్షిప్‌గా అవతరించబోతుందని, అందువల్ల లబ్ధిదారులకు అర్థమయ్యేలా వివరించి ఇళ్ళ నిర్మాణ ప్రక్రియ వేగవంతమయ్యేలా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి కొమరగిరి లేఔట్ లో ఇటుకల బట్టీ పరిశ్రమ, గృహ నిర్మాణసామాగ్రి నాణ్యత నిర్ధారణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉన్నా, సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని ఏడీసీ కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు, గృహనిర్మాణశాఖ ఈఈ గుప్త, డిఈ సత్యనారాయణరెడ్డి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ప్రత్యేక అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఎమ్ఈఓ ప్రసాదరాజు మృతి బాధాకరం



**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాత:**

విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేసే సఖినేటిపల్లి మాజీ మండల విద్యాధికారి ప్రసాద రాజు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఎమ్ ఈ ఓ నల్లి మనోహరం అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపిడిఓ భీమా రావు అధ్యక్షతన ప్రసాదరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎమ్ విజయ్,యు టి ఎఫ్ నాయకులు నల్లి విశ్వనాధం,ఎస్ టి యు నాయకులు నరహరసెట్టి సత్యనారయణ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వివిధ సంఘాల ఉపాధ్యాయులు,సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం..

### - డీఈవో కమలకుమారి



**అంబాజీపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త..**

క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని, క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంగా ముందుకు సాగాలని డీఈఓ ఎం.కమలకుమారి అన్నారు. అమలాపురంకు చెందిన రిటైర్డ్ హెచ్ఎం రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ సమకూర్చిన షఉలను (క్రీడాకారులు వేసుకునే బూట్లు) అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ కు చెందిన క్రీడాకారులకు బుధవారం అందజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం 13 మంది క్రీడాకారులకు షఉలు అందజేశారు. కాశీ విశ్వనాథ్ గతంలో స్థానిక జడ్పీహెచ్ స్కూల్లో వ్యాయామోపాధ్యాయులుగా పని చేసి, అనంతరం ఉద్యోగో న్నతి బదిలీలలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు.కాశీ విశ్వనాథ్ కుమారుడు సాయి సాత్విక్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలలో దేశం తరపున ఆడారు.ఈ కార్యక్రమంలో డీవైఈఓ పి.షాలెంరాజు, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జివిఎస్. సుబ్రహ్మణ్యం,డీసీఈబీ కార్యదర్శి, ఎంఈఓ క్రిస్టోఫర్ కొర్నేలీయస్, డీసీఈబీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, పీఈటీ ఎ.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయల విరాళం

**అన్నవరం పిబ్రవరి15 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ప్రసాదానికి సామర్లకోటకు చెందిన యామన గంగా విశాలాక్షి వారి కుటుంబ సభ్యులతో కలిసి 1లక్ష 116 రూపాయల విరాళాన్ని పి ఆర్ ఓ పర్యవేక్షణ అధికారి కాపారపు శివ కు అందజేశారు. ప్రతి సంవత్సరం దీనిపై వచ్చే వడ్డీతో మే 1 తేదీన యామన పద్మనాభం, యామన నాగ వెంకట విశ్వేశ్వరరావు పేర్ల మీద అన్నదానము జరిపించాలని కోరినారు. వీరితోపాటు కుటుంబ సభ్యులు యామన సురేష్, చింతల శ్రీనివాస్ ఉన్నారు.



## 35 మంది గురువులకు పాద పూజోత్సవం..

**అంబాజీపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త..**

గురుసేవా విశిష్ట విమలాంబ వీరవరపు సుబ్బాయమ్మ గురు మాతాజీ ప్రథమ వార్షికారాధన, గురు పాదపూజోత్సవం ఘనంగా జరిగాయి. మండలంలోని మాచవరం పంచాయతీ గ్రామ పరిధి కుమ్మరిపాలెంలో బుధవారం జరిగిన గురు మాతాజీ సుబ్బాయమ్మ ప్రథమ వార్షికారాధన కార్యక్రమంలో 35 మంది గురువులకు పాద పూజ చేశారు. స్థానిక కుమ్మరిపాలెం నకు చెందిన వీరవరపు సుబ్బాయమ్మ విశాఖపట్నం, పైడికొండ గ్రామంలో ఉన్న శివరామ దీక్షితుల పీఠంలో బాల్యం నుండి ఆధ్యాత్మిక చింతనలోనే ఉంటూ మాతాజీగా వెలుగుందారని,రాష్ట్ర నలుమూలల పర్యటించి ఎంతో మంది శిష్యులను, భక్తులను సంపాదించుకున్నారని మాతాజీ కుటుంబ సభ్యులు, శిష్యబృందం తెలిపారు.అనంతరం మాతాజీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. తొలుత మాతాజీ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, పైడికొండ ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాల నుండి మాతాజీ శిష్య బృందం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

ముమ్మిడివరం మండలం రాప చింతలపూడి పాలెం లో మంగళవారం రాత్రి ముమ్మిడివరం పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు క్రాప చింతలపూడి పాలెం కొబ్బరి తోటలో పేకాడుతున్నట్లు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబుకు సమాచారం అందడంతో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి నాలుగు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుండి 4700 స్వాధీనం చేసుకున్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు.



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**శంకవరం ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

మండలంలోని కత్తిపూడి లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదానికి గురైన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని ఎంపీటీసీ చొప్ప రాంబాబు మంగాదేవి చేతుల మీదుగా అందజేశారు. కత్తిపూడి గ్రామం కొండారపేట నందు వల్లూరి బుదియ్య తాటాకుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైనది అదే విధంగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గౌతు వాసు పదివేల రూపాయలు నగదు బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ శ్రీనివాస్ పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలోభక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు : జక్కంపూడిరాజా

**కోరుకొండ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**



మార్చి రెండవ తేదీ నుండి నిర్వహించనున్న స్వయంభు కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలుగనీయకుండా ఆలయఅధికారులు, వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ తగు చర్యలుతీసుకోవాలని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యుల ుజక్కంపూడి రాజా సూచించారు. బుధవారం స్వామివారి కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఉత్సవాలనిర్వహణ, ఏర్పాట్లపై ఎమ్మెల్యే రాజా సమీక్షించారు. మార్చి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఉత్సవాలు జరగనున్నాయని,భక్తులు భారీగా తరలివచ్చే అవకాశమున్నందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇతర పంచాయతీలతో పాటు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కూడా సిబ్బందిని ఇక్కడ నియమించాలని రాజా సూచించారు. గత ఏడాది మాదిరిగానే ఉత్సవ కమిటీని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా కల్యాణోత్సవం, రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులుసమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే రాజా కోరారు. అన్నవరం దత్తత ఆలయం అయినందున ఆ ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి, అధికారుల సహకారంకూడా తీసుకోవాలని సూచించారు. ఆలయాల వ్యవహారంలో కూడా విపక్షాలు రాజకీయాలు చేస్తున్నందున అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైనని ఆర్టీసీ బస్సులు నడపాలని, విద్యుత్ శాఖ కూడా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని రాజా సూచించారు. అన్ని శాఖల అధికారులసమన్వయంతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సమావేశంలో పాల్గొన్న రాజమహేంద్రవరం ఆర్డీవో చైత్రవర్షిణి తెలిపారు. అనంతరం అన్నవరం దేవస్థానం సభ్యులుగా ఎన్నికైనతాడి రజినిని హరిచంద్ర ప్రసాద్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.సమావేశంలో అన్నవరం దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ డీవీల్వీ రమేష్ బాబు, డీఎస్పీకడలివెంకటేశ్వరరావు, ఎంపీడీవో పిఎస్ నరేష్ కుమార్, తహసీల్దార్ పాపారావు, ఆర్టీసీ డిఎం అప్పారావు, అన్నవరం ఆలయ ఈఈ నూకరత్నం, ధర్మకర్తల మండలి సభ్యులు తాడి రజని, కోరుకొండ ఆలయ ఛైర్మన్ ఎస్పీ రంగరాజ బట్టర్,ఆర్ రవికుమార్,కోరుకొండ జడ్పీటీసీ సభ్యులు కర్రి నాగేశ్వర రావు, మండల వైసీపీ కన్వీనర్ అడపా కనకరాజు,నక్కా రాంబాబు,క్రొవ్విడి సత్రాజు,ఎంపీపీ ఉల్లి సూర్యకుమారి బుజ్జి బాబు, గణేశుల పోశయ్య, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్‌లో అక్రమ వలకట్లు కట్టుకునేందుకు వేలం

### - పట్టించుకోని అధికారులు

**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**

భారీ వర్షాల వల్ల వ్యవసాయ పొలాల్లో ముంపుకు గురైన ముంపు నీరు దిగేందుకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయించి డ్రైన్ తవ్వకాలు చేసింది.అయితే డ్రైన్ వలకట్లు కట్టుకునేందుకు వేలం





పాటలు పెట్టారు. పాటలు లోని ఎక్కువ సొమ్ము పాడుకున్న వారికి ఒక వ్యక్తికి ఏడాదికి మూడు లక్షల ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఏడాదిపాటు డ్రైన్ లో అక్రమ వలకట్లు కట్టుకుంటారు. మరోపక్క ముంపు నీరు దిగేందుకు రైతుల ఇబ్బందులతో నానా అగచాట్లు పడినా పంటలు ముంపు గురై నష్టపోతున్నారు. ఉప్పలగుప్తం మండలంలో సరిపెల్లి,చల్లపల్లి, రామేశ్వరం ,వాసాల తిప్ప తదితర గ్రామాల్లో వలకట్లు కట్టుకునేందుకు పాటలు పెట్టారు. అయితే డ్రైన్ వలకట్లు వ్యవహారాల్లో అధికారులు మామూలు మత్తులో ముఖ్య పాత్ర వహిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అధికంగా పెరిగిన గుర్రపు డెక్క అడ్డుగా ఉండటం తో ముంపు నీరు దిగటం లేదని రైతులు చెపుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టరు మరియు డ్రైన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వలకట్లు తొలగించేలా చర్యలు తీసుకొవాలని రైతులు కోరుతున్నారు.

## గాయపడిన జనసైనికుడికి సహాయం అందజేత



**అమలాపురం, పిబ్రవరి 15,ప్రభాతవార్త**

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు అందజేసే ప్రమాద బీమా పథకంలో భాగంగా అమలాపురానికి చెందిన జనసైనికుడు తోట కిరణ్ ప్రమాదానికి గురై చికిత్స చేయించుకున్న సందర్భంలో జనసేన పార్టీ ఆర్థిక సహాయం ని అందజేసింది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపించిన 28 వేల రూపాయలు చెక్కును నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది. పార్టీ కార్యకర్తలకు ప్రమాదం సంభవించినప్పుడు వారి కుటుంబాలకు భరోసాగా, అండగా ఉండే కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వ ప్రమాద భీమా పథకం అని రాజబాబు అన్నారు. ఇది కేవలం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన సైనికులు, కార్యకర్తల పట్ల ప్రేమతో వారి కుటుంబాలకు భరోసాగా ఏర్పాటు చేసిన పథకం అని తెలిపారు. అందులో భాగంగానే తోట కిరణ్ కుటుంబానికి 28 వేల రూపాయలు చెక్కు ఇవ్వడం జరుగుతుందని రాజబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, జనసేన పార్టీ నాయకులు ఆకుల బుజ్జి, సుధా చిన్నా,కుంపట్ల వెంకట రమేష్, తూము రమేష్,సత్తి శ్రీనివాస్,వలవల చిన్న,పొనకల ప్రకాష్,నూకల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కల్యాణ ఏర్పాట్లపై సమీక్ష

**అమలాపురం, పిబ్రవరి 15,ప్రభాతవార్త**

అమలాపురం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాలు మార్చి 31వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి చెప్పారు. కల్యాణం, రథోత్సవాల ఏర్పాట్లపై బుధవారం చైర్మన్ దేవస్థానం సిబ్బందితో కలసి క్షేత్రస్థాయి పరిశీలన, సమీక్ష జరిపారు. అనంతరం విరీతదేవి మాట్లాడుతూ మార్చి 31వ తేదీ అంకురార్పణతో స్వామివారి కల్యాణంతో ప్రారంభం అవుతాయని తెలిపారు. మరుసటిరోజు రథోత్సవం, తీర్థ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో ఇప్పటికే సమీక్ష జరిపి అనేక సూచనలు చేశామన్నారు. స్వామివారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అప్పటికి ఆలయంలో శాలహారం, స్వామివారి కళ్యాణం జరిపే కల్యాణ మండపం పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. నెలరోజుల ముందు నుంచే ఈ పనులను ప్రారంభించామన్నారు. ఈ సమావేశంలో



ఈఓ డి. సాయిబాబు, ట్రస్ట్ బోర్డుసబ్యులు నడింపల్లి వర్మ, దూడల ఫణి తదితరులు హాజరయ్యారు.

## అగ్ని బాధితులకు 10 వేలు ఆర్థిక సాయం అందించిన రఫీ

### - అగ్నికి ఆహుతైన పూరి గుడిసె

### - కట్టుబట్టలతో వీధిన పడ్డ కుటుంబం

**గోకవరం ఫిబ్రవరి 15ప్రభత వార్త**

గోకవరం : మండలంలో కొత్తపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో గ్యాస్ పైప్ లీక్ అయ్యి పూరి గుడిసె అగ్నికి ఆహుత అయింది. వివరాల్లోకి వెళితే కొత్తపల్లి గ్రామంలో రాజువారి తోటలో నివసిస్తున్న కొప్పి శెట్టి భూలక్ష్మి ఉపాధి హామీ పనులకు హ్యాపీ హ్యాపీ వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి వంట చేస్తుండగా తమ గ్యాస్ పైప్ లీక్ అవ్వడంతో.. మంటలు చెలరేగి పూరి గుడిసె తగ్గమయింది. ఒక్కసారిగా మంటలు



చెల్లారేకడంతో భూలక్ష్మి స్పృహ కోల్పోయి పడిపోయింది. మంటలు చల రేగడంతో ఇరువైపుల స్థానికులు చూసి వెంటనే స్పృహ కోల్పోయి పడిపోయిన ఆమెను బయటకు తీసుకువచ్చారు. మంటల్లో తమ సామాన్లు బట్టలు, డబ్బులు, పూర్తిగా కాలిపోవడంతో కట్టు బట్టలతో బయటపడ్డారు. 50 వేల రూపాయలను అప్పు చేసి రేకు షెడ్డు నిర్మాణానికి ఉంచిన డబ్బులు కూడా కాలిపోవడంతో.. నిరాశలుగా మిగిలారు. భర్త చనిపోవడంతో మట్టి పని చేసుకుంటూ తన కొడుకును పెంచుకుంటుంది. విషయం తెలుసుకున్న రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన మగ్దూం రఫీ అగ్ని ప్రమాద బాధితులకు కొత్తపల్లి గ్రామానికి వెళ్లి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందించి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రఫీ అధికారులను కోరారు.



## పెట్రోల్ బంకుల్లో పారదర్శక సేవల కోసం తనిఖీలు: తహసీల్దార్

**అల్లవరం, పిబ్రవరి 15, ప్రభాత వార్త:**

పెట్రోల్ బంకుల్లో పారదర్శక సేవలను మరింత మెరుగు పరిచే దిశగా రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ద్వారా నిరంతరం పర్యవేక్షించేలా మండల పరిధిలో పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేస్తున్నట్లు అల్లవరం తహసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. అల్లవరం మండలం బెండమూర్లంక సెంటర్ వద్ద ఉన్న రామలక్ష్మి ఏజెన్సీ పెట్రోల్ బంక్‌లో తహసీల్దార్ ప్రసాద్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. బంకులో పెట్రోల్ నిల్వలు, ఇన్‌పుట్, ఔట్‌పుట్ స్టాక్, కొలత, నాణ్యత తదితర అంశాలతోపాటు పెట్రోల్ బంకుల వద్ద మరుగుదొడ్లు నిర్వహణ, అగ్నిమాపక సామాగ్రి, తాగునీరు, నిభందనలకనుగుణంగా బంకు నిర్వహణ, రేట్లు పట్టిక తదితర అంశాలపై తనిఖీలు చేశారు. అల్లవరం మండల పరిధిలో నిర్వాహణలో ఉన్న నాలుగు బంకులను తనతోపాటు ఎంఎస్‌వో కూడా తనిఖీలు చేస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ మేడిద దుర్గాశ్రీనివాస్, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.



## శివుని కళ్యాణానికి ప్రత్యేక కల్యాణ కొబ్బరి బోండాలు

**పెదపూడి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన సూక్ష్మ కళాకారులు, వ్యాయామ దర్శకులు లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లల మామిడాడ శివారు లక్ష్మీ నరసాపురం పాటిమీద గ్రామంలో శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలకు కళ్యాణ కొబ్బరి బొండాలను సిద్ధం చేశారు. పరమశివుడి లింగరూపాన్ని,అమ్మవారి రూపాన్ని కొబ్బరి బొండాల పై చిత్రించి వివిధ అలంకరణ వస్తువులతో సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు.వీటిని 16వ తేదీ సాయంత్రం జరిగే కళ్యాణ క్రతువులు వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా యువ రాజారెడ్డి మాట్లాడారు.గత ఏడాది నుండి భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఈ బొండాలను సిద్ధం చేసి కుటుంబ సభ్యులతో సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వామి కృప కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

## శ్రీశైలం మల్లన్నకు పాగ మూరలు బహుకరణ..

**అంబాజీపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త..**



మహాశివరాత్రి పరమ దినంను పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల శ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామికి సమర్పించే పాగ మూరలకు కె. పెదపూడి గ్రామంలో బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. కె. పెదపూడి గ్రామానికి చెందిన గుమ్మడి అమరేశ్వరరావు దంపతులు గత ఆరు నెలల నుండి భక్తి శ్రద్ధలు, నియమనిష్టలతో 365 మూరల పాగాలను ప్రత్యేకంగా మగ్గంపై నేశారు. శివరాత్రి రోజున శ్రీశైల క్షేత్రంలో అష్ట నందులను సంధానం చేస్తూ మల్లన్నకు ఈ పాగాను చుట్టిన తరువాత కల్యాణం జరిపిస్తారని అమరేశ్వరరావు దంపతులు తెలిపారు. గ్రామోత్సవం అనంతరం శ్రీశైలం వెళ్లి పాగాలను స్వామి వారికి సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చింతా శంకరమూర్తి, చింతా లింగం, అత్తిలింగంల దంపతులు పాల్గొన్నారు.

## శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



యానం నియోజవర్గం యానం శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. యానం గోపాల్ నగర్ లోని రామరాజు గార్డెన్లో వెలసిన శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం విగ్రహానికి క్షీరాదివాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లికి అర్చకులు ఆశీర్వచనాలు అందించారు.

## ఒఎన్‌జిసి పరిహార నిబంధనల్లో మార్పు

### - ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానం ఒఎన్ జి సి సంస్థ కెజి బేసిన్ డీప్ వాటర్ ఎన్ ఎల్ పి బ్లాక్ నుంచి పి మల్లవరం లోని ఆఫ్షోర్ టెర్మినల్ వరకు రెండవ గ్యాస్ ఎక్స్పోర్ట్ పైప్ లైన్ వేస్తున్న నేపథ్యంలో వేట నష్టపోతున్న యానాం మత్స్యకారులకు ఇచ్చే పరిహారంకు సంబంధించి నిబంధనల్లో మార్పులు చేస్తూ బుధవారం పుదుచ్చేరి కార్యదర్శి ఎస్ప మురుగేషన్ నోటిఫికేషన్ విడుదల చేసారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిహారం పొందేందుకు లబ్దిదారులు 18-65 ఏళ్ల మధ్య వయస్సుకలిగి ఆధార్ కార్డులో పుట్టిన తేదీ కాకుండా కేవలం వయస్సు ధృవీకరణకలిగి ఉంటే సరిపోతుందన్నారు. అదేవిధంగా ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ లో సభ్యత్వం లేకపోయినప్పటికి అర్హులేనని, రిజిష్టర్, నాన్ రిజిష్టర్ నావ యజమానితోపాటు వాటిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నవారు, ఒకవేళ పిల్లలు లేకుండా ఒంటరి మహిళ గా ఉన్నవారు, మైనర్ పిల్లలు ఉన్నవారు, వివాహిత పిల్లలకు పరిహారం అందేలా విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల బృందం ధృవీకరణచేయాలని, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పించన్లు తీసుకునే వారు సైతం పరిహారానికి అర్హులన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని నిబంధనలను పరిహారంకు ప్రామాణికంగా మార్చారన్నారు.

## చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలికిన కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం రూరల్ ఫిబ్రవరి 15, ప్రభాత వార్త**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాజమండ్రి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు నాయుడు రోడ్ షోలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## కిర్రాబులో శ్రీశ్రీశ్రీ దుర్గాంబికా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గాంబికా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసి రెండేళ్లు పూర్తియిన సందర్భంగా బుధవారం గ్రామ పెద్దలు సాలెబు. రాజబాబు, ఈరే రాజబాబు ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది. ఐదు గరగలు, 10 ఘటాలు, డప్పులు, ధూప దీపాలతో ఊరేగింపు కిర్రాబు, కిర్రాబు కాలనీలో నిర్వహించి తిరిగి ఆలయానికి చేరుకోవడం జరిగింది. ప్రతి ఇంటి ముందుకు గరగలు, ఘటాలకు వచ్చేసరికి అమ్మవారిగా భావించి పూజలను చేసారు. రాజవొమ్మంగి ఎంపీపీ గోము. వెంకటలక్ష్మి ఘటాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. గురువారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరుగుతుందని సాలెబు రాజబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొము. వెంకటలక్ష్మి, సాలెబు. రాజబాబు, మూలపర్తి నూకరాజు, ఈకా శ్రీనివాస్, మంజె అప్పాజీరావు, కృష్ణ, తుర్రే లక్ష్మణరావు, భారీస్థాయిలో భక్తులు పాల్గొన్నారు.

## వంచంగిలో క్యాన్సర్ వ్యాధి అవగాహనకై సైకిల్ ర్యాలీ



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం బుధవారం జెడ్డంగి పిహెచ్ సి పరిధిలో అన్ని సచివాలయ గ్రామాల్లో కేన్సర్ వ్యాధి అవగాహన కై సైకిల్ ర్యాలీని డా. సుజి , డా. యామిని ప్రియదర్శిని పర్యవేక్షణలో నిర్వహించారు. వంచంగి గ్రామంలో సర్పంచ్ కె.కాంతం అధ్యక్షతన ర్యాలీ సాగింది. సైకిల్ వ్యాయామంతో చాలా వ్యాధులు దరిచేయవని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూంట్రు కాంతం, ఉప సర్పంచ్ కొర్రాబు పద్మ, ఎమ్ ఎల్ హెచ్ పి సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు రాజబాబు, కంచెం శ్యామ్యూల్, ఏఎన్ఎం నూకరత్నం ఆశవర్కర్ కుమారి, స్థానికులు కూంట్రు అర్జున్, జయబాబు, పాతగొలుసుల రమేష్ బాబు, గోము అక్కమ్మ పాల్గొన్నారు

## ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి నుంచి మార్చండి మహాప్రభో



**ఏలేశ్వరం ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ని మార్చండి మహాప్రభో అంటూ రోడ్డెక్కిన తెలుగుతమ్ముళ్లు. ఏలేశ్వరం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఇండియన్ బ్యాంక్ వద్దగల ఎన్.టి.అర్ విగ్రహం వద్దకు చేరుకుని ఇంచార్జికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఇప్పటి వరకు పార్టీ కోసం పనిచేసిన వాళ్ళను పక్కన పెట్టి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వాళ్ళను అందలమెక్కిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పైల బోస్ తో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బి.సి సెల్ మాజీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు రొంగల సూర్యారావు, నియోజకవర్గ బి.సి సంఘర్షణ సమితి కన్వీనర్ ఏపూరి శ్రీను, సతివాడ రాజేశ్వరరావు, ముచ్చి అప్పలరాజు, శిడగం కన్నారావు, కొల్లేపర సురేంద్ర, శంఖవరం మండలానికి చెందిన శ్రీను, రౌతులపూడి మండలం నుండి బుజ్జి, నాగేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

## ఆధారరహిత ఆరోపణలు చేయడం తగదు : బిజెపి నేత మోకా



**అమలాపురం, పిబ్రవరి 15,ప్రభాతవార్త**

ఆధార రహిత అసత్య ఆరోపణలకు విలువ లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పై ఉద్దేశ్యపూర్వకంగా ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. న్యాయ పరంగా వివాదరహిత భూమిని మాత్రమే రాష్ట్ర పార్టీకి భూ యజమాని దాఖలు పరిచారని దుష్ప్రచారం చేస్తున్న కుట్ర దారులపై మాకు పూర్తి సమాచారం ఉందంటూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూకబ్జా దారులపై, భూ దందాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నాలను మరొకసారి కొందరు కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని అటువంటి వారి చర్యలు త్వరలోనే బహిర్గతమవుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా పేర్కొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : ఎంఇఓ కనక దుర్గ



**అయినవిల్లి, ఫిబ్రవరి 15 ( ప్రభాత వార్త ) :**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల ఎంఇఓ జెవి కనకదుర్గ అన్నారు. మండలంలోని ముక్తేశ్వరం వైవిఎస్ అండ్ బిఆర్ ఎం పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో అప్పారి నాగభూషణం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం వైభవంగా మొదలైంది.ఈ టోర్నమెంట్ ను ఎంఇఓ జెవి కనకదుర్గ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ జట్లు పోటీలో పాల్గొన్నాయని తెలిపారు.క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతిఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.ఈ టోర్నమెంట్ ఈనెల 18వరకు జరుగుతాయని,18న ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వై కుమారస్వామి, అధ్యక్షులు గుత్తుల మనోహర్ రావు, ప్రిన్సిపాల్ అప్పారి అప్పారి ప్రభాకర్, వివిధ పాఠశాలల పిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన సదస్సు




**రాజానగరం ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త)**

అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ యన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దివాన్ చెరువు గ్రామంలో ఎంపీపీ యూపీ స్కూల్ నందు క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ మీరా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంపూర్ణ ఆహారం ప్రతిరోజు తగిన వ్యాయామం అత్యధునక మైన వైద్య చికిత్సతో క్యాన్సర్ ను జయించవచ్చని తెలియజేశారు క్యాన్సర్ రకాలు వాటి దుష్ప్రభావాలు క్యాన్సర్ గుర్తించడం నిర్ధారించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్ బి సునీత, కె. వి రమణ ఎన్ఎస్ఎస్ వాలంటరీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రక్తదానం చేసి.. ప్రాణదాతలు కావాలి..

**-ఆదిత్య లో మెగా రక్తదాన శిబిరం**

**-ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ శేషారెడ్డి**



**గండేపల్లి ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.తెలుగురాష్ట్రాలలోనే అత్యంత గుర్తింపు పొందిన గండేపల్లి మండలం సూరంపాలెం లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరాన్ని శేషారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది జనవరి,ఆగస్టు నెలలో రెండుసార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1200 నుండి 1800 వరకు రక్తం ప్యాకెట్లు సేకరించడం జరుగుతుందని వీటిని వివిధ బ్లడ్ బ్యాంకులతోపాటు, ప్రభుత్వ ఆసుపత్రి, రెడ్ క్రాస్ సంస్థలకు అందించడం జరుగుతుందన్నారు. 2005 సంవత్సరం నుండి నిరంతరంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఎందరికో ప్రాణదాతలైన ఆదిత్య సిబ్బందికి, విద్యార్థిని,విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అత్యవసర పరిస్థితులలోనూ రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు.ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య విద్యాసంస్థలు రక్తదాన శిబిరాలు నిర్వహణకు గాను అత్యధిక యూనిట్ల రక్తం సేకరించిన ఉత్తమ సంస్థ గా గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గవర్నర్ శ్రీ నరసింహన్ చేతుల మీదుగా బంగారు పథకం అందుకున్నట్లు తెలియజేసారు. ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మరింత ఎక్కువ యూనిట్ల రక్తాన్ని ఆదిత్య సంస్థ ద్వారా అందించడానికి కృషి చేస్తామని క్యాంపస్ డైరెక్టర్ డా.ఎం. శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో కాకినాడ,రాజమహేంద్రవరం,అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన బ్లడ్ బ్యాంక్ లతో పాటు సిద్దార్ధ,రోటరీ,ఇండియన్ రెడ్ క్రాస్ కాకినాడ వారు,విజయశ్రీ,డా. వై.ఎస్.ఆర్. జక్కంపూడి రామ్మోహనరావు,ధన్వంతరి రాజమహేంద్రి,రోటరీ బ్లడ్ బ్యాంక్ పెద్దాపురం కు చెందిన ప్రైవేటు సంస్థలు పాల్గొన్న ఈ శిబిరంలో 819 యూనిట్ల రక్తం సేకరించారు. ఆ యా సంస్థలకు చెందిన డాక్టర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా.ఎం.శ్రీనివాస్ రెడ్డి, డా.ఆదిరెడ్డి రమేష్, డా. డోలా సంజయ్, డా.కె.రవిశంకర్,డా. డి. సతీష్ కుమార్, డా.సంజయ్ కుమార్. ఎస్.టి.వి.ఎస్.కుమార్, డీన్. జె.డి.వెంకటేష్, వివిధ కళాశాలలకు చెందిన డీన్స్, విభాగాధిపతులు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.కో.ఆర్డినేటర్ లు, రెడ్ క్రాస్ లియో కో.ఆర్డినేటర్లు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్వీనర్లు, గృహ సారథులు వైయస్సార్ సిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే దొరబాబు**



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**

నూతనంగా నియమితులైన గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని ఉప్పాడలో బుధవారం గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారదుల సమావేశాన్ని మండల కన్వీనర్ ఉమ్మడి జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ సిపి అభివృద్ధికి పాటుపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అభివృద్ధి పాటుపడిన ప్రతి కార్యకర్తను ప్రభుత్వం గుర్తిస్తుంది. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు వారి పరిధిలో కేటాయించిన ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేని నాయకులు, ఎల్లో మీడియా 99 శాతం హామీలను పక్కాగా అమలు చేస్తున్న వైయస్సార్ సీపీని విమర్శించడం వారికే సిగ్గుచేటు అన్నారు. 2024 ఎన్నికలలో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పై ఉందని అన్నారు. కార్యక్రమములో ఎంపీపీ కారే సుధా, జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు చెట్టు బత్తిని సురేష్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నలుగురు యువకులు అరెస్ట్

**- వ్యసనాలకు బానిసలై చోరీలు చేసిన వైనం**

**- 14 మోటార్ సైకిళ్లు స్వాధీనం**



**కొత్తపేట ఫిబ్రవరి15 ప్రభాతవార్త:**

యువకులు చెడు వ్యసనాలకు బానిసలై మోటర్ సైకిల్స్ దొంగతనం చేసిన సంఘటన డా బి ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండల పరిధిలో జరిగింది,గత సంవత్సర కాలంగా వరుసగా మోటారు సైకిళ్ల దొంగతనాలు జరుగుతుండడంతో జిలా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి అదేశాలమేరకు కొత్తపేట డిఎస్పి కెవి రమణ ఉత్తర్వులు మేరకు రావులపాలెం సిఐ ఎన్ రజనికుమార్ ఆధ్వర్యంలో కొత్తపేట ఎస్ ఐ వి మణికుమార్ బృందం సహాయంతో మంగళవారం జరిపిన దాడులలో కొత్తపేట శివారు గోగివారిపేట వద్ద నలుగురు యువకులు పట్టుబడ్డారు,వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు నలుగురు కొత్తపేట గ్రామం కోర్టు దగ్గరలో గల బాబులు కాలనీకి చెందిన పవన్ కుమార్, తరునతేజ,శ్రీరామ మూర్తి, అవినాష్ లుగా తెలియపరచగా వీరు నలుగురు చెడువ్యసనాలకు బానిసలై వాటి అవసరాలకోసం మారు తాళలు ఉపయోగించి మోటర్ సైకిళ్ల దొంగతనం చేసి వాటిని అమ్మి జల్సాలు చేసేవారని విచారణలో తెలియగా వీరి నలుగురి వద్దనుండి మరియు వీరు అమ్మిన వారి నుండి 14 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకొవడం జరిగిందని ముద్దాయిలను బుధవారం కొత్తపేట న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరుగుతుందని రావులపాలెం సిఐ యన్ రజనికుమార్ తెలిపారు,దొంగలను పట్టుకొనుటకు ప్రతిభ కనబరచిన సిబ్బందికి తగిన రివార్డులు ఇవ్వడం జరుగుతుందని సిఐ రజనికుమార్ తెలిపారు.

# బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గాయత్రి..



నేషనల్ కిక్ బాక్సింగ్ జూనియర్ గర్ల్స్ -2023 విజేతగా అల్లవరం మండలం ఓడలరేవు కు చెందిన పినపోతు గాయత్రి నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది.. మారుమూల గ్రామం నుంచి నేషనల్ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన గాయత్రికి, ఆమె తండ్రి పినపోతు శ్రీనివాసరావు కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**- అల్లవరం, (ప్రభాతవార్త)**

# చంద్రబాబు పర్యటనకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు..

**నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ ర్యాలీలు..**





**అమలాపురం, పిబ్రవరి 15, ప్రభాత వార్త:**

కాకినాడ జిల్లాలో మూడు రోజుల పర్యటన కోసం విచ్చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికేందుకు అమలాపురం నియోజకవర్గంలో అల్లవరం, ఉప్పలగుప్తం, అమలాపురం మండలాలు, అమలాపురం పట్టణం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. టీడీపీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జి అయితాబత్తుల ఆనందరావు, పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి గంటి హరీష్ బాలయోగి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లవరం మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు తదితర ముఖ్యనాయకులు సుమారు 60 ప్రత్యేక వాహనాల్లో రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌కు తరలివెళ్లారు. అమలాపురం హౌసింగ్‌బోర్డులోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి పట్టణం నుంచి నడిపూడి మీదుగా ర్యాలీగా తరలివెళ్లారు. డ్రోన్లతో భారీ ర్యాలీను చిత్రీకరించారు. ఈ ర్యాలీలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అల్లవరం మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు, అమలాపురం పట్టణ అధ్యక్షుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్, రూరల్ అధ్యక్షుడు మల్లుల పోలయ్య, ఉప్పలగుప్తం అధ్యక్షుడు అరిగెల నానాజీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగ రంగ వైభవంగా సాయి నాథుని వార్షికోత్సవ ఏర్పాట్లు

**- చురుకుగా సాగుతున్న ఉత్సవ ఏర్పాట్లు**

**- వేలాది మంది భక్తులు కు అన్ని సదుపాయాలు**

**- వేలాది మందికి అన్నప్రసాదఏర్పాట్లు**

**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 15**

బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ శిరిడి సాయి నాథుని 18వ వార్సికోత్సవం శుక్రవారం జరుగుతుందడం. తో ఏర్పాటు చురుకుగా సాగుతున్నాయి. ఇప్పటికే భక్తుల కు, అతిధులకు ఆహ్వానాలు ఆలయ కమిటీ వారు అందించారు. ఆలయం తో పాటు పరిసర ప్రాంతాలు విద్యుత్ దీపాల అలంకరణ తో దేదీప మాన్యం గా వెలుగొందుతున్నాయి. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ కార్యక్రమం కు ఆలయ కమిటీ అన్నీ సౌకర్యలు ఏర్పాట్లు చేస్తుంది. ఉదయం జరిగే పాలాభిషేకం నుండి రాత్రి సంబరం వరకు భక్తుల కోసం అన్నీ ఏర్పాట్లు కమిటీ వారు చురుకుగా చేస్తున్నారు. వేలాదిగా భక్తులు పాల్గొనే అన్నప్రసాదవితరణ కు సర్వం సిద్ధం చేస్తున్నారు. భారీ అన్నదానం నిమిత్తం భారీగా సామియానా లు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేరు పొందిన ఈ ఆలయం లో సాయి నాధుని వార్షికోత్సవం రోజున వేలాది గా భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరిస్తారు.

## శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి



**కడియం, ఫిబ్రవరి 15( ప్రభాతవార్త):**

ప్రాచీన చరిత్ర కలిగి నిత్యం భక్తులచే పూజలు అందుకుంటూ... మండల కేంద్రం కడియం గ్రామంలో తుల్యభాగ తీర మందు వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 16 నుండి 20 వరకు జరిగే స్వామివారి పాంచాహ్ని మహోత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు అప్పలి శ్రీమన్నారాయణ, వేద పండితులు శ్రీ మార్తి బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ధర్మకర్తల మండలి చైర్మన్ రావిపాటి సత్యనారాయణ మూర్తి, కార్యనిర్వాహణాధికారి వివి శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.18 మహాశివరాత్రి నాడు తెల్లవారుజాము నుండి అభిషేకములు అర్చనలు విశేష పూజలు సాయంత్రం నాలుగు గంటలకు డోలు సన్నాయి మేళ తాళములతో భాజా భజంత్రీల నడుమ అతి వైభవంగా రథోత్సవం జరుగుతాయన్నారు. కావున యావన్మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## టిడిపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు ఘన స్వాగతం



**కోరుకొండ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు బుధవారం మధ్యాహ్నం తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా మధురపూడి ఎయిర్పోర్ట్ లో దిగిన ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. నారాచంద్ర బాబు నాయుడు ఏర్పోర్ట్ లో దిగిన అనంతరం బూరుగుపూడి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద,అలాగే కోరుకొండ ప్రధాన కూడలి బస్టాండ్ సమీపంలో క్రేన్ సహాయంతో గజమాలను స్థానిక నాయకులు తెలగంశెట్టి శ్రీను, రొంగలి శ్రీను,కటకంచలం, పరస శ్రీను, కామిశెట్టి దొరబాబు, పీతా శ్రీనుబాబు, కట్టా సత్తిబాబు, దాశెట్టి శ్రీను, బడగల్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలోనారాచంద్రబాబునాయుడుకి అభిమాన పూర్వకంగాగజమాలవేశారు. నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అభివాదం తెలియజేశారు. మధురపూడి ఎయిర్పోర్ట్ నుండి బైక్ ర్యాలీతో చంద్రబాబునుగోకవరంమండలం గుమ్మలదొడ్డి వరకు సాగ నంపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం, రాజానగరం నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూర్యనారాయణరావు ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే వ్యతిరేకిస్తాం



**ముమ్మిడివరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

ప్రముఖ బీసీ నాయకుడు కుడిపూడి సూర్యనారాయణ రావు ఎమ్మెల్సీ టికెట్ కేటాయిస్తే తామంతా వ్యతిరేకిస్తామని ముమ్మిడివరం నియోజకవర్గానికి చెందిన వైసిపి దళిత నాయకులు తీర్మానించారు ముమ్మిడివరం మండలం కోమానపల్లి లొ బుధవారం కాశి రామకృష్ణ అధ్యక్షతన వైసిపి నియోజకవర్గ దళిత నాయకుల సమావేశం జరిగింది కోనసీమను అంబేద్కర్ జిల్లాగా ప్రకటిస్తే కనీసం మద్దతు ఇవ్వని వ్యక్తి కుడుపూడి సూర్యనారాయణ రావు కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వటం ఎంతవరకు సమంజసం అని సమావేశంలో పాల్గొన్న దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు మాలలను కించపరుస్తూ మాలల ఓట్లు తమకు వద్దన్నా కుడిపూడి సూర్యనారాయణ రావు కు వైసిపి ఎమ్మెల్సీ టికెట్ కేటాయిస్తే ఓడిస్తామన్నారు పార్టీకి కట్టుబడి ఉండటం గాని సూర్యనారాయణ రావు విజయానికి ఎంత మాత్రం సహకరించమన్నారు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల అనుభవిస్తూ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని వ్యతిరేకించిన సూర్యనారాయణ రావు ఎమ్మెల్సీ పదవికి అనర్హుడు అన్నారు దళిత జాతికి జరుగుతున్న అన్యాయంపై జిల్లాలో ఉన్న దళిత మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్ర నాయకులకు వింత పత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు ఈ సమావేశంలో ఢిల్లీ నారాయణ నల్లా నరసింహమూర్తి పెయ్యల చిట్టిబాబు దున్నా జనార్దన్ రావు కాశి బాలమునుకుమారి కమిడి ప్రవీణ్ కుమార్ నేల కిషోర్ మిరియం జ్యోతి పాల్గొన్నారు

## తొగరపాయ పాంచాలి రేవును పరిశీలించిన జడ్పీటీసీ



**అయినవిల్లి, ఫిబ్రవరి 15 ( ప్రభాత వార్త ) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరం వృద్ధ గౌతమి తొగరపాయ అయినవిల్లి వైపు పాంచాలి రేవును జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ముక్తేశ్వరంలో కొలువై ఉన్న క్షణ ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలి వస్తారు.ఈ నేపథ్యంలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వృద్ధ గౌతమి తొగరపాయ గోదావరిలో సరిపడా నీరు లేకపోవడంతో మోటర్,ఇంజన్ల ద్వారా నీటిని తోడే ఏర్పాట్లు చేసారు అధికారులు.దేవాలయ,మండల పంచాయతీ అధికారులు పాంచాలి రేవు వద్ద భక్తులు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారో జడ్పీటీసీ శ్రీనివాస్ పరిశీలించారు.ఆయన వెంట ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి వెంకటరమణ, సర్పంచ్ కాకర శ్రీనివాస్, ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్యులు,ఈఓపిఆర్డీ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి రామచంద్రరావు, వార నరసింహ రామ్, కుసుమ సునీల్, అడపా కళ్యాణ్, కమీడి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఆపదమిత్రా సేవలు అభినందనీయం

## దంపతులను కాపాడిన మిత్రాలు

భీమవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ప్రమాదాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఆపదమిత్రాలు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ఇన్స్పెక్టర్ వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆపద మిత్రులకు నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణవేణిపాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఆపద మిత్రలు శిక్షణ ద్వారా పొందిన విషయాలను ప్రజలకు, పాఠశాలలో విద్యార్థులకు, పరిశ్రమలలో సిబ్బందికి, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతోపాటు, మాక్ డ్రిల్ ప్రదర్శించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరికోసమో ఎదురు చూసే పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతోనే ఆపద మిత్రలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారు తక్షణమే స్పందించి ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ చర్యలు చేపడితే ప్రాణం నష్టం లేకుండా కాపాడగలిగిన వారవుతరన్నారు. వీటిపాటు ఫైర్, మెడికల్, విద్యుత్, పోలీస్, రెవిన్యూ తదితర శాఖలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో యలమంచిలి, నరసాపురం, ఆకివీడు, భీమవరం, ఆచంట, పెంటపాడు, మొగల్తూరు, పెనుగొండ మండలాల్లో ఎంపిక చేసిన 247 మంది యువతీ, యువకులకు ఆపదమిత్రలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆపద మిత్రలకు ఈత రాకపోతే అది కూడా తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. నీటిలో మునిగిపోయే వ్యక్తితో పాటు కాపాడదాం అని వెళ్ళినవారు కూడా ప్రాణాల కోల్పోవడం ఎన్నో సందర్భాల్లో జరిగిందన్నారు. ఆపద మిత్రలకు ఈత వస్తే నీటిలో మునిగిపోయే వారిని కాపాడడం సులువుగా ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో హార్ట్ ఎటాక్ కారణంగా సరైన సమయంలో చికిత్స అందక చాలా మంది చనిపోవడం జరుగుచున్నదని ప్రతి ఒక్కరూ సి.పి.ఆర్ చేయడంలో మెళుకువలను నేర్చుకోవాలని సూచించారు. అనంతరం 10వ బెటాలియన్ లోని బృంద సభ్యులు ఎం.వి.ఆర్ నాయుడు, ఎన్.రామారావు, జి.శంకరరావు, ఆర్. కుమార్ రాజా, ఎస్.ఆదినారాయణ ఆపదమిత్రలకు ప్రమాదాలను ఎదుర్కోవడంలో అవగాహన కల్పిస్తూ, స్వయంగా వారిచే శిక్షణా కార్యక్రమాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఆఫీసర్ కెసిహెచ్ అప్పారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ ఎం.డి నజీముల్లాషా, బిసి, ఎస్సీ, ఎస్టీ తదితర శాఖల జిల్లా అధికారులు, ఆపదమిత్రలు పాల్గొన్నారు.



**దంపతుల ప్రాణాలను కాపాడిన 10వ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ..**

బుధవారం ఉదయం 10వ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం నరసాపురంలో అవగాహన కార్యక్రమాన్ని ముగించుకొని భీమవరం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంలో మార్గం మధ్యలో పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల వద్ద పి. వేణుగోపాల్(40), శ్రీమతి సంధ్య (30) ఒక జంట ద్విచక్ర వాహనంపై వెళ్తూ దారికి అడ్డుగా వస్తున్న పిల్లిని తప్పించబోయి తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. అటుగా వస్తున్న ఎన్డిఆర్ బృందం విషయాన్ని గమనించి వెంటనే ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు అయిన దంపతులకు ప్రథమ చికిత్స చేసి, దగ్గర్లో ఉన్న హాస్పటల్ కు పంపడం జరిగింది. ఈ సందర్భంలో అక్కడ గుమిగూడిన ప్రజలకు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించి ప్రాణాలను కాపాడాలి అనేది ప్రత్యక్షంగా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం చూపించడం జరిగిందని 10వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ వై. సత్యనారాయణ తెలిపారు.



# చెక్

## రెవెన్యూ ..మనబడి ..భోజనం ఆసుపత్రి ..విభాగాల చెకింగ్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి పరిశీలన

ఉండి: ప్రభాతవార్త: భూ రీసర్వే పనులను త్వరితగతిన పూర్తిచేసే, ఖచ్చితమైన రికార్డులను రూపొందించాలని జిల్లా కలెక్టరు పి .ప్రశాంతి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.బుధవారం ఉండి మండలం మహాదేవపట్నం భూ రీసర్వే, ఉన్నత పాఠశాలలో మనబడి నాడు - నేడు, మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ హాస్పిటల్ ను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భూ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు కచ్చితమైన రికార్డులను రూపొందించాలన్నారు. రీ సర్వే టీములు వచ్చినప్పుడు భూ యజమాని సరిహద్దులను సర్వే అధికారులకు చూపించి సర్వేకు సహకరించాలని కోరారు. సర్వేకు అత్యంత ఆధునిక డ్రోన్ లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. మన బడి నాడు - నేడు పనులు తనిఖీ, మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా రుచి చూసిన ...జిల్లా కలెక్టర్ మహాదేవపట్నం ఉన్నత పాఠశాల మనబడి నాడు - నేడు పనులు, మధ్యాహ్నం భోజనం పథకంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండొ విడత నాడు-నేడు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తొలుత పాఠశాలల్లో ఆడపిల్లల టాయిలెట్స్ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మధ్యాహ్నం భోజనం





మెనూ ప్రకారం తయారు చేశారా లేదా అని ప్రశ్నించారు. పదార్థాలను రుచి చూసి అయాలకు పలు సూచనలు చేశారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. బహిరంగ మూలమూత్ర విసర్జనల ద్వారా వచ్చే అనర్ధాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు జిల్లా కలెక్టరు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

**మహాదేవపట్నం ప్రభుత్వ హాస్పిటల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు...**

ప్రభుత్వ హాస్పిటల్ ను జిల్లా కలెక్టరు అకస్మికంగా తనిఖీచేశారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మందుల స్టాక్ రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కి ఎంత మంది వస్తున్నారు ఇన్, ఔట్ పేషెంట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెలివరీ కేసులు ఏన్ని వచ్చాయి, ఫ్రీ డెలివరీలు ఏన్ని అయ్యాయి అనే వివరాలను అడిగారు. ఎంత మంది పనిచేస్తున్నారు ఈ రోజు ఎంత మంది విధులకు హాజరు అయ్యారు అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి.మహేశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్.వెంకట రమణ, తహాశీల్దారు యం.రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎంబి సోషల్ క్లబ్‌లో సింథటిక్ షటిల్ కోర్టు ప్రారంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఎంబి సోషల్ క్లబ్ ఆవరణలో బుధవారం ఎంబి సోషల్ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిలీనియం ఇండోర్ స్టేడియంను సోషల్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) సింథటిక్ షటిల్ కోర్టును రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాకుడు జెట్టి గురునాథరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభను సోషల్ క్లబ్ కార్యదర్శి కొణతం అయ్యపరావు నిర్వహించారు. సోషల్ క్లబ్ అధ్యక్షుడు ఎంఎస్.రామారావు మాట్లాడుతూ గతంలో 2000వ సంవత్సరంలో ఇండోర్ స్టేడియంను ప్రారంభించామని, సభ్యుల కోరిక మేరకుసుమారు రూ. 3లక్షలతో మిలీనియం ఇండోర్ స్టేడియం, సింథటిక్ షటిల్ కోర్టును ఏర్పాటు చేశామన్నారు. ఈ కోర్టును సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు జెట్టి గురునాథరావు మాట్లాడుతూ గతంలో చాలా మంది క్రీడాకారులు ఇబ్బందులు పడే వారని, మోకాళ్ళు నొప్పులు వచ్చేవని చెప్పేవారని, ఇప్పుడు ఈ సింథటిక్ షటిల్ కోర్టును ఏర్పాటు చేయడంతో క్రీడాకారులంతా ఉత్సాహంగా ఆడుకొంటూ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం షటిల్ పోటీలు నిర్వహించారు. సమావేశంలో క్లబ్ సీనియర్లు మొగళ్ళపు వెంకటేశ్వరరావు, కాసర నర్సిరెడ్డి, కాసర వెంకటరెడ్డి, అట్లూరి సురేష్, దాకారపు కృష్ణ, కేవీఎస్.అయ్యప్పరావు, మాడా రామకృష్ణ, చిన్ని రామసత్యనారాయణ, చిట్రోజు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# పేరు గొప్ప...ఊరు దిబ్బ...!

## - ఏరియాసుపత్రి తీరు పట్ల టీడీపీ నాయకుడు ఎద్దేవా

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తీరు ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంతో అద్భుతమైన సేవలందించిన జంఆరెడ్డిగూడెం ఏరియా వంద పడకల ఆసుపత్రిలో నేడు కనీస వసతులు లేక దైన్య స్థితిలో ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. దాదాపు తొమ్మిది మండలాల్లో ఉన్న ఉన్న పేద ప్రజలకు అనారోగ్యం వస్తే వారికి సంజీవనిలా ఈ ప్రభుత్వాసుపత్రి పనిచేస్తుందని, అలాంటి ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో సరైన సేవలందక ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కృషితో వచ్చిన ఎక్స్‌రే విభాగం నేడు సిబ్బంది లేక మూతపడిందని ఆరోపించారు. కనీసం స్థానిక ఎమ్మెల్యే గాని, ఎంపీ గాని దీనిపై దృష్టి పెట్టిన పరిస్థితి లేకపోవడం అత్యంత దయనీయమన్నారు. రక్త పరీక్ష విభాగంలో అదే రకమైన పరిస్థితి నెలకొందని, సరైన పరికరాలు, మందులు లేకపోవడంతో సమస్యలతో వంద పడకల ఆసుపత్రి కొట్టుమిట్టాడుతోందన్నారు. ఇకనైనా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ఎం.పీ స్పందించి వెంటనే సిబ్బందిని నియమించాలని దాసరి శేషు డిమాండ్ చేశారు.




# నేడే సంతాన గోపాలస్వామి కళ్యాణం

.అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి నుండి తణుకు వెళ్లే రోడ్డులో గల రుక్మిణి సత్యభామా సమేత సంతాన గోపాలస్వామి వారి కళ్యాణం గురువారం జరుగుతుందని ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లీ వెంకటేష్ తెలిపారు. జవ్వాది సురేష్ దంపతులు కళ్యాణం చేస్తారు .కళ్యాణం అనంతరం అన్నసమారాధన , లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

# ఖాళీగా ఉన్న స్థలాన్ని మా దివ్యాంగులకు కేటాయించండి...

పెనుగొండ ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండలో దివ్యాంగులు బతుకుతెరువు కోసం షాప్ అద్దెకి తీసుకుని రన్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని మార్కెట్ దగ్గరలో కొంత స్థలం ఖాళీగా ఉండటం వలన ఖాళీగా ఉన్న స్థలాన్ని దివ్యాంగులుకు కేటాయించి వలసిందిగా గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎస్. వి.వి నరసింహమూర్తి ని ఈరోజు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ స్థలం దివ్యాంగులకు కేటాయించిన ఎడల మేము చిన్న డోర్ కొట్టు పెట్టుకొని జీవనోపాధి సాగిస్తామని పెనుగొండకు చెందిన దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేశారు.



# భీమవరంలో అక్రమ మందులు స్వాధీనం

భీమవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : జిల్లాలో అక్రమ మందుల విక్రయాలపై సోదాలు కొనసాగుతున్నాయి. ఇటీవల జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో పెద్ద ఎత్తున అక్రమ మందులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ఏలూరు నుంచి పార్సిల్ ద్వారా వచ్చిన మందులను భీమవరం బస్టాండ్ డ్రగ్ ఇన్స్పెక్టర్లు అబిద్ ఆలీ, మల్లికార్జునరావు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు నుంచి భీమవరం, తణుకు పట్టణాలకు పార్శిల్ ద్వారా ఈ మందులు రవాణా అయ్యాయి.



# వివాహేతర సంబంధమే ఉసురు తీసింది

## -కాట్రేనిపాడు జంట హత్యల కేసులో నిందితుల అరెస్ట్ -నూజివీడు పోలీసులను అభినందించిన ఎస్పీ శర్మ

**ప్రభాతవార్త-ఏలూరు :** వివాహేత సంబంధమే ఆ తల్లి, కూతుర్ల ఉసురు తీసింది. భర్త నుండి విడిపోయి వేరొక వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న తరుణంలో అతనికి ఆమెపై అనుమానం కలగడంతో ఆ ఆలోచన కాస్త తల్లి, కూతుర్లను హత్య చేసేందుకు దారి తీసింది. అనుకున్నదే తడవుగా నిద్రలో ఉన్న మహిళ తలపై సుత్తితో కొట్టి హత్య చేయడంతో పాటు పక్కన నిద్రిస్తున్న కుమార్తెను సైతం హత్య చేయడం కాట్రేనిపాడు గ్రామంలో తీవ్ర సంచలనగా మారింది. ఈ నేపథ్యంలో జంట హత్యల కేసును ఛాలెంజ్ గా తీసుకున్న నూజివీడు పోలీసులు ఎట్టకేలకు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసు సంబంధించి బుధవారం ఏలూరులోని డిపిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం రాహుల్దేవ్ శర్మ వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా నూజివీడు సబ్ డివిజన్ పరిధిలోని ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామానికి చెందిన సొంగా ఏసు మరియమ్మ భర్త నుండి విడిపోయి సుమారు పది సంవత్సరాల నుండి బొమ్ములూరు గ్రామానికి చెందిన దేవరపల్లి రవీంద్ర అలియాస్ రవి అనే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో యేసు మరియమ్మ గత పది సంవత్సరాలుగా ఆమె పిల్లలతో కలిసి కాట్రేనిపాడు గ్రామంలో రవీంద్ర ఇంట్లోనే కాపురం పెట్టింది. అయితే గత ఐదు నెలల క్రితం నుండి నిందితుడు రవీంద్ర మృతురాలైన యేసు మరియమ్మ పై అనుమానం పెంచుకొని ఆమెతో తరచూ గొడవలు పడుతున్నాడు. అంతేకాకుండా యేసు మరియమ్మ కూలి పనులు చేసుకుని సంపాదిస్తున్న డబ్బులు, డ్వాక్రా లోను డబ్బులు ఇంటి అవసరాలు తీర్చకుండా చెడు వ్యసనాలకు బానిసై నిత్యం మద్యం సేవించేవాడు. దీంతో విసుగు చెందిన రవీంద్రను ఈ విషయాలపై ఏసు మరియుమ్మ ప్రశ్నించి ఇంట్లోకి రానివ్వకపోతుండడంతో రవీంద్ర అప్పటి నుండి మరియమ్మ పై మరింత అనుమానం పెంచుకున్నాడు. దీంతో ఎలాగైనా మరియమ్మ ఆమె కుమార్తె అఖిలను అంతమొందించాలనే ఉద్దేశంతో ఒక పథకం ప్రకారం రవీంద్ర అతని స్నేహితుడైన ఏలూరు నగరానికి చెందిన మంగి భువనేశ్వర్ రావు అలియాస్ చందు సహాయంతో ఈ నెల 3వ తేదీ రాత్రి చుట్టుపక్కల అందరూ నిద్రపోతున్న సమయంలో నిందితులు రవీంద్ర, చందులు సొంగ ఏసు మరియమ్మ ఆమె కుమార్తె అఖిలను బలమైన సుత్తితో తలపై బలంగా కొట్టి చంపి పరారయ్యారు. అనంతరం నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ సీఐ అంకబాబు పర్యవేక్షణలో ముసునూరు ఎస్సై కుటుంబరావు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సాంకేతిక




పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితుల జాడ తెలుసుకొని బుధవారం హత్య చేసిన రవీంద్ర, చందులను అరెస్ట్ చేయడంతో పాటు నిందితులు పరారవ్వడానికి సహకరించిన రవీంద్ర సోదరి అయిన మీర్జాపురం గ్రామానికి చెందిన మట్టా కుమారి, మీర్జాపురం గ్రామానికి చెందిన మరొక నిందితుడైన అబ్బదాసరి శీనులను సైతం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సహకరించిన ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.ఆది ప్రసాద్ ను జిల్లా ఎస్పీ శర్మ నగదు బహుమతిని అందచేసి అభినందించారు. అదేవిధంగా ప్రత్యేక ప్రతిభ కనబరిచిన నూజివీడు రూరల్ సీఐ ఆర్.అంక బాబు, ఎస్ఐ ముసునూరు ఎస్సై కుటుంబరావు, నూజివీడు రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, సిబ్బందిని ఎస్పీ శర్మ అభినందించారు.

# చిరిగిపోయిన చొక్కా అయిన తొడుక్కో... కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో

భీమవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : చిరిగిపోయిన చొక్కా అయిన తొడుక్కో... కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అనేది మేధావులు చెప్పిన మాట అని, విద్యార్థులకు అవసరమైన విజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలేనని ఆర్డీవో దాసి రాజు అన్నారు. అరసవల్లి ఈశ్వరమ్మ వీర వెంకట చారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భీమవరం వైఎస్సార్ శాఖా గ్రంథాలయానికి సుమారు రూ 40 వేలు విలువ కలిగిన పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దాసి రాజు మాట్లాడుతూ విద్యావంతులు, మేధావులు తమ తీరిక సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయాల్లోని పుస్తకాల అధ్యయనం ద్వారా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారని, నిరుద్యోగులకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో తీసుకుని వచ్చి ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందించడం అభినందనీయమని అన్నారు. ఎంసెట్, ఇంజనీరింగ్, గ్రూపు వన్, సివిల్స్ స్థాయి పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలను అందించడం గొప్ప విశేషమని, విద్యార్థులు గ్రంథాలయాల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఆధునిక యుగంలో సౌకర్యాలెన్ని పెరిగినా విద్యార్థులకు, ఉద్యోగార్థులకు, నిరుద్యోగులకు విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలే ప్రధాన ఆధారంగా ఉంటున్నాయని, వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసు కమిషన్, సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు సంబంధించినవి, ఎన్‌డిఎ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి అవసరమైన పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ మా తల్లిదండ్రులు పేరిట అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సుమారు రూ 40 వేలు విలువ కలిగిన వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే



పుస్తకాలను అందిస్తున్నామని అన్నారు. ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మూర్ఛ అధ్యక్షులు అల్లూరి సాయి దుర్గారాజు, చెరుకువాడ వెంకట్రామయ్య, అల్లు శ్రీనివాస్, వారణాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పైబోయిన ను పరామర్శించిన నేతలు



అత్తిలి - ప్రభాత వార్త ::వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు , అత్తిలి విశాల సహకారా పరపతి సంఘం అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ తండ్రి పైబోయిన విజేయులు హఠాన్మరణం పట్ల పట్ల పలువురు సంతాపాన్ని తెలిపారు . రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ మంతెన యోగేంద్ర బాబు ,మద్దాల రమణ , వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పాలకమండలి సభ్యులు చీర్ల రాధయ్య , జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అభీబుద్దీన్ ,గుబ్బల ఆంజనేయులు , వెలగల సాయిబాబా రెడ్డి , చోడే గోపి , జనార్దన్ తదితరులు సంతాపం తెలిపారు .పైబోయిన విజేయులు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు

## శ్రీశైలం మల్లన్న పాగా అత్తిలి రాక

అత్తిలి - ప్రభాత వార్త :శ్రీశైలం మల్లన్న స్వామికి ధరింపచేసే తలపాగా అత్తిలి రావటంతో పెద్ద సంఖ్యలో భక్తులు తలపాగాను దర్శించుకున్నారు .మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవకాలంలో మల్లిఖార్జున స్వామివారి శిఖరమునకు , నంది శృంఘాములకు తలపాగాను అలంకరిస్తారు . ఈ తలపాగా పెంటపాడు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన అందే పార్వతీశం , కోటమ్మ దంపతులు నేసారు .భక్తుల దర్శనార్ధం అత్తిలి లోని కాసా వీరభద్రుడు గృహానికి రాగా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు .పాగా నేసిన పార్వతీశం దంపతులు , కార్ని భక్తుల సంఘ నాయకులు దొడ్డిపట్ల కోటేశ్వరరావు , తమ్మా పేద సూరిబాబు , కోటినాధం పరమేశ్వరరావు కాసా వీర మల్లేశ్వరరావు , తమ్మా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## పుల్వామా అమర వీరులకు నివాళులు..




పెనుగొండ ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: : పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు మంగళవారం సాయంత్రం నివాళులు అర్పించారు. ఈ సంఘటన జరిగి నాలుగేళ్లయిన సందర్భంగా వారిని స్మరించుకున్నారు. సిద్ధాంతం గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు (చంటి) ఈ కార్యక్రమంలో పాల్గొని పుల్వామా అమరుల త్యాగాన్ని దేశం ఎన్నిటికీ మరువదని, దేశాభివృద్ధికి వీర సైనికులు ఎన్నటికీ స్ఫూర్తిదాయకమనీ, అమరవీరులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో సిద్ధాంతం నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ కాలేజీ ఎన్. సి.సి. విద్యార్థులు తో పాటు వివిధ కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు, సిద్ధాంతం హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కంచుమర్రు ఆర్బికే ను తనిఖీచేసిన జిల్లా అధికారి

అత్తిలి - ప్రభాత వార్త :జిల్లా వ్యవసాయాధికారి జెడ్. వెంకటేశ్వర రావు కంచుమర్రు ఆర్బికే ను ఆకస్మికంగా పరిశీలించారు. దాళ్వా ఈ క్రాప్ 100 శాతం పూర్తి చేయలని కోరారు. ప్రతి రోజు15శాతం చొప్పున ఫిబ్రవరి 20 లోపు పూర్తి చేయాలనీ ఆదేశించారు . ఎరువులు కూడా రైతు భరోసా కేంద్రాల లో ఉంచాలని , రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు సరాఫరా చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అన్నీ రకాల ఎరువులు అందుబాటలో ఉన్నాయని తెలియ జేసారు. ఈ కె వై సి త్వరిత గతిన పూర్తిచేయాలని ఈ కె వై సి చేయించు కొని పక్షంలో రైతులకు రావాల్సిన సున్నవడ్డీ , రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ ,ఇన్సూరెన్స్ ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకొనుటకు వీలుండదని తెలియజేసారు.వ్యవసాయాధికారి టికే రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహ ప్రయత్నం అడ్డగింత



పోడూరు, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త : బాల్య వివాహం చేస్తున్నారనే వచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ, పోలీసు, సచివాలయ అధికారులు స్పందించారు. గుమ్మలూరులో బుధవారం వివాహ ప్రయత్నంగా నిశ్చయత కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. స్థానిక వీఆర్వో బి. లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. గుమ్మలూరుకు చెందిన 17 సంవత్సరాల బాలిక, పెనుమదం గ్రామానికి చెందిన యువకుడు ( మేనత్త కుమారుడు) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. దీంతో ఇరు కుటుంబాలకు చెందినవారు. వివాహం చేయాలని నిర్ణయించుకొని త్వరలో వివాహం చేసుకునేందుకు ఒప్పందం చేసుకున్నారు. స్థానిక సచివాలయ కార్యదర్శి వర్మ ఇచ్చిన సమాచారంతో మహిళా పోలీసు శ్రావణి సమక్షంతో వారికి బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, కౌన్సిలింగ్ ఇచ్చి హామీ పత్రాలు రాయించారు. జరగబోయే వివాహ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు.

## జనసేన మండల యువత కమిటి

నరసాపురం - ప్రభాతవార్త : నరసాపురంమండలానికి జనసేన పార్టీ యువత అధ్యక్షునిగా పసుపులేటి గణేష్ ను నియమించారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ కమిటీని వెల్లడించారు. మండల యువత ఉపాధ్యక్షులుగా పులపర్తి వంశీ, కవురు మురళి, కత్రా సూర్యతేజ, తోట అంజి, మల్లాడి రాజేంద్ర ప్రసాద్, కుసుమ కిరణ్, ప్రధాన కార్యదర్శులుగా గొల్ల వీరన్న, కొల్లాటి సూర్యప్రకాష్, పోలిశెట్టి రవి ప్రకాష్, ఎం. సుధాకర్, గుబ్బల వంశీ, తిరుమాని సురేష్, కార్యదర్శులుగా కేదాసు రాంబాబు, కూనపరెడ్డి భాను తదితరులు సంయుక్త కార్యదర్శులుగా దాయం సురేష్, కవురు శ్రీను తదితరులు నియమింపబడ్డారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

**ప్రభాతవార్త-ఏలూరు :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గాలకు ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. శాంతి, భద్రతలు, వివిం అండ్ జిల్లా సెక్యూరిటీ ప్లాన్ నోడల్ అధికారిగా ఎస్ ఇబి అధనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఓటర్ల జాబితా నోడల్ అధికారిగా జెడ్పి సిఇఓ కె.వి.ఎస్.ఆర్. రవికుమార్, బైయాన్యూల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారిగా జెడ్పి సిఇఓ కె.వి.ఎస్.ఆర్. రవికుమార్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఎన్.బాలకృష్ణన్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, బ్యాలెట్ పేపరు బ్యాలెట్ బాక్సుల నోడల్ అధికారిగా జెడ్పి సిఇఓ కె.వి.ఎస్.ఆర్. రవికుమార్, ఏలూరు డిఎల్ డిఓ రమణ, హెల్ప్ లైన్ మరియు పిర్యాదుల పరిష్కారం నోడల్ అధికారిగా జెడ్పి సిఇఓ కె.వి.ఎస్.ఆర్. రవికుమార్, ఎన్నికల శిక్షణా నిర్వహణ నోడల్ అధికారిగా ఏలూరు ఆర్ డిఓ కె. పెంచల కిషోర్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారిగా డ్వామా పిడి డి. రాంబాబు, మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారిగా డిఇఓ ఎన్ వి రవిసాగర్, మెటీరియల్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారిగా ఏలూరు ఆర్ డిఓ కె. పెంచల కిషోర్, ఏలూరు తహశీల్దార్ బి. సోమశేఖర్, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి జిల్లా రవాణా కమీషనరు ఎం పురేంద్ర, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటి నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మెటిక్ ఆఫీసరు(ఎన్ఐసి) జి.వి.ఎస్.ఆర్. శర్మ, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా జిల్లా సమాచార పౌర సంబందాల అధికారి ఎస్. భవానీ, పిఆర్ఓ ఆర్.రామచంద్రరావు,ఎన్నికల అబ్జర్వర్స్ నోడల్ అధికారిగా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఎన్ బాలకృష్ణన్, ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి నివేదికలు, కమ్యూనికేషన్స్ కోసం నోడల్ అధికారిగా జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్ల నోడల్ అధికారిగా నర్సాపురం సబ్ కలెక్టర్ తోపాటు కొవ్వూరు, ఏలూరు, భీమవరం, జంగారెడ్డిగూడెం ఆర్ డిఓల ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత నోడల్ అధికారులు తమకు నిర్దేశించిన విధులను ఎన్నికల నిబంధనల మేరకు నిర్వర్తిస్తూ సకాలంలో సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు వెంకట్రాజు పరామర్శ



గోపాలపురం ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త): గోపాలపురం పెద్దగూడెంలో మృతి చెందిన వారి కుటుంబాలను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మద్దిపాటి వెంకట్రాజు పరామర్శించారు. గోపాలపురం గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ బంటు గంగారత్నం ఇటీవల మృతి చెందిన విషయం తెల్సిందే. అదేవిధంగా నక్క పోసమ్మ కూడా అనారోగ్యంతో ముడు రోజుల క్రితం మరణించారు. వారి వారి కుటుంబ సభ్యులను వెంకట్రాజు పరామర్శించి సానుభూతి తెలియజేసారు. ధైర్యం ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు గోపాలపురం పట్టణ టీడీపీ అధ్యక్షుడు జ్యేష్ఠ శ్రీధర్, దాసరి రవి, పడమటి శ్రీనివాసరావు, మద్దిపాటి రమేష్, అలపాటి భవాని, కూనపోం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆర్థిక నిర్వహణపై శిక్షణ



నరసాపురం - ప్రభాతవార్త : స్థానిక వైఎన్ కళాశాలలో డాక్టర్ సి.ఎస్.రావ్ పిజి సెంటర్లో మేనేజ్మెంట్ స్టడీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా యువతకు ఆర్థిక నిర్వహణా అవగాహనపై వర్క్‌షాపు శిక్షణా తరగతులను బుధవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి అప్పారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎంబిఎ విద్యార్థులకు ఈ వర్క్‌షాపు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారు భవిష్యత్‌లో ఏ రంగంలో పెట్టుబడి పెట్టవచ్చో తెలుసుకోవడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణ కూడా అలవర్చుకోవచ్చునన్నారు. కార్పొరేట్ ట్రయినర్ చిలుకూరి విజయకుమార్ మాట్లాడుతూ ఆర్థిక విధానాలపై వాటి అనుసరణ ప్రభావం జీవనశైలి తదితర అంశాలపై మెలకువలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్థిక విషయాలపై సెక్యూరిటీ నియంత్రణపై వివరణ ఇచ్చారు. మార్కెట్లో షేర్లు బాండ్లు ఈక్విటీ డిబెంచర్ తదితర అంశాలపై ఆయన పరిశీలానాత్మకమైన అంశాలను వెల్లడించారు. ఆర్. పార్థసారధి అధ్యక్షత వహించారు. హెచ్ఆర్‌డి డైరెక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, అకడమిక్ డీన్ గంధం రామకృష్ణ, పిజి డైరెక్టర్ నిమ్మల చింతారావు, అధ్యాపకులు ఎ.వి. రమణ, జి. రంగబాబు, పి. వెంకట సుబ్బారావు తదితరులు మాట్లాడారు.

## నాడు నేడు పనులను తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనాన్ని రుచిచూచిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి



ఉండి, ఫిబ్రవరి 15.ప్రభాత వార్త : మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నాడు నేడు పనులను ,పరివేక్షించి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకలెక్టర్ ప్రశాంతి బుధవారం చేశారు . ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ రెండో విడత నాడు నేడు పనులను నాణ్యతతో త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు . ఆడపిల్లల టాయిలెట్స్ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం తయారు చేశారా లేదా అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు . మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా రుచి చూసి వంట ఆయాలకు పలు సూచనలు సలహాలు అందించారు . మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు . బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల వచ్చే అనర్ధాలపై విద్యార్థులుకు అవగాహన కల్పించారు . విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టర్ ప్రశాంతి జవాబులు రాబట్టారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ,మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర పాల్గొన్నారు .

# మహాశివరాత్రి ఉత్సవములకు ఏర్పాట్లు...



పెనుగొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ మహిషాసుర మర్దని సమేత శ్రీ నగరేశ్వర స్వామికి మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మహాశివరాత్రిని పురస్కరించుకొని "ప్రభల ఉత్సవములు ఈ నెల 14 నుండి 21 తేదీ వరకు వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి జి. ఎస్ శ్రీనివాస్ పత్రికలకు తెలిపారు. ఆలయ ఈవో మాట్లాడుతూ 14 మంగళవారం అంకురార్పణ, ధ్వజారోహణ, 15వ తేదీ బుధవారం శ్రీ నగరేశ్వర స్వామి వారిని "పుష్ప వాహనంపై ఊరేగింపు అనంతరం, స్వామివారి "కల్యాణో త్సవం" అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు, మరియు 16వ తేదీ గురువారం స్వామిని నంది వాహనంపై ఊరేగింపు, 17వ తారీకు శుక్రవారం స్వామివార్ల "సదస్యము", 18వ తేదీ శనివారం స్వామివారి "రథోత్సవం", 20వ తేదీ సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని "102 ప్రభలతో బ్రహ్మాండంగా గ్రామోత్సవం వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.



## పశ్చిమాభిముఖంగా దర్శనమిచ్చే ఉమా సిద్దేశ్వరస్వామి ..



అత్తిలి - ప్రభాత వార్త పశ్చిమాభిముఖన వెలసిన అత్తిలి ఉమా సిద్దేశ్వరస్వామి స్వయంభూగా వెలిశారు . అత్రి మహాముని తపస్సు ఆచరించిన అత్తిలి లో నిత్యం ఉమాసిద్దేశ్వరస్వామి ని ఆరాధించేవారు . నిత్యం గంగా జలం తెచ్చి అభిషేకించేవారు . ఒక రోజు అభిషేక జలం తేవాల్సిందిగా తనభార్య అననూయను కోరారు . అభిషేకజలంకోసం బయలుదేరిన అననూయకు గంగా మాత బాలికరూపంలో ప్రత్యక్షమై గంగ ఎక్కడో లేదని ఇక్కడే ఉందని చెప్పి బాలిక ఒక్కసారి గిర్రున తిరగటంతో గుంట ఏర్పడి అందునుండి నీరు వచ్చిందని పెద్దలు చెబుతారు . ఆ నీరు వచ్చిన చోటునే సిద్దయ్య నుయ్యగా చెబుతారు . ఆ నుయ్యి ఇవ్వటికి ఉంది . అత్రిమహాముని అభిషేక జలాలు తనమీదుగా ప్రవహించేలా వరం కోరటంతో ఆ విధంగానే శివుని అభిషేక జలాలు అత్రి మహాముని శిలా ప్రతిమమీదుగా వెళ్ళటం ఆలయంలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది . కాల గర్భంలో శివలింగం మరుగు పడిపోవటంతో నాగలి దున్నుతుండగా శివలింగం బైటపడింది . దానికి గుర్తుగా శివలింగంపై ఎద్దు కాలిగిట్ట , నాగలి గోరు ప్రత్యక్షంగా కనబడతాయి . స్వామివారు పశ్చిమాభిముఖంగా భక్తులకు దర్శనం ఇస్తారు . భూమికి 6 అడుగులదిగువున స్వామివారి మూలవిరాట్టు ధర్శనమిస్తారు . ఈ ఆలయానికి ఏకశిలా ధ్వజస్తంభం ఉండటం ప్రత్యేకత . ఆలయ ప్రాంగణంలో వినాయకుడు , సుబ్రహ్మణ్యేశ్వరస్వామి , సూర్యాలయాలు ఉన్నాయి . నవగ్రహ మంటపం , కాలభైరవుడు నాగేంద్రుడు , చండీశ్వరుని ప్రతిమలు ఉన్నాయి . ముఖద్వారాన్ని సుందరంగా నిర్మించారు . దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు . శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు .





## సూర్య విద్యార్థికి రాష్ట్రస్థాయి బహుమతి



నరసాపురం - ప్రభాతవార్త : స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాల్లో భాగంగా యోగభారతి ట్రస్ట్ నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో సూర్య హైస్కూలు 9వ తరగతి విద్యార్థిని బళ్ల మోహినీదేవి 5వ స్థానాన్ని పొందింది. ఈ మేరకు బాలధారి నాగశ్రీ స్కూలుకు సమాచారం అందించారు. 20వేలకు పైగా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. అన్ని వేల మందిలో సూర్య విద్యార్థి 5వ స్థానం సొంతం చేసుకోవడం పట్ల కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజి తదితరులు బాలికను అభినందించారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక సామాజిక రంగాల పట్ల అవగాహన కల్పించడం విద్యాభోధన చేయడం ద్వారా ఈ గణనీయమైన బహుమతి అందుకున్నట్లు అభినందించారు.

## వివేకా హత్యకేసులో బయటకు వస్తున్న వాస్తవాలు



నరసాపురం - ప్రభాతవార్త : వివేకానందరెడ్డి హత్యకు సంబందించి వాస్తవాలను బయటకు లాగడంకోసం ఆయన కుమార్తె కోర్టుకు వెళ్లడంతో అసలు విషయాలు బయటకు వస్తున్నాయని వాస్తవాలు జగన్ ప్యాలెస్‌వైపునకు చూపిస్తున్నాయని తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పరిపాలన ఎంత దుర్మార్గమైనదో ఈ సంఘటన తేటతెల్లంచేసిందన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రప్రజలకు శాంతి లభిస్తుందన్నారు. సీనియర్ నాయకులు అధికారి అనంతరామారావు, కొప్పాడి రవీంద్రనాధ్ టాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం ఉపసర్పంచ్ రాజీనామ



గోపాలపురం ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త): గోపాలపురం మేజర్ గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ ముల్లంగి శ్యాం సుందర్ రెడ్డి తన పదవికి, వార్డు సభ్యుని పదవికి రాజీనామా చేసారు. తన రాజీనామా పత్రాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ వెంకటేశ్వరరావుకు అందజేసారు. అనంతరం శ్యాం సుందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా పంచాయితీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వస్తున్న ఆర్థిక సంఘం నిధులపై, పన్నుల వివరాల గురించి కార్యదర్శి ఎస్.చినవెంకాయమ్మను అనేక మార్లు అడిగినప్పటికీ దాట వేసుకుంటూ వెళ్లారే తప్పా, ఇంతవరకు వివరాలు వెల్లడించలేదని చెప్పారు. గతంలో కూడా ఇదే వ్యవహారంపై తాను మనస్థాపం చెంది రాజీనామ చేయ్యబోతే కొందరు నాయకులు సముదాయించారని అన్నారు. ఈ పంచాయితీ వ్యవహారంపై, కార్యదర్శి తీరుపై జిల్లా కలెక్టరుకు, డీపిఓకు, స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకు ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసానని అన్నారు. ఆమె పంచాయితీ ఆదాయ వ్యయ వివరాలు చెప్పకుండా గోప్యంగా ఉంచడం వెనుక అవినీతి జరుగుతుందేమోనని అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు. ప్రజలకు సేవ చెద్దామనే వార్డు సభ్యునిగా గెలుపొంది ఉపసర్పంచ్ ను అయ్యానని అయినప్పటికి ప్రజలకు న్యాయం చెయ్యలేని పరిస్థితుల్లో ఉన్న తనకు ఈ పదవి ఎందుకని రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు. కేవలం కార్యదర్శి నిర్లక్ష్య దొరణియే తన రాజీనామాకు కారణం అన్నారు. కనీసం సర్పంచ్ కు కూడా గౌరవం ఇవ్వడం లేదని, తన పట్ల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శ్యాం సుందర్ రెడ్డి పేర్కొన్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి



నిడమర్రు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకుని, ఎలుకల బారి నుంచి పంటను రక్షించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి బిన్సీబాబు థామస్ అన్నారు. బుధవారం నిడమర్రు మండలం ఎనికేపల్లి గ్రామంలో ఎలుకల మందు తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో బిన్సీబాబు థామస్ మాట్లాడుతూ రైతులకు చేటు చేసే వాటిల్లో ఎలుకలు ప్రధానమన్నారు. వీటి నివారణకు చేపట్టే సామూహిక ఎలుకల నిర్మూలనను రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతులంతా ఒకేసారి ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎనికేపల్లి రైతు భరోసా కేంద్రం చైర్మన్ ముత్యాల సాయి, వీఏఏ సాయి, జాబెజ్, హనుమంతు, రైతులు చవ్వాకుల లక్ష్మణరావు, వేల్పూరి రాంబాబు, లంకపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## తణుకు లో కార్గో కౌంటర్ ప్రారంభం

తణుకు - ప్రభాత వార్త : తణుకు పాత బస్సు స్టాండ్ సమీపంలోని సోమేశ్వర స్వామి షాపింగ్ కాంప్లెక్స్ లో ఏపీఎస్ ఆర్టీసీ ఆథరైజిడ్ కార్గో కౌంటర్ ను డిపో మేనేజర్ పిఎస్ వివిమ్ సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ఈ కౌంటర్ నుండి తణుకు నుండి దగ్గర , దూర ప్రాంతాలకు కవర్లు, పార్సిల్స్ బుక్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ తెలిపారు. పట్టణం లోని ఇతర ముఖ్య ప్రాంతాలలోనూ, పరిసరప్రాంత గ్రామాలలోనూ ఏ టిబి , కార్గో ఏజెంట్స్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన వారు 98491 69396 నెంబర్ లో సంప్రదించాలని డిపో మేనేజర్ పిఎస్ వివిమ్ సత్యనారాయణ మూర్తి తెలిపారు.

## గోటేరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం..

తణుకు - ప్రభాత వార్త :ఇరగవరం పి.హెచ్.సి.పరిధిలోని గోటేరు గ్రామం లో ఆశా కార్యకర్తలు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు . మస్కిటో లార్వా డెన్సిటీని పరిశీలించి,ఆశా కార్యకర్త పనితీరు బాగున్నట్లు గుర్తించారు.ఫ్రైడే డ్రై డే పై , వెక్టార్ కంట్రోల్ హైజీన్ పై ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం వై.ఎస్.ఆర్ క్లినిక్ ను విజిట్ చేసి క్లినిక్ కు వస్తున్న ఓ.పి.లో ఫీవర్ కేసేస్ డేటా ను పరిశీలించి,ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ఉన్న వై.ఎస్.క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ,డెంగ్యూ నిర్ధారణ రాపిడ్ టెస్ట్ కిట్లు ఉంచామని,జ్వరం వచ్చి డెంగ్యూ లక్షణాలు ఉన్నవారికి ఈ కిట్ తో టెస్ట్ చేస్తారని,సాధారణ వ్యాధులతో పాటూ,రక్త హీనత,బి.పి,షుగర్ వ్యాధి గ్రస్తులకు ఈ క్లినిక్ లో పరీక్ష చేసి మెడిసిన్స్ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను వినియోగించుకుని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఆరోగ్య కార్యదర్శి డి.పద్మకుమారి , ఎం.ఎల్.హెచ్.పి. కె. ఇంద్రాణి. హెల్త్ అసిస్టెంట్స్ ఎం. రాజు, ఎం.శ్రీనివాస్,ఆశా కార్యకర్త వి.చంద్ర లక్ష్మీ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కల్వర్టు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ పరిధిలోని స్థానిక జేపీ సెంటర్ నుంచి శ్రీనివాసపురం వెళ్ళే మెయిన్ రోడ్డులో ముత్యాలమ్మ గుడి సమీపాన ఉన్న కల్వర్టు చాలా ప్రమాదకరంగా మారింది. మెయిన్ రోడ్డుకు, ముత్యాలమ్మ వారి గుడి మధ్యలో గల ఈ కల్వర్టు నుంచి మురుగు నీరు కల్వర్టును నిర్మించారు. ఈ కల్వర్టుకు నాలుగు వైపులా గోడలు లేకపోవడంతో పలువురు కరెంటు లేని సమయాల్లో రాత్రిళ్ళు పడిపోతూ క్షతగాత్రులవుతున్నా సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదకరమైన కల్వర్టు పక్క నుంచే ఇటు రజకుల చెరువుకు వెళ్ళే మార్గాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా కల్వర్టు సమీపంలోనే మున్సిపాల్టీ వారి సచివాలయం, మున్సిపాల్టీ ప్రధాన కార్యాలయం ఉన్నా ఈ కల్వర్టుకు రక్షణ గోడలను మున్సిపాల్టీ వారు కట్టించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ దృష్టికి ప్రభాత వార్త ప్రతినిధి తీసుకురాగా, వెంటనే ప్రమాదాలు జరగకుండా కల్వర్టు వద్ద హెచ్చరిక బోర్డులతో సహా, రక్షణకు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఆటలు మరియు సాంస్కృతిక పోటీలలో బహుమతులు



పెనుమంట్ర, ఫిబ్రవరి-15, ప్రభాతవార్త: తిరుపతి వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ సిబ్బందికి జరిగిన రాష్ట్ర స్థాయి ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల పోటీలలో గోదావరి మండల సిబ్బంది 11 బహుమతులు గెలుచుకున్నట్టుగా మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థాన సహా పరిశోధనా సంచాలకులు డా.ఎం.భారతలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన మరియు భోదనేతర సిబ్బంది పాల్గొన్న ఈ పోటీలలో మన రాష్ట్రం లోని 6 వాతావరణ మండలాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. వివిధ విభాగాలలో పాల్గొన్న గోదావరి మండల సిబ్బంది, క్విజ్ పోటీలో మొదటి బహుమతి, 100 మీటర్ల పరుగు పందెం, కారెమ్స్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, వాలీ బాల్, బాల్ బాడ్మింటన్ పోటీలలో రెండొవ బహుమతి, 200 మీటర్ల పరుగు పందెం, రిలే పరుగు పందెం, నడక పోటీలు, గ్రూప్ డాన్స్ మరియు ఏకపాత్రాభినయం విభాగాలలో తృతీయ బహుమతి గెలుచుకున్నట్టుగా తెలిపారు. ఈ ఆనందాన్ని సిబ్బందితో కలిసి పంచుకొన్న ఆమె మహిళా సిబ్బంది కూడా ఎక్కువగా పాల్గొని గోదావరి మండలానికి మరిన్ని బహుమతులు తీసుకురావాలని, తద్వారా మన మండలం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

# ఆశ్రమాలు లేని సమాజం కోసం కృషి చేద్దాం విశ్లేషకులు సుంకవల్లి సత్తిరాజు



దేవరపల్లి ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):దేవరపల్లి మండలంలో ని కృష్ణంపాలెం గ్రామంలోని అనాధ వృద్ధాశ్రమంలోను,నల్లజర్ల మండలం లోను పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక విశ్లేషకులు,కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు తన జన్మదినోత్సవం సందర్భంగా పలువురు వృద్ధులకు,అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కృష్ణంపాలెం వృద్ధాశ్రమంలో ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ,ఈ సమాజంలో అనాథలు, వృద్ధులు,మతిస్థిమితం లేని వ్యక్తులు,దివ్యాంగులు ఎన్నో బాధలకు గురవుతున్నారని వారికి చేయూత నిస్తూ పలు అనాథ,వృద్ధాశ్రమాలు బాసటగా నిలుస్తున్నాయని, అన్నీ ఉండి కొంతమంది చివరి దశలో సర్వస్వం కోల్పోయి ఆర్ధికంగా నలిగి పోతున్నారని,ఆదరించే దిక్కులేక మరికొంతమంది అనాథలుగా జీవిస్తున్నారని, జీవించే పరిస్థితులు లేక కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి అస్తవ్యస్త జీవితాలను సరిదిద్దడం ఏ ఒక్కరికీ సాధ్యం కాదని, సమాజంలో పరివర్తన కలగాలని సత్తిరాజు సూచించారు. ఈ ప్రపంచంలో విద్యాదానం,అన్నదానం అన్నింటికంటే ఉత్తమమైనవని,ఈ విషయాన్ని గ్రహించి, ప్రతీ ఒక్కరూ ఉడతాభక్తిగా సహాయం చేసి, తమ జన్మకు సార్ధకత సమకూర్చు కోవాలని కోరారు. తాను విద్యార్ధులకోసం యువత కోసం వివిధ మార్గాల్లో దశాబ్ద కాలం పైట్కగా ఆయా వర్గాలలో మార్పు కోసం ప్రయత్నిస్తున్నానని, యువతలో మార్పు తీసుకు రావాలని,నేటితరం నడక,నడత మారాలని, విద్యా విధానం లో విలువలకు చోటు కల్పిస్తే తల్లిదండ్రుల పట్ల గౌరవ ప్రపత్తులు పెంపొందించగలిగితే ఆశ్రమాలు లేని సమ్మాజ కోసం కృషి చేస్తే, అనాథాశ్రమాలు,వృద్ధాశ్రమాలు ఇలా పెరగవని, వీటి పెరుగుదల సమాజంలో నేటి తరం పెద్దల పట్ల ప్రవర్తిస్తున్న అన్యాయాలకు ప్రతీక అని సుంకవల్లి సత్తిరాజు పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమాలు లేని సమాజం కోసం కృషి చేయాలని, అప్పటి వరకు ఈ ఆశ్రమాల కొనసాగింపు తప్పదని,క్లిష్టమైన పరిస్థితుల్లో తమ వద్దకు చేరుతున్న అభాగ్యులకు అండగా నిలుస్తున్న ఆశ్రమ నిర్వాహకులను, పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థను సుంకవల్లి సత్తిరాజు ప్రశంసించారు. అనంతరం సుంకవల్లి సత్తిరాజును ఆశ్రమ నిర్వాహకురాలు జి. శ్యామల్లాదేవి,పలువురు అనాథ వృద్ధుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా ప్రతినిధి సోమిశెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాష దినోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం ఫిబ్రవరి 15ప్రభాతవార్త : ఈనెల 17 నుంచి 21 తేదీ వరకు ప్రపంచ మాతృ భాష దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. స్థానిక కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో దినోత్సవ వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించారు. గన్నాబత్తుల తులసమ్మ పెదతాత ట్రస్ట్ సౌజన్యంతో పట్టణ సాహితీ సంస్థల పాఠశాలు, కళాశాల సహకారంతో నిర్వహిస్తున్నామని, 17న జిటిపి మహిళ కళాశాలలో వేడుకలను ప్రారంభిస్తామని, పాఠశాల, కళాశాలలో విద్యార్ధులకు తెలుగు భాషా ఒన్నత్యం తదితర అంశాలపై పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. 21న ముగింపు రోజున బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు కలిగొట్ల గోపాల శర్మ, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాస రావు, చెరుకువాడ వెంకట్రామయ్య, ఎవి గంగాధర్, నాచు శ్రీవల్లి, ఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అబద్ధాల్లో అగ్రస్థానంలో జగన్ ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అబద్ధాలు చెప్పడంలో మోసాలు చేయడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేఖర్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం శేషు విలేకరులతో మాట్లాడుతూ మద్యపానం నిషేధం చేయకుండానే మద్యపానం చేస్తున్నట్టుగా దానివల్ల కుటుంబాలన్నీ అద్భుతంగా ఉన్నాయన్నట్లుగా చిన్న పిల్లలను సైతం మోసం చేసే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల, బాలికలకు అబద్ధపు పాఠాలు చెప్పిస్తూ తన మోసాలను హద్దే లేకుండాపోతుందని నిరూపించుకుంటున్నాడు జగన్ అని విమర్శించారు. ఐదవ తరగతి తెలుగు వాచకంలో తొమ్మిదవ పాఠ్యాంశం అయినటువంటి తరిగొండ వెంగమాంబ అనే పాఠ్యాంశంలో 74వ పేజీలో ఈ ప్రభుత్వం మద్యపానం నిషేధాన్ని దశల వారీగా అమలుచేస్తుందని, అమ్మకాలు కట్టడి చేసిందని పచ్చి అబద్ధాలను పాఠ్యాంశంగా ముద్రించి అధ్యాపకులచే చిన్న పిల్లలకు అబద్ధాలు చెప్పిస్తున్నారంటే ఈ ప్రభుత్వాన్ని ఈ ముఖ్యమంత్రిని ఏమనాలో తెలియకుండా పోతోందని శేషు అన్నారు. అలాగే, కడప ఉక్కు పరిశ్రమకు 2019లోనే శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మూడేళ్ళల్లో పూర్తి చేస్తారన్నారు. మూడేళ్ళు గడుస్తున్నా ఒక్క ఇటుక పడలేదు సరికదా మరలా నేడు కొత్తగా మరొక మారు భూమి పూజ చేస్తున్నాడంటే ఇంత పచ్చిమోసాలు, అబద్ధాలు ఆడే ముఖ్యమంత్రిని ఏమనాలో ఏమని సంబోధించాలో అర్థం కావడం లేదని, ఇతను జగన్మోహన్‌రెడ్డి కాదని, జగన్ మోసపురెడ్డి అని వ్యాఖ్యానించారు. మరొక మూడు రాజధానులు మూడు ముక్కలాట నుంచి నిన్న బెంగుళూరులో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విశాఖ ఒక్కటే రాజధాని మిగతా రెండూ లేవు అని చెప్పడం ఈ ప్రభుత్వ అయోమయ పరిస్థితికి దర్పణం పడుతుందని ఎద్దేవా చేశారు. వెనువెంటనే రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణలు చెప్పి ఆ పాఠ్యాంశంలోని మద్యపాన నిషేధ అంశాన్ని తొలగించాలని శేషు డిమాండ్ చేశారు. అలాగే, అమరావతిని రాజధానిగా కొనసాగించాలన్నారు.

# సీహెచ్ఆర్‌కు జాతీయ సేవా రత్న అవార్డు బహూకరణ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అవార్డులు అనేవి బాధ్యతను గుర్తు చేస్తూ ఉంటాయని భారత్ టాలెంట్ టెస్ట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ జాతీయ సేవారత్న గ్రహీత చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్0 అన్నారు. జంగారెడ్డిగూడెం అంబికా హెటల్ సమావేశ మందిరంలో బుధవారం అవార్డు నిర్వహణ సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ చేయని విధంగా 360 జాతిపిత మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలు, కరోనా సమయంలో 40 గ్రామాలకు కరోనా నివారణ మందు పంపిణీ చేయడాన్ని గుర్తిస్తూ చిన్ని రామసత్యనారాయణకు జాతీయ సేవా రత్న అవార్డు ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, జంగారెడ్డిగూడెం పట్టణ మానవ హక్కుల కమిషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ కథానాయకుడు ఉక్కుర్తి దుర్గారావు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కళాకారులు, సంస్థ సభ్యులు కనుపర్తి లక్ష్మీధనకుమార్, జొన్నకూటి వెంకటేశ్వరరావు, తిప్పాభట్ల రామకృష్ణ, హనుమంతరావు, ఎల్ఆర్.కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన టీడీపీ నాయకులు సొంగా రోషన్ కుమార్



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 15. చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలోని గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటికి పరిమితమైన దుక్కిపాటి ప్రసాదు ను పరామర్శించిన చింతలపూడి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు సొంగా రోషన్ కుమార్. పరామర్శించిన బాధితుడికి అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలోఏలూరు పార్లమెంటరీ రైతు మీడియా కోఆర్డినేటర్ చేకూరి అంకమ్మరావు, ఉలాస శ్రీను, నరుకుళ్ళ రాజేష్, సర్వయ్య, కపూర్ రాజేంద్ర మహిళలు పరామర్శించిన వారిలో ఉన్నారు

# శుభకార్యాలకు హాజరైన జనసేన ధర్మరాజు





ఉంగుటూరు (నిడమర్రు), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం నారాయణపురం, బొమ్మిడి, ఎర్రమిల్లిపాడు గ్రామాల్లో జరిగిన పలు శుభకార్యాల్లో బుధవారం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు హాజరయ్యారు. నారాయణపురానికి చెందిన చదలవాడ శ్రీనివాసరావు కుమార్తె లిఖిత, ఎర్రమిల్లిపాడు గ్రామానికి చెందిన చిలుకూరి చౌదరి కుమారుడు నరేష్ వివాహ వేడుకల్లోనూ, బొమ్మిడి గ్రామానికి చెందిన తోలేటి శాంతిరాజు కుమార్తె గీత పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఆయన వెంట జనసేన నాయకులు వంగా రఘు, చింతలపాటి బాసిరాజు, ఇల్లిందల సురేష్, ఉండ్రాజవరపు తిరుమలయ్య, ప్రేమ్‌కుమార్, మద్దాల ఉమా తదితరులు ఉన్నారు.

# గృహ సారధులే జగనన్న రథసారథులు...




భీమవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గృహ సారధులే ముఖ్యమంత్రి జగనన్న రథసారథులని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కన్వీనర్లు, గృహ సారధులపై గురుతర బాధ్యత ఉందని, అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని, తద్వారా రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో భీమవరం వన్ టౌన్ కు సంబంధించి కన్వీనర్లు, గృహ సారధులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును వివరించాలని, ప్రజా ప్రతినిధులతో పాటు కన్వీనర్లు, గృహ సారథులు ఆ బాధ్యత వహించాలని ఆయన సూచించారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో గత మూడున్నర సంవత్సరాలుగా చూస్తే 98 శాతానికి పైగా హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబానికి నవరత్న పథకాల ద్వారా లక్ష నుండి 5 లక్షల వరకు మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. 2014లో 600 హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారం లోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రైతులను, డ్వాక్రా మహిళలను, విద్యార్థులను నిలువునా మోసం చేశారని పేర్కొన్నారు. అందుకే 2019 ఎన్నికలలో చంద్రబాబు కు ప్రజలు తగిన బుద్ధి చెప్పి 23 సీట్లకే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు. . ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, త్రీ టౌన్ కన్వీనర్ చెల్లబోయిన సూర్య ప్రకాష్, తోట భోగయ్య, కొట్టి కుటుంబరావు, ముత్యాల రామారావు, ముత్యాల అంజి, కోయమణి, నక్కా అశోక్, రామిశెట్టి జయ సూర్య, నందమూరి ఆంజనేయులు,మాదిరెడ్డి శ్రీనివాస్, మోటుపల్లి విశ్వేశ్వరరావు, పైపూరి సతీష్, నాయుడు సుబ్రహ్మణ్యం, ఆ కొండ రాంబాబు, పరుచూరి నాగేశ్వరరావు, కోడె సతీష్, గంటా నాగేశ్వరరావు, అఫ్జల్ భాషా, షేక్ ఖాన్, మెంటే బలరాం, బొక్కా రామకృష్ణ, అందే రాము, మోటుపల్లి వనజ, బొగ్గు జయరాం, తాడి వెంకటేశ్వర రెడ్డి, గుంటి ప్రభు, జడ్డు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మందలపు ను పరామర్శించిన ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 13: లింగపాలెం మండలం మఠంగూడెంలో.. లింగపాలెం వై.సి.పి మండల అధ్యక్షులు కొఠారి. మోహన్ రావు ఆధ్వర్యంలో, ఈరోజు చింతలపూడి ఎ.ఎం.సి మాజీ చైర్మన్ మందలపు.సాయిబాబు గారి తండ్రి గారు, సీనియర్ నాయకులు ప్రజల మనిషి గౌ శ్రీ మందలపు.సత్యం గారిని పరామర్శించిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ కోటగిరి.శ్రీదర్ బాబు, ఆయనతో పాటు జెడ్.పి.టి.సి , వడ్లాని.హరినాధరాజు, లేబర్ బోర్డ్ వైస్ చైర్మన్ దయాల.నవీన్ బాబు,లింగపాలెం మండల అధ్యక్షులు కొఠారి. మోహన్ రావు ఇనుగంటి.సతీష్ బాబు,హరీష్, సూరిబాబు, రావి.కొండయ్య,చిట్లూరి.నాగయ్య, మందలపు.వరప్రసాద్ బాబు,ప్రభాకరరెడ్డి, జానారెడ్డి, భూపతి. పుల్లయ్య తదితర వై.సి.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరింది : టిడిపి నేత బడేటి విమర్శ



**ప్రభాతవార్త-ఏలూరు :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఎద్దేవా చేశారు. ఏలూరులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏలూరు 45వ డివిజన్ ఆదివారపు పేట శివాలయం దగ్గర నుండి బుధవారం బడేటి చంటి పాదయాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ కాలంలో ఎన్నో కష్టాలు పడుతున్నామని, ప్రతి క్షణం ఆందోళనతో జీవించాల్సి వస్తోందని పలువురు బడేటి చంటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పాదయాత్రలు వంటివి నిర్వహించకూడదని పేర్కొంటూ టూ టౌన్ పోలీసులు చంటి పాదయాత్రను అడ్డుకున్నారు. వివరణ కావాలంటే జడ్పీ సీఈఓ రవికుమార్ ను అడగాలని పోలీస్ అధికారులు చెప్పడంతో ఆయన పాదయాత్రను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏం సాధించారని ఇంటింటికీ తమ స్టిక్కర్లు, సెల్ ఫోన్లపై తన చిత్రాలు వేయాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయిన పాలకులు ఇప్పుడు తమ వింత చేష్టలతో వారిని గందరగోళానికి గురిచేసి లబ్దిపొందాలని చూస్తున్నారని ఇది వృదా ప్రయత్నమేనని అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో కూడా వింత పరిస్థితులు నెలకొంటున్నాయని చంటి విమర్శించారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని పాలకులు వారిపై అధికారులతో పరోక్షదాడులకు సిద్ధమవుతున్నారన్నారు. చెత్త పన్ను, ఇంటి పన్ను వంటివి వసూలు చేసేందుకు ఆర్పీ, సీపీల మీద అధికారులతో ఒత్తిడి చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలకు ఫోన్లు చేసి సొమ్ములు చెల్లించకపోతే ట్యాప్ కనెక్షన్ కట్ చేస్తామని తమని కొంతమంది బెదిరిస్తున్నారని ఇది ఎంతవరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఏలూరు కార్పొరేషన్ పాలకులు నగర అభివృద్ధిని ఎప్పుడో గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలను ఇబ్బందులు పెట్టే అధికారం వారికి ఎవరిచ్చారని ఆయన నిలదీశారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని చంటి పేర్కొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడండి

పోలవరం ప్రభాత వార్త,15:పోలవరం మండలం పట్టిసం శ్రీభద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు చెప్పారు. పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాలు మూడో సమావేశాన్ని బుధవారం పట్టిసం పెర్రీ పాయింట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్ల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాలకు పట్టసాచల క్షేత్రంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. పట్టిసం ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 17 నుంచి మూడు రోజులుపాటు జరిగే ఈ ఉత్సవంలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చే విధంగా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా నిర్దేశించిన పనులు ఏమేర పూర్తయింది సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. దేవాదాయశాఖకు సంబంధించి 80 నుంచి 90 మంది సిబ్బంది ఆలయంలో విధులు నిర్వర్తిస్తారన్నారు. పోలీసు అధికారులతో సమీక్షిస్తూ 5 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయడంతోపాటు ఆర్ టిసి రెండు, విఐపి వాహనాలకు ఒక పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా భక్తులు కూడా పోలీసుల సూచనల మేరకు నడుచుకోవాలని సూచించారు. గోదావరి నీటి విడుదల, నది లోతు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల నుండి సమాచారం రాబట్టాలని డిఎస్పీ లతా కుమారిని ఆయన ఆదేశించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్ధం ఆర్ టిసికి సంబంధించి 100 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టిసీమ పెర్రీ నుండి భక్తులు నది దాటేందుకు కాకినాడ పోర్టు ఆధ్వర్యంలో ఐదు ఫంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆటోల్లో రవాణాకు సంబంధించి పరిమిత సంఖ్యలోనే ప్రయాణికులను తీసుకురావడంపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ శాఖకు సంబందించి మూడు షిఫ్టుల్లో సుమారు 70 కే పైగా సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ప్రత్యేక డిటిఆర్ ను ఏర్పాటు చేయాలన్నారు. లైన్లమేన్ల పేరు, ఫోను నెంబర్లు, జంగారెడ్డిగూడెం ఆర్ డిఓ, డిఎస్పీ, పోలవరం తహశీల్దార్లకు అందజేయాలని ట్రాన్స్ కో అధికారులను జేసి ఆదేశించారు. పట్టిసం క్షేత్రంలో అత్యవసర సేవలు అందించేందుకు రెండు ఎమర్జెన్సీ బోట్లను సిద్ధం చేయాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి నాలుగు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు సుమారు 170 సిబ్బంది విధులు నిర్వర్తిస్తారన్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచడంతోపాటు 108, 104 సిబ్బందిని మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంచాలన్నారు. వారి పేర్లు, ఫోన్ నెంబర్లను జంగారెడ్డిగూడెం డిఎస్పీకి అందజేయాలని డిఎంహెచ్ ఓను ఆదేశించారు. మూడు రోజులుపాటు పట్టిసం క్షేత్రం పరిధిలో మద్యం షాపులను మూసివేసి ఉంచడంతోపాటు ఎక్కడా బయట మద్యం విక్రయాలకు తావులేకుండా గట్టి నిఘా ఉంచాలని ఎక్సైజ్ అధికారులను జేసి ఆదేశించారు.

# త్వరితగతిన భూరీసర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి ఆదేశం



ఉండి ,ఫిబ్రవరి.15. ప్రభాతవార్త : మండలంలో భూ రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి స్థానిక తాసిల్దార్ రవీంద్ర కుమార్ ,డిప్యూటీ తాసిల్దార్ స్వామి నాయుడు ,ఆర్. ఐ రామాంజనేయులు మండల సర్వేర్ రత్నమాలను ఆదేశించారు .మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో భూ రీ సర్వే ను ప్రశాంతి బుధవారం పర్యవేక్షించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ భూ రీ సర్వే ను నిర్ణీత సమయంలో పూర్తి చేయటంతో పాటు ఖచ్చితమైన రికార్డులను రూపొందించాలన్నారు .రీ సర్వే టీం లు వచ్చినప్పుడు భూ యజమాని సరిహద్దులను సర్వే అధికారులకు చూపించి సర్వేకు సహకరించాలని కోరారు .సర్వేకు అత్యంత ఆధునిక డ్రోనులను వినియోగిస్తున్నట్లు తెలిపారు .రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాను ముందంజులో ఉంచాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ,రైతులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టర్



ఉండి ,ఫిబ్రవరి15. ప్రభాతవార్త : ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు .మండల పరిధిలోని మహదేవపట్నం గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు ,బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ప్రశాంతి ,మహేశ్వరరావు ,మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు .మందుల స్టాక్ రికార్డులను పరిశీలించారు .ప్రతిరోజు హాస్పిటల్ కి ఎంత మంది వస్తున్నారుఇన్ , ఔటు పేషెంట్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు .డెలివరీ కేసులు ఎన్ని వచ్చాయి ,ఫ్రీ డెలివరీ లు ఎన్ని అయ్యాయి అనే వివరాలు అడిగారు .ఎంతమంది పనిచేస్తున్నారు ఈ రోజు ఎంతమంది విధులకు హాజరు అయ్యారు హాజరు పట్టిని ప్రశాంతి ,మహేశ్వరరావు పరిశీలించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ,తాసిల్దార్ ఎం. రవీంద్ర కుమార్ ,తదితరులు పాల్గొన్నారు .

## చీఫ్‌సెలెక్టర్‌పై వేటుకు బిసిసిఐ సిద్ధం!

**న్యూఢిల్లీ:** మీడియా స్టింగ్ ఆపేషన్‌లో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మపై బిసిసిఐ వేటువేసేందుకు యోచిస్తోంది. భారత క్రికెటర్లు ఫిట్‌నెస్ సాధించేందుకు ఇంజెక్షన్లరూపంలో డ్రగ్స్ తీసుకుంటున్నారని వెల్లడించిన సంగతి తెలిసిందే. కోహ్లీ రోహిత్‌శర్మ మధ్య ఇగో ఫైట్‌నడుస్తోందని అన్నాడు. అలాగే కోహ్లీ బిసిసిఐ మాజీ అధ్యక్షుడు గంగూలీమధ్య జరిగిన సంభాషనల్ని కూడా ఈ స్టింగ్ ఆపరేషన్‌లో చేతన్‌శర్మ బయటపెట్టాడు. జట్టు రహస్యాలతోపాటు టీమిండియాలో ఏంజరుగుతుంటో కూలంకషంగా చేతనశర్మ చెప్పడంతో బిసిసిఐలో దుమారం రేగింది. ఆతనిపై వేటువేయాలని బిసిసిఐపెద్దలు భావిస్తున్నారు. గత ఏడాది టి20 ప్రపంచకప్ ముగిసిన తర్వాతచేతన్‌శర్మని చీఫ్‌సెలక్టర్‌బాధ్యతలనుంచి తప్పించాలని బిసిసిఐ భావించింది. కానీ పాత సెలక్షన్ కమిటీసభ్యులను తప్పించినా చేతన్‌శర్మనిమాత్రం కొనసాగించారు. తాజా స్టింగ్ ఆపరేషన్‌తో ఇపుడు ఆతనిపై వేటు తప్పేటట్లులేదు. టీమిండియా సమావేశాలు సెలక్షన్ కమిటీ సమావేశాలు, ఆటగాళ్ళు, బిసిసిఐ మధ్య జరిగే సంభాషణలు ఎవ్వరూ లీక్‌చేయకూడదు. జట్టుభవిష్యత్తునుప్రమాదంలో పడేస్తుంది. కానీ చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌లో మొత్తం వెళ్లగక్కాడు. డోపింగ్‌టెస్టులకు దొరక్కుండా ఇంజక్షన్లుతీసుకుంటున్నట్లు కూడా చెప్పాడు.

## ఆర్సీబీ ఉమన్‌టీమ్‌కు మెంటార్‌గా సానియామీర్జా

**బెంగళూరు:** వుమన్ ప్రీమియర్‌లీగ్ రాయల్‌ఛాలెంజర్స్ టీమ్‌లోకి భారత టెన్నిస్‌స్టార్‌సానియా మీర్జా ఎంపికయ్యారు. ప్రీమియర్‌లీగ్‌లో బరిలోకి దిగుతున్న ఆర్సీబీ ఉమన్‌టీమ్‌కి సానియా మెంటార్‌గా వ్యవహరిస్తారని ఫ్రాంచైజీ వెల్లడించింది. ఆర్సీబీ ఇప్పటికే స్మృతి మంధాన తోపాటు చాలామంది స్టార్‌క్రికెటర్లను భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసింది. రెండుదశాబ్దాల కెరీర్‌లో టెన్నిస్‌లో ఆరుగ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలిచిన సానియా మీర్జా 43 డబ్ల్యుటిఎ టైటిల్స్‌ని కూడా సాధించింది. ఒత్తిడిని ఎలా అధిగమించాలోసానియా కు బాగా తెలుసని చెప్పిన ఆర్సీబీ డబ్ల్యుపిఎల్‌లో ఆర్సీబీ ప్లేయర్లకి మెంటార్‌గా తన అనుభవ పాఠాల్ని చెపుతోంది. సుదీర్ఘ కెరీర్‌లో సానియా మీర్జాని పద్మభూషన్




అర్జున అవార్డుతోపాటు మేజర్‌ధ్యాన్‌చంద్‌ఖేల్‌రత్న అవార్డుకూడా వరించింది. మెంటార్‌గా తన నియామకంపై సానియా స్పందిస్తూ ఆర్సీబీ చాలా పాపులర్ టీమ్. కొన్నేళ్లనుంచి ఐపిఎల్‌లో ఆర్సీబీ టీమ్‌ను ఫాలో అవుతున్నాయ. వుమన్ ప్రీమియర్‌లీగ్‌తో ఉమెన్‌టీమ్‌ని ఆర్సీబీ బిల్డ్‌చేయడం చాలా అనందంగా ఉంది. ఈ లీగ్‌తో దేశంలో అమ్మాయిల క్రికెట్ మరో స్థాయికి చేరుతుంది. దేశంలోని అమ్మాయిల ఫస్ట్‌ఛాయిస్ స్పోర్ట్స్‌క్రికెట్ అవుతుందని ఆమె వెల్లడించింది.




# టీమిండియా నంబర్‌వన్

### ఐసిసి ర్యాంకుల్లో అన్నింటా అగస్థానమే

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు అత్యంత అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి బుధవారం విడుదలచేసిన టీమ్ ర్యాంకింగ్స్‌లో మూడు ఫార్మాట్లలోనూ టీమిండియా నంబర్‌వన్‌గా నిలిచింది. ఇప్పటివరకూ ఆసియాలో ఏ దేశం టీమ్‌కు కూడా ఈరికార్డుసాధ్యం కాలేదు. వారం రోజుల క్రితంవరకూ వన్డే, టి20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో ఉన్న టీమిండియా గత శనివారం నాగ్‌పూర్‌టెస్టులో ఆస్ట్రేలియా జట్టును ఓడించడంతో టెస్టుల్లోను అగ్రస్థానంలోకి వచ్చింది. ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు ప్రస్తుతం 115 పాయింట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా టీమ్ 111 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ 106, న్యూజిలాండ్ వంద, దక్షిణాఫ్రికా 85 టాప్ ఐదుస్థానాల్లో కొనసాగుతున్నాయి. అలాగే టి20 ర్యాంకింగ్స్‌లో భారత జట్టు 267 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఇక్కడ కేవలం ఒక్కపాయింట్ వ్యత్యాసంతోనే ఇంగ్లండ్ టీమ్ 266 సెకండ్‌ప్లేస్‌లో ఉంది. ఆ తర్వాత పాకిస్థాన్ 258 పాయింట్లతోమూడోర్యాంక్‌తో ఉంది. వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ జట్టు 114 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే ఆస్ట్రేలియా 112 పాయింట్లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ ఇంగ్లండ్‌జట్లు రెండూ కూడా 111 పాయింట్లతోమూడు నాలుగోప్లేస్‌లో ఉన్నాయి. ఇక పాకిస్థాన్ 106 పాయింట్లతో ఐదులో ఉంది. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్‌యాదవ్‌న ంబర్‌వన్ బ్యాటర్‌గాఉన్నాడు. ఫాస్ట్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఐసిసి వన్డేర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ బౌలర్. ఇక టెస్టు ర్యాంకింగ్స్‌లో జడేజా నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు. భారత్ ఆస్ట్రేలియాలమధ్య నాలుగు టెస్టుల సిరీస్ జరుగుతుండగా తొలిటెస్టు నాగ్‌పూర్‌వేదికగా శనివారంముగిసింది. రెండో టెస్ట్‌మ్యాచ్‌శుక్రవారం ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం వేదికగాప్రారంభం అవుతుంది. ఈ టెస్టుసిరీస్ ముగిసిన తర్వాత మార్చి 17నుంచి భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌కూడా జరుగుతుంది.

## ఉమన్‌ప్రీమియర్‌లీగ్ షెడ్యూలు ఇదిగో!

**ముంబయి:** మహిళలప్రీమియర్‌లీగ్ క్రికెటర్ల వేలాన్ని విజయంతంగా నిర్వహించిన బిసిసిఐ లీగ్ షెడ్యూలును విడుదలచేసింది. ముంబయి వేదికగా మార్చి 4నుంచి 26వరకూ ఈ లీగ్‌జరుగుతుంది. ఐదు జట్లు బరిలోనిలిచిన తొలి ఎడిషన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 20 లీగ్‌మ్యాచ్‌లు, రెండు నాకౌట్ మ్యాచ్‌లు ఉన్నాయి. వాటిని ఎలిమినేటర్, ఫైనల్‌మ్యాచ్‌లుగా ప్రకటించారు. ముంబయిలోని డివై పాటిల్, సిసిఐ బ్రబౌర్న్ స్టేడియాల్లో చెరి 11 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 4న శనివారం గుజరాత్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ మధ్య డీవై పాటిల్‌స్టేడియంలోజరిగే తొలిమ్యాచ్‌తో డబ్ల్యుపిఎల్‌కు తెరలేవనుంది. తర్వాతరోజు ఆదివారం తొలి డబుల్ హెడర్ మ్యార్ అంటే ఒకేరోజు రెండు మ్యాచ్‌లు ఆర్సీబీ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్, యూపివారియర్స్ వర్సెస్ గుజరాత్ జెయింట్స్‌మధ్య జరుగుతాయి. ఈసీజన్‌లో మొత్తం నాలుగు డబుల్ హెడర్స్ ఉన్నాయి. అందులో తొలిమ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు మొదలవుతుంది. రాత్రి మ్యాచ్‌లు 7.30నుంచి జరుగుతాయి. లీగ్‌దశలో చివరిపోరు మార్చి 21న బ్రబౌర్న్స్‌లో యూపి ఢిల్లీమధ్య జరుగుతుంది. లీగ్‌స్టేజ్‌లో ఒక్కోజట్టు మిగతా నాలుగుజట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్‌దశలో అగ్రస్థానం సాధించిన జట్టు నేరుగా ఫైనల్‌చేరుతుంది. రెండుమూడు స్థానాల్లో నిలిచిన జట్లు మార్చి 24న డివై పాటిల్‌స్టేడియంలో ఎలిమినేటర్‌లోపోటీపడతాయి. ఇందులోగెలిచినజట్టుతో లీగ్‌దశ టాపర్‌ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకుంటుంది. ఫైనల్‌మ్యాచ్‌ను మార్చి 26న బ్రబౌర్న్ స్టేడియంలో షెడ్యూలుచేసారు.

## వన్డేప్రపంచకప్ జట్టులో శిఖర్‌దావన్ డౌటే!

**ముంబయి:** భారత సీనియర్ ఓపెనర్‌శిఖర్‌ధావన్ గత రెండునెలలుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉంటున్నాడు. భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 టోర్నీ జరుగతోంది. పరిస్థితులను చూస్తే గబ్బర్ ఈమెగా టోర్నీలో ఆడటం సందేహంగానే ఉంది. ఆతని స్థానంలో యంగ్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ వరుస ఛాన్స్‌లిస్తోంది. ఆసీస్‌తో మార్చిలో మూడు వన్డేలసిరీస్‌జరుగుతోంది. ఈ సిరీస్‌కు గిల్ రావడం ఖరారే. ఏడు ఇన్నింగ్స్‌లో ఏకంగా నాలుగు సెంచరీలు బాదేయగా ఇందులో ఒకటి డబుల్‌సెంచరీకూడా ఉంది. తాను ఎంపిక కాకపోవడం అనే అంశంపై శిఖర్‌ధావన్ మాట్లాడుతూ జీవితంలో ఎత్తుపల్లాలు సహజం. సమయం అనుభవం చాలా విషయాలను మనం ఎలా హ్యాండిల్‌చేయాలో నేర్పుతుంది. అత్యుత్తమంగా ఆడాను. కానీ వేరొకరు నాకంటే మెరుగ్గా ఆడారు. అందుకేనేను ఇక్కడ ఉన్నాను. ఆతడు అక్కడున్నాడు. అయితే ఎప్పటికైనా మళ్లీ జట్టులో చోటు దక్కించుకుంటానని గబ్బర్ ధీమా వ్యక్తంచేసాడు. టి20 జట్టులోస్థానం కోసం గబ్బర్ 2021నుంచి ఎదురుచూస్తున్నాడు. వన్డే టీమ్‌లోమాత్రం గత ఏడాది చివరివరకూ శిఖర్‌ధావన్‌కు ఛాన్స్ వచ్చింది. కానీ గిల్‌రాకతో ఆతడిని సెలక్టర్లు పక్కనపెడుతున్నారు.




## అయ్యర్ వస్తే భరత్‌కు కష్టం!

### ఆసీస్‌తో రెండో టి20పై జట్టుకూర్పులు



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో బోణీచేసిన టీమిండియా రెండో టెస్టను శుక్రవారం న్యూఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆసీస్‌జట్టుతో తలపడుతోంది. తొలిటెస్టులో ఆసీస్‌ను ఇన్నింగ్స్ 132పరుగుల తేడాతో ఓడించిన టీమిండియా మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తోంది. భారత్‌చేతిలో పరాజయం చవిచూసిన ఆసీస్ పాఠాలు నేర్చుకుంటూ రెండో టెస్ట్‌కు సిద్ధం అవుతోంది. వెన్నుగాయంతో తొలిటెస్టుకు దూరం అయిన టీమిండియా స్టార్‌బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పూర్తిగా రికవరీ అయ్యాడు. రెండోటెస్ట్‌కు ఆతడు అందుబాటులో కివస్తాడని బిసిసిఐ వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్‌రాకతో టీమిండియా మేనేజ్‌మెంట్‌కు కొత్త తలనొప్పి ప్రారంభం అవుతోంది. టీమ్‌కాంబినేషన్‌పరంగా మూడు సమస్యలు రోహిత్‌ద్రవిడ్‌ముందున్నాయి. శుభ్‌మన్‌గిల్, కెఎల్‌రాహుల్,.సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్‌లలో ఎవరిని ఆడించాలనేది తేల్చుకోలేకపోతోంది. వికెట్‌కీపర్‌గా భరత్‌నుకొనసాగించాలా వద్దా? నేది రోహిత్‌సేనకు సవాల్‌గా మారుతోంది. నాలుగో స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్‌ను ఆడించాలా లేకబెం చ్‌కే పరిమితంచేయాలా అన్నదానిపైనా తుదినిర్ణయం తేలాలి. వాస్తవానికి విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించాలని మేనేజ్‌మెంట్ ఆసక్తితో ఉంది. శ్రేయస్ జట్టుతోకలవడం తన హోంగ్రౌండ్ ఢిల్లీలో మ్యాచ్‌జరుగుతుండటంతో జట్టులోకి రావచ్చన్న అంచనాలున్నాయి. ఓపెనర్‌గా రోహిత్, రాహుల్‌లు బరిలోకి దిగుతారు. రాహుల్‌కు ఇదే చివరి ఛాన్స్ విఫలం అయితే మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోనే సత్తా చాటిచెప్పాలి. వందవ టెస్టు ఆడుతున్న పుజారాకు ఢోకాలేదు. కోహ్లీసైతం నాలుగోస్థానంలో బరిలోకి వస్తాడు.

ఐదోస్థానంలో సూర్యకుమార్‌యాదవ్‌కు మరో ఛాన్స్‌రావచ్చు. అయ్యర్‌ను ఆడిస్తే సూర్యపై వేటు ఉంటుందని చెపుతున్నారు. తొలిటెస్ట్ ఆడని గిల్‌కు అవకాశం ఇవ్వాలనుకుంటే కెఎస్‌భరత్‌తోపాటు సూర్యపై వేటుపడనుంది. గిల్ ఓపెనర్‌గా వస్తే మిడిలార్డర్‌లో రాహుల్ ఉంటాడు. ఆతడే కీపింగ్‌కూడాచేస్తాడు. దాదాపు తొలిటెస్టు కాంబినేషన్‌ను కొనసాగించేందుకే టీమిండియా మేనేజ్‌మెంట్ మొగ్గుచూపిస్తోంది. ఇక కుల్దీప్‌యాదవ్‌కు మరోసారి నిరాశ తప్పదనిపిస్తోంది. పేసర్లుగా సిరాజ్, మహ్మద్‌షమీలకు ఛాన్స్ తప్పదు. దాంతో శార్దూల్‌ఠాకూర్ బెంచ్‌కేపరిమితం కావచ్చు అన్నది క్రికెట్ ఫాన్స్ అంచనా.

# వాణిజ్యం

## ఇఎంఐ చెల్లింపు లేటయినా పెనాల్టీ కట్టక్కర్లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రిజర్వ్ బ్యాంకు వరుసగా 6 సార్లుగా వడ్డీరేట్లను పెంచుతూనే ఉంది. దీంతో బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీని పెంచుతున్నాయి. దీంతో చాలా మందికి లోన్ ఇఎంఐ చెల్లింపులు గతంలో కంటే భారంగా మారటంతో సమయానికి వాటిని చెల్లించడంలో మిస్ అవుతున్నారు. సమయానికి రుణ చెల్లింపులు చేయని వారిపై బ్యాంకులు 1-2 శాతం లోటు చెల్లింపు రుసుము వేస్తుంటాయి. అయితే దీని నుంచి త్వరలోనే రుణాలు తీసుకున్న వారికి పెద్ద ఊరట లభించనుంది. ఇలాంటి జరిమానాల గురించి బ్యాంకులు విడివిడిగా వివరాలు ఇవ్వాలని ఆర్‌బిఐ తెలిపింది. వాయిదా చెల్లింపులో జాప్యం కోసం విధించే జరిమానాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. అందుకే రిజర్వ్‌బ్యాంకు సమాచారం సేకరిస్తోంది. ఫిబ్రవరి ఎంపిసి మీటింగ్ తర్వాత దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాన్ని విడుదల చేస్తామని ఆర్‌బిఐ తెలిపింది. ఈ విషయంలో అన్ని వాటాదారుల నుంచి అభిప్రాయాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఆలస్యంగా రుణాలను చెల్లించడం వల్ల బ్యాంకులు వసూలుచేస్తున్న జరిమానాను తొలగించాలని రిజర్వ్ బ్యాంకు ప్రయత్నిస్తోంది. పైగా జరిమానాను బ్యాంకులు లోన్ మొత్తానికి కలుపుతుంటాయి. అందువల్ల ఎంత పెనాల్టీ పడిందో తెలుసుకోవడం కష్టతరంగా మారుతోంది.



రుణ పరిమాణం, రకాన్ని బట్టి పెనాల్టీ మొత్తం ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు మీరు నెలకు చెల్లించాల్సిన వాయిదా రూ.25వేలు ఉంటే, దీనిపై నెలకు రెండు శాతం వడ్డీ బ్యాంకు పెనాల్టీగా వసూలు చేస్తున్నట్లయితే అది రూ.500 అవుతుంది. అయితే ఇకపై బ్యాంకులు ప్రత్యేకంగా పెనాల్టీని నిర్ణయించాల్సి ఉంటుంది. లోన్ తీసుకునే వ్యక్తులు చెల్లింపుల్లో ఆలస్యం చేయడం వల్లవారి సిబిల్ స్కోర్ ప్రభావితం అవుతుంది. అనేక మార్లు లోన్ చెల్లింపులు ఆలస్యం చేయడం వల్ల క్రెడిట్ హిస్టరీదెబ్బతింటుంది. సాధారణంగా బ్యాంకు లోన్ తీసుకున్న వారికి 60 రోజుల నోటీసును పంపుతుంది. ఈ వ్యవధిలో చెల్లింపు చేయలేకపోతే దానిని బ్యాంకులు ఎన్‌పిఎగా వర్గీకరిస్తాయి. ఆ తర్వాతరుణాలు చెల్లించని వారి వద్దకు రికవరీ ఏజెంట్లను పంపుతుంటాయి. పరిస్థితి ఇంతవరకు చేరకుండా చూసుకోవాలని నిపుణులు అంటున్నారు.

## ఫోర్డ్ ఉద్యోగులకు ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** అమెరికాకు చెందిన ఆటో దిగ్గజం ఫోర్డ్ భారీగా ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో స్తబ్ధత, మాంద్యం భయాలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల వంటి కారణాల వల్ల డిమాండ్ తగ్గటం వంటి అనేక కారణాలు వ్యాపారాలకు ఇబ్బందులు కలిగిస్తున్న సంగతి విదితమే. తాజాగా ఫోర్డ్ భారీ సంఖ్యలోనే ఉద్యోగులను తగ్గించనుంది. ఈ క్రమంలో కంపెనీకి చెందిన 3,800 మంది ఉపాధి కోల్పోనున్నాయి. ప్రధానంగా యూకే, జర్మనీ, యూరప్‌లోని ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దీని వల్ల ప్రభావితం కానున్నారని



తెలుస్తోంది. రానున్న మూడేళ్ల కాలంలో ఈ తొలగింపులు ఉండనున్నట్లు కంపెనీ తెలిపింది. ఫోర్డ్ మోటార్స్ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవటానికి ఒక ప్రధాన కారణం ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపార రంగంలో ప్రత్యర్థి కంపెనీల నుంచి పెద్ద పోటీని ఎదుర్కొంటున్నందున తొలగింపులు తప్పడం లేదని తెలుస్తోంది. 2025 నాటికి యూరోపియన్ ఇంజినీరింగ్ వ్యాపారాన్ని రీస్ట్రక్చర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం జరిగిందని తెలుస్తోంది. జర్మనీలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఫంక్షన్‌లలో కంపెనీ 2,300 మందిని తొలగించనున్నట్లు ఫోర్డ్ పేర్కొంది. అలాగే యూకేలో దాదాపు 1,300 మంది ఉద్యోగులను, యూరప్‌లోని కొన్ని ప్రాంతాల్లో మరో 200 మంది ఉద్యోగులను రానున్న మూడేళ్ల కాలంలో తొలగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. యూరప్‌లోని ఫోర్డ్ మోడల్ ఇ జనరల్ మేనేజర్, మార్టిన్ శాండర్ దీనిపై స్పందిస్తూ, ఇది కష్టమైన నిర్ణయమని, రానున్న నెలల్లో దీనిని ఎదుర్కొనేందుకు ఉద్యోగులకు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

## రెండోరోజూ లాభాలతోనే సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 15:** స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. బుధవారం ఉదయం నష్టాల్లో ప్రారంభం అయిన మార్కెట్లు చివరి గంటలో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాయి. చివరిలో ఐటి, స్థిరాస్థి వాహనరంగ షేర్ల నుంచి వచ్చిన మద్దతు మార్కెట్లను గట్టెక్కించింది. ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగిసినప్పటికీ మన సూచీలు మాత్రం సానుకూలంగా స్థిరపడ్డాయి. ఇంట్రాడేలో 61,352.55 నుంచి 60,750.32 పాయింట్ల మధ్య సెన్సెక్స్ కదలాడింది. చివరకు 242.83 పాయింట్ల లాభంతో 61,275.09 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,986.60 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి చివరకు 86 పాయింట్ల లాభంతో 18,015.85 వద్ద ముగిసింది.




మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.78 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీల్లో 10 షేర్లు నష్టపోయాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఎంఅండ్‌ఎం, టాటా స్టీల్, కొటాక్ మహీంద్రాబ్యాంక్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌యుఎల్, ఐటిసి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్‌ఇండ్‌బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎన్టీపిసి పవర్‌గ్రిడ్; యాక్సిస్ షేర్లు నష్టపోయాయి. అదానీ గ్రూప్ షేర్లు మిశ్రమంగా ముగిసాయి. ఎన్‌డిటివి, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎసిసి, అదానీ విల్మర్, అదానీ పోర్ట్స్ వంటి సంస్థలు లాభాల్లో ముగిసాయి. డిసెంబరు త్రైమాసికంలో మంచి ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఫినోలెక్స్ కేబుల్స్ షేర్లు ఇంట్రాడేలో 700 వద్ద 52 వారాల గరిష్టంలో ముగిసింది. చివరకు 12.45శాతం లాభంతో 672.20 వద్ద స్థిరపడింది. మూడో త్రైమాసికంలో ఫలితాలు అంచనాలను మించిన నేపథ్యంలో ఐషర్ మోటార్స్ షేర్లు బుధవారం 4.42 శాతం పెరిగి 3,316 రూపాయల వద్ద ముగిసింది.

## ట్విట్టర్ సిఇఒ కుర్చీలో పెంపుడు కుక్క

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ మరోసారి వార్తల్లో నిలిచారు. తన పెంపుడు కుక్క ఫ్లోకిని ట్విట్టర్ సిఇఒ కుర్చీలో కూర్చొబెట్టారు. దీనికి సిఇఒ అని రాసి ఉన్న షర్టుని తొడిగారు. ట్విట్టర్ కొత్త సిఇఒ ఇతనే అంటూ ఆ ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతేకాకుండా ఇదివరకు సిఇఒగా పనిచేసిన భారతీయుడు పరాగ్ అగర్వాల్ కంటే తన కుక్క ఫ్లోకినే మెరుగ్గా పనిచేస్తుందన్నారు. తద్వారా పరాగ్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కారు. న్యాయ పోరాటం తర్వాత ట్విట్టర్‌ను హస్తగతం చేసుకునే మస్క్ అందులో పనిచేస్తున్న కీలక వ్యక్తులపై చర్యలు తీసుకున్నారు. ఈ డీల్ పూర్తయిన వెంటనే అగర్వాల్ ట్విట్టర్ లీగల్ హెడ్ విజయ గద్దె, సిఎఫ్ఒ సెగల్‌ను తొలగించారు. వారిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ తన చేతిలోకి రాగానే అనేక మార్పులు చేశారు.



## ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రుణాలు మరింత ప్రియం కానున్నాయి. గత వారం ఆర్‌బిఐ కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎస్‌బిఐ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బుధవారం ప్రకటించింది. సవరించిన రేట్లు తక్షణమే అమలవుతాయని బ్యాంకు స్పష్టం చేసింది. బ్యాంకు అధికారిక వివరాల ప్రకారం, వినియోగదారులు తీసుకునే వివిధ రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్‌ఆర్ రేటు 8.40శాతం నుంచి 8.50శాతానికి పెరిగింది. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెరిగి 7.95శాతానికి నెల రోజుల ఎంసిఎల్‌ఆర్ 8.10 శాతానికి, మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 8.10శాతానికి, ఆరు నెలల కాలపరిమితిపై 8.40శాతానికి, రెండేళ్లపై 8.60 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి ఉన్న ఎంసిఎల్‌ఆర్‌ను 8.70 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎంసిఎల్‌ఆర్ రేటు అనేది బ్యాంకు వినియోగదారులకు ఇచ్చే రుణాల కనీస రేటు. దీని పెంపు కారణంగా వినియోగదారులు తీసుకునే గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై వడ్డీరేట్ల ప్రభావితం అవుతాయి.

## 11 కోట్లకు పెరిగిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, ఫిబ్రవరి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఆరు నెలల గరిష్టానికి చేరాయి. ఈక్విటీ మార్కెట్లలో ఆకర్షణీయమైన రాబడి, కొత్త డీమ్యాట్ ఖాతా తెరిచేందుకు సులభ ప్రక్రియ, పెరగిన పొదుపు వంటి కారణాలతో ఈ యేడాది జనవరిలో మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 11 కోట్లకు చేరుకుంది. ఇది యేడాది ప్రాతిపదికన 31 శాతం వృద్ధి అని మోతీలాల్ ఓస్వాల్ నివేదిక తెలిపింది. గత నాలుగు నెలల కంటే జనవరిలో అత్యధిక డీమ్యాట్ ఖాతాలు జోడించబడ్డాయి. అయినప్పటికీ 2021-22లో నమోదైన సగటు పెరుగుదల 29 లక్షల కంటే ఇది తక్కువగానే ఉంది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకారం, గతేడాది సెప్టెంబర్‌లో 20 లక్షలు, అక్టోబరు, నవంబర్‌లలో 18 లక్షల చొప్పున, డిసెంబర్‌లో 21 లక్షల కొత్తడీమ్యాట్ ఖాతాలు పెరిగాయి. గణాంకాల ప్రకారం 2022, జనవరి నాటికి మొత్తం 8.4 కోట్ల డీమ్యాట్ అకౌంట్లు ఉన్నాయి. ఆర్థిక విషయాల గురించి పెరిగిన అవగాహన, యువతలో ట్రేడింగ్ పట్ల పెరుగుతున్న ఆసక్తి కూడా డీమ్యాట్ ఖాతాలు పెరిగేందుకు కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతా నికి జెరోధా, ఏంజెల్ వన్, గ్రో, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ మొదటి ఐదు స్టాక్ మార్కెట్ బ్రోకర్ సంస్థలుగా ఉన్నాయి.




## న్యూఏజ్ స్టాక్స్‌పై ఫండ్స్‌లో ఆసక్తి

**ముంబై, ఫిబ్రవరి 15:** జొమాటో, పేటిఎం, నైకా నూతన తరం కంపెనీలు. ఇవన్నీ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌ల అండతో వ్యాపారం నిర్వహించే సంస్థలు, తక్కువ ఖర్చుతో వ్యాపారాన్ని గణనీయంగా విస్తరించుకునే సామర్థ్యం కలిగినవి. మొబైల్ సాయంతో ఈ కంపెనీల సేవలను సులభంగా పొందవచ్చు. అందుకే జొమాటో, నైకా ఐపిఒలకు ఊహించనంత స్పందన వచ్చింది. ఆ తర్వాత అంతే వేగంగా ఇన్వెస్టర్లలో ఉత్సాహం ఆవిరైపోయింది. అమెరికా టెక్నాలజీ స్టాక్స్ భారీ పతనంతో మన దేశంలోనూ ఈ కంపెనీల షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు తెగ అమ్మేశారు. దీంతో గరిష్టస్థాయి నుంచి ఇవి 50-70శాతం మధ్య నష్టపోయాయి. ప్రస్తుతం రెండో ఎపిసోడ్ మొదలైందని చెప్పుకోవాలి. మొదట ఈ కంపెనీల పట్ల అసాధారణ ఆసక్తి ఉంటే, ఆ తర్వాత మార్కెట్లో దిద్దుబాటుతో అది ఆవిరైపోయింది. ఫలితంగా




సరైన వాల్యూయేషన్లకు ఈ కంపెనీల విలువలు దిగివచ్చాయి. దీంతో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు భవిష్యత్తు దృష్ట్యా ఈ కంపెనీలను ఆకర్షణీయంగా భావిస్తూ వాటాలు పెంచుకుంటున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. జనవరిలో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు నైకాలో 2.96 కోట్ల షేర్లు కొనుగోలు చేశాయి. ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా, మిరాయ్ కొనుగోలు చేసిన వాటిల్లో ఉన్నాయి. జొమాటోలో మ్యూచువల్ ఫండ్స్ 3.47 కోట్ల షేర్లను కొనుగోలు చేశాయి. పేటిఎం షేర్లను ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, మిరాయ్ అస్సెట్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, యుటిఐ, నిప్పన్ ఇండియా కొనుగోలు చేశాయి. దీర్ఘకాలంలో ఈ కంపెనీలు భారీగా వృద్ధి చెందగలవు. కనుక స్వల్పకాలంలో సవాళ్లు ఉన్నప్పటికీ ఇటీవల వీటి కొనుగోళ్ల పట్ల ఆసక్తి ఏర్పడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయ్ కుమార్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.